Vol. XIII
No. 2

13th August, 1974.
(Tuesday)
22 Sravan, 1896 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Oral Answers to Questions. | 93 |
| Messages from the Chairman, Legislative Council. | 130 |
| Matter under Rule 341: | |
| re: Arrests of Communist (Marxist) Group Workers in Khammam District. | 132 |
| Calling attention to matters of Urgent Public Importance: | |
| re: Delay in providing jobs for Civil Assistant Surgeons who have completed their Post-Graduate Courses. | 137 |
| re: Death of several people due to small-pox in Srikakulam District. | 139 |
| re: Need to give promotions to Teachers with B. Ed. qualifications now working as Secondary Grade Teachers. | 141 |
| Announcements: | |
| re: Absence of need to hold elections to the several Assembly Committees on account of withdrawal of some nominations. | 143 |
| Papers Laid on the Table: | |
| Notification under G. O. Rt. No. 1638 Home (Tr. II) dated 13-6-1974. | 143 |
| Government Bills: | |
| A. P. Occupants of Homesteads (Conferment of Ownership) Bill, 1974- (Motion to set up Joint Select Committee-adopted). | 143 |
| A. P. Urban Areas (Development) Bill, 1974. —(Consideration-Contd). | 160 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1978

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker :** Sri P. Ranga Reddy

**Deputy Speaker :** Sri Syed Rahmat Ali

**Panel of Chairmen:**
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Smt. D. Indira
4. Sri M. Yellappa

**Secretary** Sri A. Shanker Reddy,
B.A., LL.B.

**Assistant Secretaries:**
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

## OFFICIAL REPORT

Sixty Fifth day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 13th August, 1974.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Speaker, Sri P. Ranga Reddy, in the Chair.)

## ORAL ANSWERS TO QUESTIONS

### Registration Of Stainless Steel Units In The State

981—

*4193-(G) Q.-Sarvasri Nallapareddi Srinivasulreddi (Guduru), Ch. Parasurama Naidu (Parvathipuram) and A. Sriramulu (Eluru):- Will the hon. Minister for Industries be pleased to state: 8.30. a. m.

(a) how many applications have been recommended by the District Collectors in the month of March, 1974 for the registration of stainless steel units to the Director of Industries;

(b) whether all the applications received on or before 31-3-74 have been processed by the District Collectors;

(c) if not the reasons therefor;

(d) whether it is a fact that 16 out of 22 applications recommended from Nellore District, belong to one caste and one family, whether it is also a fact that in Nellore district applications received prior to the receipt of the above 22 applications have not been processed ?

The Minister for Industries (Sri P. Basi Reddy):—(a) 2147 applications were received by the District Collectors. As the District Collectors are empowered to register the units in the districts, the question of their recommending the applications to the Director of Industries did not arise.

(b) Of the 2147 applications, registration was given in 1810 cases, 200 applications could not be processed and the remaining 137 applications only were rejected.

(c) Orders for registration of units for stainless steel for the manufacture of permissable items were issued by the Government, on 26-3-1974. As an unusually large number of applications were received and as there were only a few days left before closure of the year, all the applications could not be processed.

*An asterisk before the name indicates confirmation by the member.

(d) It is not correct that 16 of the 22 units registered in Nellore district belong to one caste and one family. The applications received prior to the receipt of these 22 applications were not registered by the Collector as they did not fulfil the criteria.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—ప్రభుత్వం ఇక్కడ నుంచి 26 వ తేదీ నాడు ఆదేశాలు యిచ్చింది జిల్లా కలెక్టర్సుకు, ఆ ఆదేశాలు మార్చి 29 వ తేదీనాడు అందినవి. 30 తేదీలోగా రిజిస్టర్ చేయమన్నారు. ఏ విధంగా రిజిస్టర్ చేయగలరు? కొన్ని వేల అప్లికేషన్స్ కలెక్టర్సుకు అందినవి, వాటిని ఏ విధంగా ప్రాసెస్ చేసి రిజిస్టర్ చేయాలని గవర్నమెంటు ఉద్దేశించింది యింత తక్కువ టైములో ?

శ్రీ పి. బసిరెడ్డి:—ప్రభుత్వ ఆదేశం అందిన తరువాతనే—అప్లికేషన్స్ రాలేదు. అంతకు ముందు కూడా చాలా అప్లికేషన్స్ వచ్చాయి : యీ ఆలస్యం ఎందుకు జరిగిందంటే —డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ కొన్ని ప్రపోజల్స్ పంపించారు. మార్చిలో అవి కన్సిడర్ చేసి. గవర్నమెంటు ఆర్డర్ యిచ్చే లోపల కొంత ఆలస్యం జరిగింది. ముందు ఏమి పాలసీ వుంది అంటే—'Manufacture of utensils was banned, but quite a number of units were manufacturing utensils and no action had been taken So Government issued orders that strict action should be taken against units which were manufacturing these utensils, which were banned. So a new policy was laid down after the proposals of the Director of Industries were received.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—నెల్లూరు జిల్లాలో 16 రిజిస్టర్ అయినట్లు, అందులో 10 ఒకే కాస్టుకు, ఒకే ఫామిలీకి చెందినట్లు తెలుస్తున్నది. యదార్థమేనా? జిల్లా వారీగా ఎన్ని ఎప్లికేషన్స్ వచ్చాయి? ఎన్ని ప్రాసెస్ చేశారు? ఎన్ని రిజిస్టర్ చేశారు? డిస్ట్రిక్టువైజ్‌గా చెప్పండి.

శ్రీ పి. బసిరెడ్డి :—డిస్ట్రిక్టువైజ్ గాలేదు. నెల్లూరు జిల్లాకు సంబంధించి మాత్రం వుంది. మొత్తం 2147 అప్లికేషన్స్ వచ్చాయి-రాష్ట్రం మొత్తం మీద. అందులో 1810 రిజిస్టర్ అయినవి. జిల్లాలవారీ డిటెయిల్స్ లేవు, నెల్లూరు జిల్లావి మాత్రం ఉన్నాయి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:—నెల్లూరు జిల్లాలో వచ్చిన అన్ని అప్లికేషన్స్ చేయకుండా, అసిస్టెంటు డైరెక్టరు వారి సన్నిహితులైవారివి మాత్రమే రిజిస్టరు చేసినట్లుగా—16 రిజిస్టర్ అయినట్లు. అందులో పది ఒకే కాస్టుకు, ఒకే ఫామిలీకి చెందినట్లు తెలుస్తున్నది. అది యదార్థమేనా ?

Sri P. Basi Reddy :—I just received district-wise applications information.

Sri C. V. K. Rao :—Sir, ask him to lay on the table of the House.

Sri P. Basi Reddy : —I will lay on the table of the House.

నెల్లూరు జిల్లాలో 22 అప్లికేషన్స్ రిజిస్టర్ చేయబడినవి. అందులో ఒక కమ్యూనిటీ—13. మరొక కమ్యూనిటి—6, ఇంకొక కమ్యూనిటీ—2, ఇంకొక కమ్యూనిటీ—1. ఒకే కుటుంబానికి చెందినవి 3 వున్నట్లుగావున్నది యీ డిటెయిల్స్ చూస్తే.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :—మంత్రిగారు కమ్యూనిటీవైజ్ చెబుతున్నారు. మన ఆంధ్ర దేశంలో రాజస్థాన్ వారు చాలా యూనిట్సుకు లైసెన్సులు సంపాదించారు అందుచేత, డిస్ట్రిక్ట్‌వైజ్ అప్లికేషన్స్ పేర్లతోసహా టేబుల్‌పై పెడితే యీ మార్వాడీలు ఎందుకు ఆంధ్రదేశంలో లైసెన్సులు సంపాదించడానికి కాన్‌సెన్ట్రేట్ చేస్తున్నారో మనకు అర్థం అవుతుంది. ఇక్కడ లైసెన్సులు సంపాదించి ఇతర ప్రాంతాలకు బ్లాకులో తరలిస్తున్నారు. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? లేని యెడల అది పరిశీలన చేస్తారా?

Sri P Basi Reddy :—Under the Constitution of India, any man can do any trade freely in any part of the Country· కులాలపై ఆధారపడ లేదు శ్రీనివాసులు రెడ్డిగారు ఒక కుటుంబానికి చెందినవే అప్లికేషన్స్ అన్నీ ఎక్కువగా రిజిస్టర్ చేసినారు అని చెపితే అందువల్ల ఆ రకంగా చెప్పడం జరిగింది. కులాలపై ఆధారపడి లైసెన్సులు యివ్వలేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—నా ప్రశ్నకు సమాధానం రాలేదు. రాజస్థానీ వారు ఆంధ్రదేశంలో—మెజారిటీ ఆఫ్ ది అప్లికెంట్స్, వారే వున్నారు: వారు లైసెన్సులు వచ్చిన తరువాత యితర రాష్ట్రాలకు తరలించుకుపోవడం జరుగుతున్నది. గతంలో—ప్రస్తుత ముఖ్య మంత్రిగారు-ఇండస్ట్రీస్ మినిస్టర్‌గా. వుండగా దానిపై చెకప్ చేస్తే, దానిలో చాలా ఫ్రాడ్ వున్నట్లు ఋజువు అయినది. ఈ యాస్పెక్ట్‌ను దృష్టిలో పెట్టుకుని, జిల్లాల వారీగా మార్వాడీస్ ఎంతమంది పెట్టారో, ఎందుకు వారికే లైసెన్సులు వస్తున్నవో విచారణ చేయిస్తారా?

శ్రీ పి. బసిరెడ్డి:— ఇప్పుడే చెప్పినారు. మార్వాడివారుగాని, ఇతర 8-40 a.m. రాష్ట్రాలవారుగాని ఎక్కడైన వ్యాపారం పెట్టుకొని బిజినెస్ సాగించే దానికి కాన్‌స్టిట్యూషన్ ప్రకారం వారికి హక్కు ఉన్నది. ఇటువంటి అవకతవకలు కొన్ని ప్రభుత్వ దృష్టికి వచ్చినాయి. ఆ రకంగా జరుగకుండా చూడవలెనని ప్రభుత్వం కృషి చేస్తున్నది.

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు:— స్టెయిన్‌లెస్ స్టీల్ యూనిట్స్ రిజిస్ట్రేషన్ నిమిత్తం అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేస్తూ ఏదైన లోకల్ న్యూస్ పేపర్స్‌లో అడ్వర్‌టయిజ్ చేశారా? ఈ అప్లికేషన్స్ వరసగా రిజిస్టర్ మెయిన్ టెయిన్ చేసి రిజిస్టర్ చేశారా? ఈ ప్రోసెసింగ్ ఆ ప్రకారమే జరిపారా? లేకపోతే 26 న కమ్యూనికేషన్ పంపుతే 29 న వారి చిత్తం వచ్చినట్లుగా జరిగిందా? ఈ విషయంపై ఏమైన పరీక్ష చేసే అవకాశం యిప్పుడైన మంత్రిగారికి యున్నదా?

శ్రీ పి. బసిరెడ్డి:—అడ్వర్‌టయిజ్ చేయాల్సిన పనిలేదు. స్టెయిన్‌లెస్‌కు యింతవరకు ముందు రిజిస్టర్ అయినవి 300 చిల్లరఉంటే అప్లికేషన్స్ రెండువేల చిల్లర వచ్చినాయి. దీనికి అడ్వర్‌టయిజ్‌మెంట్ అవసరం లేదు· లైసెన్స్ యిచ్చినా కూడ ఎసెన్షియాలిటి సర్టిఫికెట్ యివ్వాలి. జాయింట్ కంట్రోలర్, మద్రాసు. ఆయన ఎసెన్షియాలిటి సర్టిఫికెట్ యివ్వాలి. ఒక యిల్లు తీసుకొని ఉండాలి. ఆ మెషినరి తెచ్చి అక్కడ ఎస్టాబ్లిష్ చేసి ఉండాలి. అప్పుడుగాని ఎసెన్షియాలిటి సర్టిఫికెట్ రాదు. ఎసెన్షియాలిటి సర్టిఫికెట్ రాకపోతే ఈ కోటా దొరకదు.

Sri A. Sriramulu :—This has become a very big racket in the State. Minister has been pleased to state that Essentiality certificate has been obtained and for that one must possess machinery. I can say more than 50% of the applicants whose names had been registered did not actually possess any machinery. The number may be about 1870. Then how the certificates have been granted. The announcement was made on 26-3-74 and the last date for receipt of application was put as 31-3-74, that means hardly 5 days time was available. This has helped the professional trained men, who have perfected in the art of obtaining permits and licences, to corner all these licences. As a result of this many genuine applicants have been left off. In view of this will the Government consider to take up the balance of applications left out because of short time stipulated?

శ్రీ పి. బసిరెడ్డి:—రిజిస్టర్ చేసిన వాటికంతా ఎసెన్షియాలిటి సర్టిఫికెట్ వస్తాయనే నమ్మకం లేదు. Criteria for registration .... ఏమంటే— They must have made firm arrangements for premises; and placed a firm order for machinery. These are the two criteria for registration of units. For issue of Essentiality Certificate they must have obtained machinery and installed it in a specified house. కాబట్టి శ్రీరాములుగారు చెప్పినట్లు 1860 చిల్లర అప్లికేషన్స్‌లో చాలామట్టుకు ఈ టెస్టును శాటిస్‌ఫై చేస్తారని మేము అనుకోము. అది స్ట్రిక్టుగా ఉండవలసిందని మేము యిన్‌స్ట్రక్షన్స్ యిచ్చాము. ఈ విషయంలో కుంభకోణాలు జరగవు అని చెపుతున్నాను.

శ్రీ సి.వి.కె.రావు(కాకినాడ):—స్టెయిన్‌లెస్ స్టీల్ ప్రభుత్వం ఈ అప్లికెంట్సుకు యివ్వడం బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముకోవడానికా, మరెందుకో వారు వివరించ లేదు. ఈమధ్య నేను చదివిన దానిని ప్రకారం చాలమంది ఈ వస్తువులను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. కొంతమంది ఆచూకి కూడ తెలియకుండా ఉన్నారని ప్రభుత్వ అధికారి ఒకరు తెలియజేశారు. ఈ విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది? భవిష్యత్‌లో ఎటువంటి కార్యక్రమాన్ని రూపొందించదలచుకొన్నది?

శ్రీ పి.బసిరెడ్డి:—ఈ విషయంలో ప్రభుత్వం కఠినమైన చర్య తీసుకుంటుంది. 900 స్టీల్ యూనిట్స్, నాన్ ఎక్జిస్టింగ్ యూనిట్స్ కాన్సిల్ చేయడం జరిగింది. 25 పైన ఆల్కహాల్ బేస్డ్ యూనిట్స్ కాన్సిల్ చేయడం జరిగింది. స్టెయిన్‌లెస్ స్టీల్ యూనిట్స్ కూడా 23, 24 కాన్సిల్ చేయడం జరిగింది. ఇంకా వాటినిగురించి పరిశోధన జరుగుతూనే యున్నది. ఇంకా ఎక్కువ బోగస్ యూనిట్స్ అన్నీ కాన్సిల్ అయ్యే అవకాశం లేకపోలేదు.

*శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట):—వంట పాత్రలు యిటువంటివి చేయ కూడదనే నిషేధం యున్నది. కేవలం డెయిరి ఫారమ్స్‌కు, పారిశ్రామిక అవసరాలు, వైద్య పరికరాలు మాత్రమే స్టెయిన్‌లెస్ స్టీల్ ఉపయోగించాలి. అని ఆర్డర్ ఉండడం మూలంగా చాల యూనిట్స్ పండుకొని ఉన్నాయి. అయితే ఈ నిషేధం ఉండడం యిప్పుడు ఉన్న కొరత దృష్ట్యా అవసరం. అయితే చాలమంది గవర్నమెంట్‌కు ప్రెషర్ తెచ్చి ఈ బాన్ ఎత్తివేయించాలని చూస్తున్నారు. యుటెన్‌సిల్స్ యొక్క ప్రొడక్షన్ మీద బాన్ ఎత్తివేయకుండా ఆ రకంగా ఉంచుతారా? లేక లొంగిపోతారా?

శ్రీ పి. బసిరెడ్డి :— రాష్ట్ర ప్రభుత్వం ఆ బాన్ తీయమన్నా వారు తీసే పరిస్థితిలో లేదు It is a clearance for obtaining raw materials కాబట్టి బాన్ సడలించాలనే ప్రశ్న ఉదయించదు.

శ్రీ యమ్. నాగిరెడ్డి (గురజాల) :—మంత్రిగారు సెలవిస్తూ వీటిని తయారు చేయడంలో అనేక కుంభకోణాలు అక్రమాలు జరుగుతున్నాయి. మేముకనిపెట్టాము అన్నారు. ఆ అక్రమాలు ఏమిటి ? ఎక్కువ భాగం ఈ సరుకు అంతా బ్లాక్ మార్కెట్‌లోకి పోతున్నది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి ? ఈ పర్మిట్స్ యివ్వడానికి ప్రతి దరఖాస్తుకు ఎ. డి లెవెల్‌లో 1000 రూపాయలు, హైదరాబాద్ లెవెల్‌లో 1500 రూపాయలు వసూలు చేసుకోవడం అనేది సర్వసాధారణంగా జరుగుతున్న విషయం వీటిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది ?

శ్రీ పి. బసిరెడ్డి :—ఎక్కువగా జరిగినాయని గౌరవసభ్యులు చెపుతున్నారు. ఎక్కువగా జరగలేదుగాని జరుగుతున్నాయనేదానికి అనుమానం లేదు. అందు కనే యూనిట్స్‌ను కాన్సిల్ చేసినాము. దీనికి బాధ్యులైన ఆఫీసర్స్‌పైన కఠినమైన చర్య తీసుకోవాలని డైరక్టర్ గారికి చెప్పాను. డైరక్టర్ ఆఫీసులోగాని, సెక్రటేరియట్‌లో గాని, అసిస్టెంట్ డైరక్టరు గాని ఎవరైనా ఈ బోగస్ యూనిట్స్ రిజిష్టరు అయ్యేదానికి బాధ్యులైన వారిపైన కఠిన చర్య తీసుకో వాలని ఆదేశించడం అయింది.

*శ్రీ జి. కోటయ్య (చీరాల) :—మంత్రిగారు ఈ పరిశ్రమలు ఏ ప్రాంతంలో వారికి అయినా, ఎక్కడైనా యివ్వవచ్చునంటున్నారు. కాని మార్వాడి పెట్టిన పరిశ్రమలో సాధ్యమైనంతవరకు అతను మార్వాడీలనే పెట్టడానికి ప్రయత్నం చేస్తు న్నారు. ఆ రూపేణా యిక్కడ చదువుకొన్న వారికి, క్లెరికల్ స్టాఫ్‌కు గాని, టెక్నిషియన్సుకు గాని వుద్యోగావకాశాలు పోతున్నాయి కాబట్టి యికముందు మార్వాడీ దరఖాస్తులు ఆలోచించేటప్పుడు ఎక్కువగా మన ఆంధ్ర ప్రజలకే యీ లైసెన్సులు యిప్పించడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ పి. బసిరెడ్డి :—స్థానికులకు కొంత ప్రిఫరెన్సు యివ్వడం జరుగుతూనే యున్నది. అయినా బైట నుంచి వచ్చే వారికి యిచ్చేదానికి అవకాశం లేదని చెప్పేదానికి వీలులేదు. మార్వాడీలు యూనిట్స్ పెట్టినా, ఉద్యోగం దానికి సంబంధించిన వ్యాపారం వారి వారికే యివ్వడం జరుగుతోందనే ఫిర్యాదులు వచ్చినాయి. దానిని గురించి కూడ ప్రభుత్వం కఠినమైనచర్య తీసుకుంటుంది.

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం) :—కొన్ని వందల స్టెయిన్‌లెస్ స్టీల్ లైసెన్సులు కాన్సిల్ చేసినట్లుగా మంత్రిగారు చెప్పారు. ఇన్నిరోజులు ఆ లైసె న్సులు మిస్‌యూజ్ చేస్తున్న ఆ కంపెనీల మీద ఏమి చర్య తీసుకొన్నది ? మిస్ యూజ్ చేస్తున్నప్పటికి కళ్ళు మూసుకొని ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్థుల మీద ఏమి చర్య తీసుకొన్నది ప్రభుత్వం వివరంగా చెప్పాలి.

శ్రీ పి. బసిరెడ్డి :—దీనికి బాధ్యులైన ప్రభుత్వోద్యోగుల మీద కూడ కఠిన చర్య తీసుకోబడుతుందని ఇంతకుముందు మనవి చేశాను. (యింటరప్షన్) బోగస్ యూనిట్స్ విషయంలో వారి పైన ప్రాసిక్యూషన్ చేయవలసిందని ఆదేశించడం జరిగింది. ప్రాసిక్యూషన్ చేయాలన్నా, డిసిప్లినరి యాక్షన్ తీసుకోవాలన్నా టైమ్ పడుతుంది. డైరెక్టర్ ఆఫ్ యిండస్ట్రీస్ చర్య తీసుకుంటున్నారు.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—ఇప్పుడు రిస్ట్రిక్షన్సు పెట్టాము, స్ట్రిక్టుగా ఫాలో అవుతున్నాము. యుశెన్సిల్స్ తయారు చేయడానికి యివ్వడం లేదన్నారు. గాని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రానికి వస్తున్నటువంటి సెంట్రల్ గవర్నమెంట్ కోటాతక్కువే According io the registation of units వారు ఎసెన్షియల్ సర్టిఫికెట్స్ ఇచ్చి ఎక్కువ కోటాలు యితర రాష్ట్రాలు తెచ్చుకుంటున్నాయి. అవి ప్రభుత్వ దృష్టిక వచ్చినాయా? కంపారిటివ్‌గా చూస్తే మనకు తక్కువ వస్తున్నాయా, ఎక్కువ వస్తున్నాయా?

8-50 a.m. శ్రీ పి. బసిరెడ్డి :- మా దృష్టికి అఫిషియల్‌గా ఏమీ రాలేదు. వార్తలు యిదే రకంగా విన్నాం. ఒకవేళ ఇతర రాష్ట్రాలలో ఆ విధంగా చేస్తే-ఎవరో దొంగతనం చేశారని మనం దొంగతనం చేయవలసిన అవసరం లేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):- మన రాష్ట్రానికి ఎంత కోటా అవసరం? ఏ బేసిస్‌పైన యిచ్చారు? వంటపాత్రలు చేయడానికి ఇచ్చారా? అవిధంగా చేయకపోతే వారి పర్మిట్సు అవుచేశారా? రెండవది—యీనాడు ఎడ్యుకేటెడ్ లేడీస్‌కు ఉద్యోగాలు ఎక్కడా దొరకడం లేదు. కోఆపరేటివ్ సొసైటీస్ వున్నాయి. అటువంటి సొసైటీస్‌కు యిచ్చేపద్ధతి ఉందా?

శ్రీ పి. బసిరెడ్డి :- లేడీస్‌కు యివ్వకూడదనే బాన్ ఏమీ లేదు. మెషిన్ తెచ్చిపెట్టుకుంటే తప్పకుండా యిస్తారు. ఈ కోటాస్ కూడా, అప్లికేషన్స్—ఎసెన్షియల్ సర్టిఫికేట్‌పైన ఆధారపడివుంటాయి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:- మన అవసరం ఎంత?

శ్రీ పి. బసిరెడ్డి :— ఇంతకుముందు 810 యూనిట్స్ వున్నాయి అని చెప్పాను. ఇంకా 1800 చిల్లర ఎక్కువ అయినాయి. రెండు వేలకు పైన అయినవి. కోట ఎక్కువగానే వస్తుంది యీసారి.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):- ఈ స్టెయిన్‌లెస్ స్టీల్ ఇండస్ట్రీలో పని చేసే వర్క్‌మను కోఆపరేటివ్ సొసైటీ పెట్టుకుంటారు; లేక వర్క్‌మన్ డైరెక్టుగా అప్లయ్ చేస్తారు. వారికి ఇస్తారా?

శ్రీ పి. బసిరెడ్డి :— కోఆపరేటివ్ సెక్టర్‌కు అన్నిరంగాలలోను ప్రయారిటీ ఇస్తారు.

SHARING OF ASSETS AND LIABILITIES PERTAINING TO THE ROAD TRANSPORT BETWEEN ANDHRA PRADESH AND MAHARASHTRA

982—

***4796- (B) Q.— Sarvasri P. Janardhan Reddi (Kamalapur), and B. Basappa (Uravakonda):—Will the hon. Minister for Transport be pleased to state:**

(a) the Assets and Liabilities shared by both the Governments of Andhra Pradesh and Maharashtra at the time of State bifurcation pertaining to Road Transport; and

(b) whether the Maharashtra Government has cleared the dues to the Andhra Pradesh Government ?

The Minister for Transport (Sri J. Chokka Rao):—

(a) Consequent on the States Reorganisation, the Assets and Liabilities of the ex-Hyderabad Road Transport Department have been divided between the three successor States, viz., Andhra Pradesh, Maharashtra and Mysore. A trifurcated balance sheet as on 31-10-56 which is under consideration of Board of directors of Andhra Pradesh State Road Transport Corporation is placed on the Table of the House.

(b) According to the above statement, no amount is payable by the Maharashtra Government to the Andhra Pradesh Government as a result of this division.

*Statement placed on the Table of the House—*

ROAD TRANSPORT DEPARTMENT—TRIFURCATED

(Revised).

LIABILITIES.

| Particulars. | Andhra Pradesh. | Maharashtra. | Mysore. | Total. |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| | Rs. | Rs. | Rs. | Rs. |
| I. Capital provided by Government : | | | | |
| (a) Towards Capital Expenditure | 2,22,76,252 | 51,00,765 | 15,81,324 | 2,89,58,341 |
| (b) Towards Purchase of London Stores. | 9,92,595 | 1,46,661 | 1,29,009 | 12,68,265 |
| Total .. | 2,32,68,847 | 52,47,426 | 17,10,333 | 3,02,26,606 |
| II. Capital appropriated from the Depreciation Fund. | 35,25,178 | 9,93,349 | 6,11,757 | 51,30,284 |
| III. Expenditure met from the Betterment Fund. | 20,50,280 | 10,41,736 | 5,20,205 | 36,12,221 |
| IV. Capital Suspense Account : | | | | |
| (a) Purchases .. .. | 21,15,706 | 3,12,606 | 2,74,982 | 27,03,294 |
| (b) London Invoices .. | 72,09,409 | 9,73,879 | 8,56,668 | 90,39,956 |
| V. Revenue Deposits .. .. | 2,95,097 | 15,962 | 6,638 | 3,17,697 |
| VI. Unpaid Wages .. .. | 1,497 | .. | 105 | 1,602 |
| VII. Staff Benefit Fund .. .. | 7,590 | 1,473 | 709 | 9,778 |
| VIII. Demands Payable Account .. | 3,26,064 | .. | .. | 3,26,064 |
| IX. Advances to Staff .. .. | 38,949 | 29,255 | 14,872 | 83,076 |
| X. Net Revenue Account .. .. | 6,94,582 | 88,033 | 25,393 | 8,08,008 |
| XI. Guranteed Provident Fund .... | 50,63,584 | 7,52,615 | 3,83,179 | 61,99,378 |
| XII. Depreciation Fund .. .. | 1,24,81,749 | 21,63,000 | 19,35,000 | 1,65,79,749 |
| XIII. Betterment Fund .. .. | 39,77,786 | 7,82,744 | 4,82,056 | 52,42,586 |
| XIV. Government Account .. .. | 10,225 | 2,267 | 1,188 | 13,680 |
| XV. Amount due to Government for the purchase of 300 two room tenements to be met from the Betterment Fund. | 12,00,000 | .. | .. | 12,00,000 |
| Grand Total .. | 6,22,66,549 | 1,24,04,345 | 68,23,085 | 8,14,93,979 |

*Vide L.A.Q.* No. 4796-B (*Starred*).

BALANCE SHEET AS AT 31ST OCTOBER 1956.

ASSETS.

| Particulars. | Andhra Pradesh. | Maha-rashtra. | Mysore. | Total |
|---|---|---|---|---|
| (1) | (6) | (7) | (8) | (9) |
| | Rs. | Rs. | Rs. | Rs. |
| I. CAPITAL EXPENDITURE : | | | | |
| (*a*) Land .. .. | 8,49,389 | 3,837 | 14,906 | 8,68.132 |
| (*b*) Buildings .. .. | 63,21,195 | 12,15,836 | 9,30,556 | 84,65,587 |
| (*c*) Equipment .. .. | 19,62,411 | 2,70,152 | 83,582 | 23,10,145 |
| (*d*) Vehicles .. .. | 1,65,11,932 | 53,84,075 | 15,08,668 | 2,34,01,675 |
| Total .. | 2,56,44,927 | 68,73,900 | 25,37,712 | 3,50,55,539 |
| *Deduct*—Receipts on Captial Account. | 10,568 | .. | .. | 10,568 |
| Total .. | 2,56,34,359 | 68,73,900 | 25,37,712 | 3,50,45,971 |
| II. CAPITAL SUSPENSE ACCOUNT : | | | | |
| (*a*) Stores on Hand .. | 1,15,27,209 | 16,95,096 | 14,36,233 | 1,46,78,538 |
| (*b*) London Stores (Suspense) .. | 8,87,720 | .. | .. | 8,87,720 |
| (*c*) Sales .. .. | 41,535 | .. | .. | 41,535 |
| (*d*) Miscellaneous Advance .. | 78,301 | .. | .. | 78,301 |
| (*e*) Indian Stores in Transit .. | 296 | .. | .. | 296 |
| Total .. | 1,25,35,061 | 16,95,096 | 14,36,233 | 1,56,66,390 |
| III. Traffic Account .. .. | 6,88,598 | 44,383 | 13,992 | 7,46,975 |
| IV. Revenue Suspense . .. | 3,32,048 | 43,650 | 11,401 | 3,87,099 |
| V. Advances to Staff .. .. | 38,949 | 29,255 | 14,872 | 83,075 |
| VI. DEPOTIS NOT BEARING INTEREST : | | | | |
| (*a*) Revenue Deposits .. | 2,95,097 | 15,962 | 6,638 | 3,17,697 |
| (*b*) Unpaid Wages .. .. | 1,497 | .. | 105 | 1,602 |
| (*c*) Staff Benefit Funds .. | 7,596 | 1,473 | 709 | 9,778 |
| VII. DEPOSITS BEARING INTEREST : | | | | |
| (*a*) Guaranteed Provident Fund | 50,63,584 | 7,52,615 | 3,83,179 | 61,99,378 |
| (*b*) Depreciation Fund .. | 1,24,81,749 | 21,63,000 | 19,35,000 | 1,65,79,749 |
| (*c*) Betterment Fund .. | 39,77,786 | 7,82,744 | 4,82,056 | 52,42,586 |
| VIII. 300 Two Room Tenements Account | 12,00,000 | .. | .. | 12,00,000 |
| IX. Cash in Hand .. .. | 10,225 | 2,267 | 1,188 | 13,680 |
| Grand Total .. | 6,22,66,549 | 1,24,04,345 | 68,23,085 | 8,14,93,979 |

(ఎ) రాష్ట్రాల పునర్విభజన ఫలితంగా పూర్వపు రోడ్ రవాణా సంస్థకు సంబంధించిన ఆస్థుల, అప్పులను ఆ తదుపరి ఏర్పడిన మూడు రాష్ట్రాలు-అనగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాల మధ్య పంచుకోనడమైనది. 31-10-56వ తేదీన పై చెప్పిన మూడు రాష్ట్రాలకు సంబంధించిన ఆస్థుల అప్పుల విభజన పట్టికను సభవారి ముందు వుంచడమైనది. ఎ. పి. ఆర్. టి. సి. యొక్క డైరెక్టర్స్ బోర్డు దీనిని పరిశీలిస్తున్నది.

(బి) ఈ పైన చెప్పిన స్టేట్‌మెంటు ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మహారాష్ట్ర విభజన సందర్భంగా-ఎట్టి మొత్తం చెల్లించవలసిన అవసరం లేదు.

## UNEMPLOYED HOMEOPATHIC DIPLOMA HOLDERS

983—

*4797 (A) Q.—Sri Nallapareddi Srinivasulreddi:—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) how many unemployed Diploma holders in Homeopathic medicine and Surgery (DH & MS) are there in Andhra pradesh including those who are having equivalent qualification;

(b) whether it is a fact that the Government are contemplating to absorb Allopathic Graduates (MBBS) as Teaching Staff in some posts in Homeopathic colleges in Andhra Pradesh;

(c) if so, whether it is not detrimental to the interests of the Diploma holders in Homeopathic medicine and surgery; and

(d) how many allopathic medical graduates are now working in Homeopathic colleges at present in Andhra Pradesh ?

*The Minister for Health and Medical (Sri K. Rajamallu):—
(a) 126.

(b) Yes, Sir. The cases of some Allopathic Doctors appointed by the private managements before the Government took over the colleges, are under consideration of the Government for absorption.

(c) No, Sir.

(d) 9.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—ఎలోపతిక్ గ్రాడ్యుయేట్స్ ఇప్పటికి 18 మంది పని చేస్తున్నారు హోమ్యోపతిక్ కాలేజెస్‌లో. ఈ 18 మందిలో ఇద్దరు వెళ్ళిపోయినారు. వెళ్ళిపోయిన తరువాత, ఇప్పుడు హోమ్యోపతి డిప్లొమా వారిని తీసుకోవాలనేది పరిశీలనలో వున్నదని మంత్రిగారు చెబుతున్నారు. ఈ ప్రశ్న వేయిన తరువాత, యీ ప్రశ్నకు యీ రోజున సమాధానం వస్తుందని తెలిసి కూడా ఒక ఎలోపతిక్ గ్రాడ్యుయేట్‌ను తీసుకోవడం, నిన్న జాయిన్ కావడం జరిగిపోయింది. ఇది యదార్థమేనా ?

*శ్రీ కె. రాజమల్లు :—ఎలోపతిక్ డాక్టర్‌ను తీసుకోలేదు. తీసుకోకూడదని ఉత్తర్వులు కూడ చేయబడినవి. ఇదివరకు ప్రైవేట్ మేనేజిమెంటులో వున్నప్పుడు ఎవరినయితే తీసుకున్నారో వారే వున్నారుగాని, కొత్తగా ఇవాళ తీసుకోవడం జరగలేదు. ఇకముందు తీసుకోరు కూడ.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—126 మంది అనెంప్లాయ్డ్ డిప్లొమా హోల్డర్సు వున్నారు అంటున్నారు. ఇది యదార్థం కాదు. ఎందుకంటే— 1945 లో గుడివాడలో కాలేజి పెట్టారు. 1967 లో రెండు కాలేజెస్ పెట్టారు హైదరాబాదులో.' 1950 నుంచి కూడా రిజిస్టరు చేసుకుంటూ వచ్చారు—యీ హోమ్యోపతి డిప్లొమా హోల్డర్సు. వారు 25 సం.లుగా గుడివాడ కాలేజి నుంచి వచ్చిన వారు రిజిస్టర్ చేసుకుంటూ వచ్చినా వారికి ఉద్యోగాలు దొరకలేదు; రెన్యువల్ చేసుకోని కారణంగా యీ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజెస్ నుంచి పేర్లు తొలగించారు. ఎంప్లాయ్ మెంట్ ఎక్స్చేంజెస్ లోవున్న పేర్లు మాత్రమే మంత్రిగారి దృష్టికి వచ్చాయి ; 125 మంది అని. 600 మంది అనెంప్లాయ్డ్ డిప్లొమా హోల్డర్సు రాష్ట్రంలో వున్నారు. ఇది యదార్థమేనా ? ఇప్పుడు గుడివాడలో వున్న ప్రిన్సిపాల్ ఎలోపతిక్ డిగ్రీ వున్న ప్రిన్సిపాల్, అదే విధంగా హైదరాబాదులో పొట్టి శ్రీరాములు కాలేజీలో వున్న ప్రిన్సిపాల్ ఎలోపతిక్ డిగ్రీవున్న ప్రిన్సిపాల్ వీరిని ఎందుకు కంటిన్యూ చేస్తున్నారు అలోపతిక్ కాలేజెస్ లో ?

*శ్రీ కె. రాజమల్లు :—వారు 600 మంది అని చెబుతున్నారు ; సరే, మొత్తం ఎంతమంది పాస్ అయినారో అందరికీ ఉద్యోగాలు యివ్వాలని ఎక్కడా లేదు. చాలామంది ప్రైవేట్ గా పని చేసుకుంటున్నారు. ఇప్పుడు రోల్స్ మీద వున్నవారు మాత్రం 126 మంది అని నేను చెప్పడం జరిగింది. పోతే, గుడివాడ, పొట్టి శ్రీరాములు కాలేజెస్ లో వున్న ప్రిన్సిపాల్స్ కు కేవలం ఎలోపతిక్ క్వాలిఫికేషన్ వున్నదని చెబుతున్నారు. కాని—వారికి రెండు క్వాలిఫికేషన్సు వున్నవి.— హోమ్యోపతిక్, యం.బి.బి.యస్ కూడా వున్నవి. అయితే, గవర్నమెంటు తీసుకున్న తరువాత, స్క్రీనింగ్ కమిటీ ఒకటి అప్పాయింట్ చేయడం జరిగింది. వారిని స్క్రీన్ చేసి, మొత్తం ఎంతమందిని ఎబ్జార్బ్ చేయగలమో రిపోర్టు సబ్మిట్ చేయమని చెప్పాము. ఆ రిపోర్టు మొన్ననే వచ్చింది. అది యిప్పుడు ప్రభుత్వ పరిశీలనలో వున్నది. అందుగురించి మిగతా కొంతమందిని ఎగ్జంప్టు కూడా చేశారు, క్వాలిఫికేషన్ లేకపోయినప్పటికి, అదీ పరిస్థితి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అయిదారు సంవత్సరాలు హోమ్యోపతిక్ ఇన్ స్టిట్యూట్ లో ట్రెయినింగ్ అయి వుంటేనే హోమ్యోపతి కాలేజిలో ప్రిన్సిపాల్ గా వెయ్యాలని వుంది. అలా వున్నప్పుడు—యీ గుడివాడ కాలేజి ప్రిన్సిపాల్ ఎలోపతిక్ గ్రాడ్యుయేట్. ఈయన తన కళాశాలలోనే డిప్లొమా తీసుకున్నాడు, తను ప్రిన్సిపాల్ గా వుండి. ఇది యదార్థమేనా ? ఆయన ప్రిన్సిపాల్ గా కంటిన్యూ కావాలంటే ఆ డిప్లొమా లేనిదే కంటిన్యూ కాలేదు. అందువల్ల, ఆయన హెడ్ ఆఫ్ ది ఇన్ స్టిట్యూట్ గా వున్న కాలేజిలోనే ఆయన డిప్లొమా తీసుకున్న విషయం యదార్థమేనా ? ఈ పొట్టి శ్రీరాములు కాలేజికి ప్రిన్సిపాల్ గా వుండే హైదరాబాదులో వున్నాయన యీయన ఏదో నెలో, రెండు నెలలో యం. ఎఫ్. అని విదేశాలనుంచి,— అయిదారేళ్లు ట్రెయినింగ్ లేకుండా యీయన కంటిన్యూ అవుతున్న మాట యదార్థమేనా ?

*శ్రీ కె. రాజమల్లు :—ఇది నిజమే. ఈ విషయంలో కాంట్రడక్టింగ్ రిపోర్ట్సు ఉన్నాయి. ఎం. ఎఫ్, లండన్ అని: అది రికగ్నయిజ్డ్ అని, కాదని అటువంటి కంప్లైయింట్స్ ఉన్నాయి. అయినా, గవర్నమెంటు పరిశీలనలో వున్నదని చెప్పాను గదా.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇప్పుడు హోమ్యోపతి, ఎలోపతి, డయొగ్నసిస్, సిస్టమ్ ఆఫ్ ట్రీట్‌మెంట్ డిఫరెంట్. అనాటమీ. ఫిజియాలజీ లెక్చరర్సు వున్నారు కాలేజిలో, ఆ టీచర్సు విషయంలో—ఏమైనా, ఎలోపతిక్ అయితే ప్రిఫరెన్స్ యివ్వాలనే ఐడియా గవర్నమెంటుకు వుందా? హోమ్యోపతిక్ అయితే ఎనాటమీ, ఫిజియాలజీ కూడ చెప్పడానికి అర్హులని గవర్నమెంటు నిర్ణయిస్తుందా?

*శ్రీ కె. రాజమల్లు :—గవర్నమెంటు రూల్సు లేవు. ఇప్పుడే రూల్సు తయారు చేస్తున్నాం. వచ్చే వారం రోజుల్లో రూల్సు కంప్లీట్ కాబోతున్నవి. ఇప్పుడు కొద్దిగా—ఎనాటమీ, ఫిజియాలజీ యీ రెండు మూడు సబ్జెక్ట్సు పెట్టడానికి హోమ్యోపతిక్ అవసరమున్నదని చెప్పడం జరిగింది. ఇప్పుడు హోమ్యోపతిక్ డిగ్రీవున్నవారు కూడా యీ సబ్జెక్ట్సు టీచ్ చేసే యోగ్యత వారికి వుంది కాబట్టి రికన్సిడర్ చేయాలని రిప్రజెంట్ చేయడం జరిగింది. అది మేము ఆలోచిస్తున్నాం.

### Closing of Shops by the Kirana Merchants in Vizag in Protest Against the Sample Collection

984—

* 4796 (T) Q—Sarvasri V. Srikrishna, P. Sanyasi Rao (Visakhapatnam) Mohd. Rajab Ali, (Khammam) Vanka Satyanarayana:—Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) whether the retail Kirana Merchants closed the shops from 23-6-1974 to 28-6-1974 protesting against the sample collection by the Health Inspectors of Visakhapatnam Municipality:

(b) whether the sample collection is stopped from the 29th of June, 1974;

(c) whether any representation was received by the Government recently from the Visakha Consumers Council dated 14-7-1974; and

(d) if so, the action the Government propose to take?

*Sri K. Rajamallu:—(a) The Vizag Municipality conducted intensive drive to collected food samples from 21-6-74 to 27-6-74 under Prevention of Food Adulteration Act, 1954. The Merchants pulled down the shutters when the samples were being taken;

(b) Food sampling work was not stopped from 29-6-74.

(c) Yes Sir.

(d) The Visakha Consumers Council represented to the Government not to yield to the threats of the traders and requested the Government not to stop the collection of samples of adulterated articles in Visakhapatnam Municipality. No instructions were issued by the Government to stop collection of samples of adulterated article in Visakhapatnam Town.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఈ అడల్టేరేషన్ అనేది ప్రధానంగా ప్రొడక్షన్ సెంటర్సులో ఎక్కువగా జరుగుతున్నది. అంటే డీలర్సు ఎవరూ చేయడం లేదని కాదు. ఎక్కడయినా నూటికి కోటికి ఒకటి వుండవచ్చుగాని, ప్రధానంగా ప్రొడక్షన్స్ సెంటర్సులోనే జరుగుతున్నది. దీనిని అరికట్టడం కొరకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? దీనిని అరికట్టడానికి బదులు చిన్న చిన్న వ్యాపారస్తులను పట్టుకుని వారిపై కేసులు పెట్టడంవలన తగాదాలు వస్తున్నవి. అందుచేత దీని కొరకు ఏదైనా సైంటిఫిక్ మెథడ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? వర్తక సంఘంవారు ప్రభుత్వానికి దీనిపై చేసిన సూచన ఏమిటి? ఆ సూచనను ప్రభుత్వం ఆలోచించడానికి అభ్యంతరమేమిటి?

శ్రీ కె. రాజమల్లు :— నేను యీ ప్రశ్నకు చాలాసార్లు సమాధానం చెప్పాను. ముఖ్యంగా ఉత్పత్తి కేంద్రాలలో జరుగుతున్నది పట్టుకోవాలంటే— పెద్ద పెద్ద షాప్సు ఎక్కడ వున్నాయో వాటిని పడితే ఆచూకి తెలుస్తుంది. వారు సరుకు ఎక్కడ కొన్నారో మొదట వారు చెప్పడానికి నిరాకరించారు. మేము చెప్పాము—మీరు గనుక చెప్పడానికి నిరాకరిస్తే మీపై యాక్షన్ తీసుకుంటాము అని, అప్పుడు వారు చెప్పడం మొదలు పెట్టారు. కేవలం చిన్న వర్తకులను హరాస్ చేయాలని ఉద్దేశం కాదు. దీనికొరకే—ప్రత్యేకంగా డైరెక్టోరేట్, డిపార్టుమెంటు వేరు చేయడం జరిగింది. రోజూ వారు పని చేస్తున్నారు. రోజూ యిటువంటి కేసులు దృష్టికి తీసుకురావడం జరుగుతున్నది. కొంతమందిని అరెస్టు చేయడం, కేసులు పెట్టడం జరిగినది.

శ్రీ ఎం. ఆర్. దీన్ (విశాఖపట్టణం) :— కల్తీ అనేది రెండు రకాలు. 9.00 a.m.
ఒకటి ఫుడ్ ఎడల్టేరేషన్ రెండు సబ్ స్టాండర్డ్. ఈ సబ్ స్టాండర్డ్ అనేది ఎక్కువగా పప్పుదినుసులలో జరుగుతోంది. పప్పుదినుసులు మనకు సాధారణంగా పంజాబు, యు.పి.ల నుంచి వస్తాయి. వారు కలర్ వగైరా కలిపి పంపిస్తున్నారు. మనం యిక్కడ నుంచి బియ్యం పంపించేటప్పుడు ప్రభుత్వం తరపున ఒక యిన్స్పెక్టరు పరీక్ష చేసి పంపించడం జరుగుతున్నది. అట్లాగే పంజాబునుంచి వచ్చినప్పటికీ కూడా అక్కడ ఒక ఫుడ్ యిన్స్పెక్టరును ఎందుకు ఎప్పాయింటు చేయించ కూడదు?

శ్రీ కె. రాజమల్లు :— ప్రాపర్ చెకింగ్ వుండాలనే ఉద్దేశంతోనే పెద్ద స్టాక్సు కొనేటప్పుడు మన ఆఫీసరును పంపించి చెకప్ చేసుకున్న తరువాతనే తీసుకురావాలనే ఆలోచన ఉన్నది. కలర్సు వల్ల కాన్సర్ మున్నగు రోగాలు రావడానికి అవకాశమున్నది కాబట్టి దానిని గురించి కూడా చర్య తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— మిల్క్‌లో ఫాట్ కంటెంట్ అక్కడ వున్న క్లయిమేటునుబట్టి మారుతూవుంటుంది. ఉదాహరణకు నువ్వులలో డ్రైల్యాండ్సులో వచ్చే కంటెంటు వేరు, వెట్ లాండ్సులో వచ్చే కంటెంటు వేరు. కొండ ప్రాంతాలలో మిల్కు కంటెంటుకీ, మాగాణి ప్రాంతాలలోని మిల్కు కంటెంటుకీ-తేడా వుంటుంది. అటువంటప్పుడు వివిధ ప్రమాణాలు లేకుండా దేశమంతా ఒకే స్టాండర్డు ప్రకారం చూస్తే తేడాలు వస్తాయికదా. ఈ విషయం గురించి ఏమి చూస్తున్నారు?

శ్రీ కె. రాజమల్లు :— ఉదాహరణకు పల్లీలున్నాయి. ముఖ్యమంత్రిగారు కూడా ఒకసారి నా దృష్టికి తీసుకువస్తే ఎగ్జామిన్ చేయించాను. పెద్ద భేదాలేమీ లేవు. అందువల్ల ఘూసారాన్ని బట్టి కంటెంటు—అన్‌వాంటెడు ఎలిమెంటు వుంటుందనేది సరైనది కాదు.

## CELEBRATION OF COMMUNITY MARRIAGES BY T.T.D.

985—

*4793 (F) Q.—Sri Nallapareddi Srinivasulreddy:—Will the hon. Minister for Endowments be pleased to state:

(a) whether it is a fact that the trust board of the Tirumalai Tirupathi Devasthanam has resolved to celebrate community marriages at the cost of the said Devasthanams; and

(b) if so, the details of the proposals ?

The Minister for Endowments (Sri S. Suryanarayana Raju):—

(a) The Board of Trustees, Tirumalai Tirupathi Devasthanams in its resolution No. 139 dated 15-5-1974 has made a provision of rupees one lakh in the Budget Estimates for 1974-75 for free community marriage scheme.

(b) The details of the scheme are being worked out by the Tirumalai Tirupathi Devasthanams.

(ఎ) తిరుమల—తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి 15-5-74 వ తేదీన 139 వ తీర్మానం ఆమోదించింది. ఆ తీర్మానంలో యిచ్చిన సామూహిక వివాహాల పథకం కోసం 1974-75 బడ్జెటు అంచనాలలో లక్ష రూపాయలు కేటాయించింది.

(బి) ఆ పథకపు వివరాలను దేవస్థానంవారు రూపొందిస్తున్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— సామూహిక వివాహమంటే 100 మంది మగవారు, వందమంది ఆడవారు కలసి వంద పెళ్లిపీటలమీద కూర్చుని వివాహం చేసుకోవడం అన్నమాట. వాయిద్యాలు వగైరా కామన్‌గా పెడతారు తాళిబొట్టు దగ్గర స్పీడప్ చేస్తారు— అందరూ ఒకేసారి కట్టేయాలి—అసలు యీ పద్ధతి ఏమిటి ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— ఈ విషయాలన్ని వారు పరిశీలిస్తున్నారు, ఇంకా మనవరకూ రాలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఇది చాలా గొప్ప విషయం, లక్ష రూపాయలు ఖర్చు చేసి రాజుగారు యిన్ని పెళ్లిళ్లు ఒకేసారి చేయిస్తున్నారు. కాబట్టి సామూహిక వివాహాలు జరిగే మండపంలో సూర్యనారాయణరాజుగారి నిలువెత్తు విగ్రహం—రాజఠీవితో, తలపాగా మీసకట్టుకూడ వుండేటట్లుగా పెట్టించి, వారి సమక్షంలోనే యీ సామూహిక వివాహాలు జరిపించితే బాగుంటుంది. కాబట్టి యీ ఏర్పాటు చేస్తారా ?

శ్రీ సాగిసూర్యనారాయణరాజు :—ఇది నేను పెట్టిన కార్యక్రమం కాదు. శ్రీనివాసులు రెడ్డిగారి ఫోటో అక్కడ వుండాలని వారి కోరికగా వుంటే వీలుంటే పెట్టించవచ్చు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— వివాహాలు చేసుకొనేవారి పేరులు, ముహూర్తాలు—వీటికి దగ్గరి సంబంధం వుంది. ముహూర్తములు లేనిదే వివాహాలు జరపడం అసంభవం. శ్రీనివాసులు రెడ్డిగారు చెప్పినట్లు ఆ ముహూర్తం కలిసిన వారికే వివాహాలు ఒకేసమయంలో చేయగలుగుతాము కానీ లేకపోతే కుదరదు. దానిని దృష్టిలో పెట్టుకొని సక్రమంగా యీ కార్యక్రమం ఏర్పాటుచేస్తారా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :—వారు తీర్మానం చేశారు కానీ అది యింకా కమీషనరు దగ్గరకు కానీ మా దగ్గరకు కానీ రాలేదు. ఏ విధంగా చేస్తారో—అసలు చేయడానికి వీలుందో లేదో కూడా పరిశీలన చేయబడుతుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— వారు తీర్మానం పాస్ చేసుకున్నారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకైనా, చైర్మనుకైనా ఫోనుచేసి లక్ష రూపాయలు ఎందుకు కేటాయించారు, ఏ విధంగా జరపదలుచుకున్నారు అని తెలుసుకున్నారా?

శ్రీ జె. వెంగళరావు :— ఫోను ఎందుకు ? దానికి గవర్నమెంటు శాంక్షను కావాలి. గవర్నమెంటు ఎప్రూవ్ చేయకుండా వారి తీర్మానం ఎట్లా అమలు అవుతుంది ?

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు-2) :-ఇందులో సామూహికవివాహాలని తెలుగులో అన్నారు, ఇంగ్లీష్‌లో కమ్యూనిటీ మారేజస్ అన్నారు. హిస్టారికల్‌గా దీని అర్థం ఏమంటే—వందమంది మగాళ్ళు వందమంది ఆడవాళ్లను పెళ్ళి చేసుకోవడం అని. ఈ రిజల్యూషను చేయడంలో ఉద్దేశం సామూహికంగా యీ విధమైన ఏర్పాటు చేయాలనా ?

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—ఒక విధంగా యీ తీర్మానం అమలు జరగడానికి వీలులేదు. ఒకవిధంగా—గవర్నమెంటు ఒప్పుకోవాలి. అది అసలు యింకా గవర్నమెంటుకు రాలేదు.

శ్రీ సి. వి. కె. రావు :—వందమంది ఆడవారు వందమంది మగవాళ్ళను పెళ్ళి చేసుకోవడమంటే అర్థం ఏమిటి ?

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :-మగవాళ్ళు ఆడవారిని చేసుకోకపోతే మగవాళ్ళనే పెళ్ళి చేసుకుంటారా ?

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—ఇదివరకు వర్ణాంతర వివాహాల గురించి ప్రశ్న వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు యీ శాఖను ఎక్స్‌పర్ట్స్, యీ విషయంలో అనుభవజ్ఞులు అయినవారికి యిచ్చామని చెప్పారు. సామూహిక వివాహాలశాఖ ఏ ఎక్స్‌పర్టుకు యిచ్చారో చెబితే మాకు గైడెన్సుగా వుంటుంది కదా ?

శ్రీ జె. వెంగళరావు :—వెనుక రోజులలో పేదవారు సామూహికంగా పెళ్ళిళ్ళు చేసుకుంటే రాజులు సహాయం చేస్తుండేవారు పెద్దలుగా వుండి. ఇప్పుడు దానికి రాజుగారు వున్నారు కదా.

శ్రీ వంకా సత్యనారాయణ :—పేదవారికి యీ సామూహిక వివాహాలు చేయిస్తే పిల్లలు లేనివారికి పిల్లలు కలుగుతారనే అభిప్రాయం ఒకటి ఉండేది. ఇప్పుడు మన మంత్రిగారు పిల్లలమీద వ్యామోహం కొద్దీ, వారికి పిల్లలు లేకపోవడం వలన యిది చేయిస్తున్నారా లేక పుణ్యం కోసం చేయిస్తున్నారా?

(జవాబు లేదు)

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—సామూహిక వివాహాలు ఆర్యసమాజపు పద్ధతిపైన జరుగుతాయా లేక హిందూ సమాజపు పద్ధతిపైన చేయిస్తున్నారా? పెళ్ళికి ఖర్చు ఎంత అవుతుంది?

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—చేయవలసివస్తే హిందూ ధర్మం ప్రకారమే చేస్తారు. అసలు యిది యింకా గవర్నమెంటుకు రాలేదు.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :—ఇందులో వర్ణాంతర వివాహాలు కూడా ఉంటాయా? వారికి డబ్బు ముట్టచెప్పే పద్ధతి కూడా ఏర్పాటు చేస్తున్నారా?

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—అదేమీ లేదు. అసలు ఒప్పుకొని చేయవలసివస్తే మంగళసూత్రానికీ, భజంత్రీలకూ యిస్తారు.

శ్రీ ఎస్. వెంకట సుబ్బారెడ్డి (ఆళ్ళగడ్డ) :—దీనికి లక్ష రూపాయలు తగలేసే బదులు యీ డబ్బుతో వర్ణాంతర వివాహాలు ఉరిపించే ఆలోచన చేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—ఇంకా అసలేమీ లేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ఒక హిందూ ఒక క్రిష్టియన్ బాలికను వివాహం చేసుకోదలచుకుంటే అక్కడ ఎలా చేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు :—మతాలు మార్చుకుంటే వివాహాలు అవుతాయి కాని, లేకపోతే కావు.

## CONSTITUTION OF A.P. SAHITYA ACADEMY GENERAL COUNCIL

986—

*3540 Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Education be pleased to state ;

(a) whether the Government have constituted the A. P. Sahitya Academy Central Council ;

(b) if so, the names of the members of the said council; and

(c) the period of their tenure of office ?

The Minister for Education (Sri M. V. Krishna Rao):—

(a) Yes, Sir.

(b) A list of members is laid on the table of the House.

(c) 5 years from 1-1-1974,

ANDHRA PRADESH SAHITYA AKADEMI

LIST OF THE MEMBERS OF THE 5TH GENERAL COUNCIL FOR THE TERM 1974-1978.

Fellows:

1. Sri Gadiyaram Venkatasesha Sastry,
   Co-operative Colony,
   P. O. Proddatur, Cuddapah District.

2. Sri Thummala Seetharamamurthy Choudary,
   P. O. Appikatla, Guntur District.

3. Sri Puripanda Appalaswami,
   Karada, Post Hariharapur,
   Via. Sarankul, Puri District, Orissa State.

4. Sri Vedula Satyanarayana Sastry,
   10, Ramarao Pet,
   P. O. Peddapuram, East Godavari District.

5. Sri Vanamamalai Varadacharyulu, M L. C., P O. Chennur,
   Via. Mancherial, Adilabad District.

6. Sri Nayani Subba Rao,
   8-3-893/5, Yellareddiguda, Hyderabad-38.

7. Prof. G. J Somayaji,
   'Prabhatam', Official Colony,
   Maharanipeta Visakhapatnam-2

8. Dr. D. Venkatavadhani,
   18/4 Rt. Barkathpura, Hyderabad.

9. Dr. B. Gopala Reddi,
   'Sudarshan Mahal', P. O. Nellore.

10. Sri Devulapalli Ramanuja Rao,
    Secretary, A. P. Sahitya Akademi, Hyderabad-4.

11. Sri Boyi Bheemanna,
    I. C. 85, Erramanzil Colony, Hyderabed-4

12. Sri Marupuru Kodandarama Reddi,
    'Aparna', James Garden, P. O. Nellore.

13. Sri Nori Narasimha Sastry,
Advocate,
P. O. Repalle, Guntur District.

14. Prof. K. Lakshmiranjanam,
1-9-319/1, Vidyanagar, Hyderabad-44.

15. Smt. Utukuri Lakshmikanthamma,
P. O. Bapatla, Guntur District.

*Representatives of Sister Akademies:*

16. Sri N. Narotham Reddi,
Vice Chancellor,
Osmania University, Hyderabad-7.

17. Dr. P. S. R. Appa Rao,
Director, Telugu Akademi,
Himayathnagar, Hyderabad-29.

18. Prof. V. L S. Bhimasankaram.
Head, Department of Geophysics,
Osmania University, Hyderabad-7

19. (A. P. Sangeeta Nataka Akademi)

*Heads of the Telugu Departments of 3 Universities:*

20. Dr. B. Rama Raju,
Head, Department of Telugu,
Osmania University, Hyderabad.

21. Dr. G. N. Reddi,
Head of the Telugu Department.
S. V. University, P. O. Tirupati.

22. Prof. K. V. R. Narastmham,
Head of the Telugu Department,
Andhra University, P. O. Waltair.

*Representatives of literary organisations:*

*(Osmania University)*

23. Sri Pervaram Jagannadham,
2-4-30 Behind Police Headquaters,
Hanamkonda, Warangal-1.

24. Sri Kolipaka Madhusudana Rao,
Khammam Dist. Writers Association,
P. O. Khammam.

25. Sri N. Venkataiah,
H. No.11-2-174, Nampalli,
Hyderabad-500001.

26. Sri Kesanakurti Veerabhadrachari,
3-12-32, Ashoka Street,
P.O. Nizamabad.

27. Sri Vemuganti Narasimhacharyulu,
Telugu Pandit,
Government High School,
P. O. Siddipet, Medak Dist.

(Sri Venkateswara University area)

28. Sri C. V. Subbanna Sathavadhani,
P. O. Proddatur,
Cuddapah Dist.

29. Sri Akula Subrahmanyam,
16/314, Trunk Road,
P.O. Nellore.

30. Sri K. Muni Reddi,
Samskriti Bhasha Pracharani Sabha,
P.O. Chittoor.

31. Sri N. Harichandra Reddi,
15/220, Brindavanam,
P.O. Nellore.

32. Sri G. Veerasiva Reddi,
Kokatam,
Kamalapuram Taluk, Cuddapah Dist.
(Andhra University area)

33. Sri Angara Surya Rao,
22-67-5, Chopudar Galli,
Town Hall Road, Visakhapatnam-1.

34. Dr. T. Venkateshwar Rao,
P.O. Gudivada, Krishna Dist.

35. Sri Vavilala Somayajulu,
3rd Line, 16/17, Cross Road, Brodipet, Guntur-2.

36. Sri Yerroju Madahavacharyulu, Secretary, Sudharma,
Nuzvid, Krishna Dist.

37. Sri Jonnalagadda Satynarayana Murthy, 26/158 Battampet'
Machilipatnam-521001.

(Twin Cities area)

38. Sri Gadiyaram Ramakrishna Sarma, P.O. Alampur,
Mahaboobnagar Dist.

39. Sri Pothukuchi Sambasiva Rao,
208, New Bhoiguda, Secunderabad-3.

40. Dr. G. V. Subrhmanyam, 'Srivani, 1-8-702/105, Nallakunta, Hyderabad.

(Outside Andhra Pradesh area)

41. Sri Moturi Satyanaiayana, 7, Crescent park Road, Gandhinagar, Adyar, Madras-20.

42. Sri Vuppala Lakshmana Rao,
President, 'Vikasam, 'Pragati' Hill Patna,
Berhampur-5, Ganjam Dist. (Orissa).

Persons elected on territorial representation basis under Art.12-1 (Viii) of the Constitution.

43. Sri Dasarathi, 90C, V.M. Street, Mylapore, Madras-4.

44. Dr. C. Narayan Reddy, 'Triveni', Ashoknagar, Hyderabad-20.

45. Sri S. Satchidanandam, 43, R.S. Gardens, P.O.Tirupati.

46. Sri Badi Guruva Reddy, 15/239, Brindavanam, P.O.Nellore.

47. Sri Pydipati Subbarama Sastry, Maruthinagar, Vijayawada-4

48. Smt. Tenneti Hemalatha, Vamshi Kumjam, Hanumanpet, Vijayawada-3.

Persons representing Departments other than Telugu:

49. Dr. P. Sriramachandrudu, OUB/F/ 22, University Campus, Hyderabad-7.

50. Pro. V.M. Reddy, Head of the Deparment of History, Sri Venkateswara University, P.O. Tirupati.

51. Prof. T. Donappa, 17-B, Seasands Quarters,

Andhra Unieversity Campus, P.O. Waltair-530003.

Co-opted Members.

52. Sri Pilaka Ganapathi Sastry, 2/4, Ayyavu Naidu Street, Shenoynagar, Madras-30.

53. Sri D. Venugopalachary, Advocate,
P.O. Bellary, (Karnataka State).

54. Sri Mallavarapu Visweswer Rao, 1, Amritnagar Colony, Bank Street, Hyderabad-1.

55. Sri N. S. Krishnamurthy, 3-4--574, Narayanaguda, Hyderabad-29.

56. Sri J. Bapu Reddi, 8-3-224/1/1/, Yusufguda, Hyderabad-38.

Government Nominations:

57. Smt. Bhanumati Ramakrishna, Bharani Gardens, Arcot Road, Vadapalani, Madras-26.

58. Sri M.R. Appa Rao, M.L.A., P.O. Nuzvid, Krishna Dist.

59. Dr. Rafia Sultana,
Head, Department of Urdu,
Osmania University, Hyderabad- 7.

60. Kumari Vasiraddi Seetha Devi,
74/2, Rt. Prakashamnagar,
Hyderabad-16.

61. Dr. C. R. Sarma,
Secretary, Sahitya Akademi, R.O. ,
21, Haddows Road, Nungambakkam P.O. Madras-6.

62. Dr. C. Markandeya Sastry,
Dy. Director of Public Instruction,
Andhra Pradesh, Hyderabad.

63. Sri Madhurantakam Rajaram, Teacher,
P.O. Damalacheruvu, Chittoor Dist.

64. Sri S.T.G. Gnanananda Kavi, Telugu Pandit,
Molaurin High School, P.O. Kakinada.

65. Sri Abid Ali Khan, Editor, Siasath,
Jawaharlal Nehru Road, Hyderabad-1.

66. Sri U.B. Raghavendra Rao, I.A.S.,
Dy. Secretary to Government.,
Finance Department., Hyderabad-22.

Hony. Fellows:

67. Dr. S. Kadhakrishnan.

67(a). Sri D.V. Krishna Sastry.

68. Sri Tripuraribhotla Veeraraghavaswami,
Ramalingeswarapeta, P.O. Tenali, Guntur Dist.

69. Sri Gunderao Harkare,
18/7/728, Outside Gowlipura, Hyderadad-2.

70. Sri Rallapalli Ananthakrishna Sarma,
749, 46th Cross, VIII Block, Jayanagar,
Bangalore-41.

71. Dr Rayaprolu Subba Rao,
44, Nehrunagar, Secunderabad.

72. Sri Sivasankarawami, Tirthasramam,
Near Sub-Court, P.O. Ongole.

73. Sri Viswanatha Satyanarayana,
Maruthinagar, Vijayawada-4.

74. Sri Deepala Pitchaiah Sastry,
Osmansahibpet, P.O. Nellore.

75. Sri S.T.G. Varadacharyulu, P.O. Chittiguduru,
Via. Masulipatnam, Krishna Dist.

76. Sri Gudipati Venkatachalam,
Ramanasram Publications,
P.B.No. 9. Tiruvennamalai, Tamilnadu.

77. Dr. N. Venkataramanayya,
1-9-635, Vidyanagar. Hyderabad.

78. Sri Sannidhanam Suryanarayana Sastry,
44, Zeera, Secunderabad.

79. Sri Duvvuri Venkataramana Sastry.
P.O. Masakapalli, Via.Dangeru, E.G. Dist.

*Sri A. Sreeramulu* :—Sir, the Review Committee was appointed to study the working of all the Academies more particularly the Sahitya Academi. There is a dissent note recorded by the Review Committee. I will read out the extract.

"The Chairman and Members of the Academics' Review Committee, Andhra Pradesh, are deeply grieved to place on record the unseemly haste with which the Andhra Pradesh Sahitya Akademi conducted the elections for its General Council just a day before the date for submission of the Report of the Committee to the Government of Andhra Pradesh, especially when the Academi was fully aware of the objectives for which the Review Committee was constituted by the Government, the Government made a categorical request in writing to the Akademi to postpone the elections and the term of the Council would expire only on 31st December, 1973."

Sir, when we look at the dissent note, we find that the Government has become helpless in regard to the activities of the Academies. Whether the facts enumerated in the dissent note are true and if so what is the action taken by the Government in regard to the sentiments

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు:-యూనివర్శిటీ నుంచి వచ్చినరిపోర్టు బట్టిచేస్తాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఆరు సూత్రాల పథకం క్రింద ఎన్ని పి. జి. సెంటర్లు పెట్టాలని అనుకుంటున్నారు? ఇంకా నిర్ణయాలు ఎప్పుడు తీసుకుంటారు? ఎక్కడెక్కడ స్థలాలు చూసారు?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—యూనివర్శిటీల నుంచి కొన్ని విషయాలపై రిపోర్టులు వచ్చాయి. త్వరలోనే నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—క్రొత్తగా స్థాపించబోయే పి. జి. సెంటర్లు యూనివర్శిటీ కంట్రోలులో ఉంటాయా? ప్రభుత్వ కంట్రోలులో ఉంటాయా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—గవర్నమెంటు కాలేజీలు కొన్ని ఉన్నాయి, యూనివర్శిటీ కాలేజీలు కొన్ని ఉన్నాయి. గవర్నమెంటు కాలేజీలో పెడితే గవర్నమెంటు కంట్రోలు ఉంటుంది. యూనివర్శిటీ కాలేజీలో పెడితే యూనివర్శిటీ కంట్రోలు ఉంటుంది.

9.20. a.m. శ్రీ ఎన్. వెంకటరత్నం :—ఇప్పుడు గుంటూరు, వరంగల్లు యూనివర్శిటీలకు గవర్నమెంటు 10 లక్షలు యిచ్చారు. గుంటూరులో కొంతమంది ప్రయివేటు పర్సన్సు కలెక్షన్సు చేసి భవన నిర్మాణ ప్రారంభోత్సవం గురించి ఎదురు చూస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఎప్పుడు చేస్తారు? ఈ నెలలో చేస్తారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ప్రారంభోత్సవం కాదు. శంఖుస్థాపన ఈ నెలాఖరులోనో లేక వచ్చేనెల ఫస్టు వీకులోనో చేస్తాము.

MEMORANDUM ON BEHALF OF ANDHRA PRADESH ELEMENTARY TEACHERS' FEDERATION.

988—

* 4240-(D) Q.—Sri V. Srikrishna :—Will the hon. Minister for Education be pleased to state ;

(a) whether any memorandum was presented to the Minister for Education on behalf of the Andhra Pradesh Elementary Teachers' Federation on 23rd February, 1974 ;

(b) If so, what are their demands ; and

(c) the decision taken by the Government thereon?

Sri M. V. Krishna Rao :—(a) Yes Sir.

(b) & (c) Since it is not traceable steps have been taken to obtain a copy. Further action will be taken on receipt of the copy of the representation.

శ్రీ వి. శ్రీకృష్ణ :-కాపీ వచ్చిన తరువాత వెంటనే పరిశీలించడానికి వాగ్దానం చేస్తారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—కాపీ అడగడం అయినది. కాపీ రాగానే చూస్తాం.

శ్రీ వి. శ్రీకృష్ణ :—కాపీ వచ్చిన తరువాత వారు ఏమి యాక్షను తీసుకున్నారో మాముందు పెడతారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—ఎగ్జామిన్ చేస్తామని చెప్పానుకదా.

## SAINIK SCHOOL KORUKONDA

989—

* 4409 Q.—Sarvasri V. Srikrishna and Vanka Satyanarayana :— Will the hon. Minister for Education be pleased to state :

(*a*) the amount of grant being given every year by the State Government to the Sainik School, Korukonda ;

(*b*) whether there are any representatives of our State Government on the Board of Management ;

(*c*) If so, the names of the persons representing our State on the Board ; and

(*d*) the number of meetings they had attended so far?

Sri M. V. Krishna Rao :—(*a*) A statement is placed on the Table of the House.

(*b*) Yes, Sir.

(*c*) (1) Director of Public Instruction. (2) Deputy Secretary to Government, Finance Department. (3) Joint Collector, District Revenue Officer. Visakhapatnam district.

(*d*) For ten meetings of the local Board of Administration held during the last three years from April, 1970 to May, 1974, the attendance of the State Government representatives in the meetings is as follows:

Director of Public Instruction attended 2 meetings, his nominee 6, Joint Collector, Visakhapatnam 3 and his nominee one, Deputy Secretary, Finance Department has not attended any of the meetings. Necessary instructions were issued to the Government nominees to attend the meetings whenever they are held.

*Statement of grants released to the Sainik School, Korukonda, Year-wise.*

| Year. | Scholarship. (Rs.) | Capital (Construction of buildings and repairs) (Rs.) | Stores and equipments maintenance and other miscellaneous items (Rs.) | Total. (Rs.) |
|---|---|---|---|---|
| 1961-62 | 25,000 00 | 18,02,000.00 | 4,20,645.00 | 22,47,645.00 |
| 1962-63 | 1,85,000.00 | 2,34,000.00 | 2,35,000.00 | 6,54,000.00 |
| 1963-64 | 3,38,000.00 | 10,25,000.00 | 1,87,000.00 | 15,50,000.00 |
| 1964-65 | 4,50,000.00 | 7,15,000.00 | 1,52,000.00 | 13,17,000.00 |
| 1965-66 | 7,25,948.00 | .. | 1,02,000.00 | 8,27,948.00 |
| 1966-67 | 8,45,000.00 | .. | 2,000.00 | 8,47,000.00 |
| 1967-68 | 8,45,000.00 | .. | 1,25,000.00 | 9,70,000.00 |
| 1968-69 | 11,92,250.00 | 12,000.00 | 2,000.00 | 12,06,250.00 |
| 1969-70 | 11,00,000.00 | .. | .. | 11,00,000.00 |
| 1970-71 | 11,00,000.00 | .. | .. | 11,00,000.00 |
| 1971-72 | 11,00,000.00 | .. | .. | 11,00,000.00 |
| 1972-73 | 9,00,000.00 | .. | 5,500.00 | 90,55,000.00 |
| 1973-74 | 6,17,538.38 | .. | .. | 6,17,538.38 |
| Total :.. | 94,23,736.38 | 37,88,000.00 | 12,31,145.00 | 1,44,42,881.38 |

శ్రీ వి. శ్రీకృష్ణ :— దాదాపు రు. 1,44,00,000 లు గ్రాంటు మనం యిచ్చాము. అడ్మినిస్ట్రేషను విషయం డైరెక్టర్సు ఉన్న తరువాత సరియైన అజ్మాయిషీ జరగాలి. జాయింటు శెక్రటరీ అసలు అటెండు కాలేదు. డిస్ట్రిక్టు కలెక్టరు మూడు మీటింగులకు మాత్రమే హాజరైనారు. 10 మీటింగులకు అటెండు అయినది డి పి.ఐ మాత్రమే. ఎందుకు తక్కినవారు అటెండు కాలేదనీ ఎక్స్ప్లనేషను అడిగారా ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— మీటింగులకు హాజరు కావలసిందని యిన్స్ట్రక్షన్సు యివ్వడం జరిగింది. ఎందుకు హాజరు కాలేదో అది కూడా అడుగుతాము.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఈ సైనిక స్కూలులో విద్యార్థులకు ఆహారం ఎన్ని ఏ బేసిస్ మీద యిస్తున్నారు ? అక్కడ విద్యార్థులనుండి ఆహారం సరిపోవడంలేదని కంప్లయింట్సు వచ్చిందా ? ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— దానికి కమిటీ ఉంది. వారు ఆర్గనైజు చేస్తారు. తక్కిన యిన్ఫర్మేషను నా దగ్గర లేదు.

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు :— అధ్యక్షా, ఇది ఒక యాంబిషన్ స్కూలు మన స్టేటులో ఉంది. అటువంటప్పుడు కేవలం అఫీషియల్సునే కాకుండా యింటరెస్టు ఉన్న నాన్‌-అఫీషియల్సును కూడా బోర్డుకు నామినేటు చేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఉందా? ఆ స్కూలునుంచి పాసైన విద్యార్థులలో ఎంత మంది ఐ.ఎ.ఎస్. పాసైనారు? ఎంతమంది ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌కు సెలెక్టు ఔతున్నారు?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—దీని కాన్‌స్టిట్యూషన్ ప్రకారం Educationists from the State in the area where the school is located యిద్దరిని నామినేటు చేయవచ్చు. దానిలో శ్రీ కె. వి. గోపాలస్వామి, ఎక్స్-రిజిస్ట్రార్. శ్రీ పూరి, ప్రిన్సిపాల్, పబ్లికు స్కూలు. హైదరాబాదును నామినేటు చేయడం జరిగింది. ఎంతమంది ఐ.ఎ.ఎస్. కు సెలెక్టు అయినారనే యిన్ఫర్మేషను కావాలంటే ఫర్దరుగా తెప్పించుతాం.

శ్రీ సి. దాస్ (సత్యవీడు) :— అధ్యక్షా, సైనిక స్కూలుకు మనం కోటిన్నర రూపాయలు గ్రాంటు యిస్తున్నాం. అందులో హరిజనులకు గిరిజనులకు రిజర్వేషన్సు ఏమైనా ఉందా? విద్యార్థులకు స్కాలర్షిప్స్ యిస్తున్నారా?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— రిజర్వేషను అనేది లేదు కాని వారిని తీసుకోవలసిందని యినస్ట్రక్షన్సు యిస్తున్నాము, అట్లా కొంతమందికి ఇస్తున్నారు.

* శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, ఈ సైనిక స్కూలులో చేరడానికి అర్హతలు ఏమిటి? దీని గురించి చాలా బలమైన డిమాండు ఉంది. స్థానాలు తక్కువ ఉన్నవి కాబట్టి సైనిక స్కూల్సు సంఖ్య పెంచుతారా?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— ఎగ్జామినేషను ఉంటుంది. దానిలో ఉన్న స్టూడెంట్సుకి మాత్రమే అవకాశం ఉంటుంది. పాసైన వారిని మాత్రమే సెలెక్టు చేస్తారు.

శ్రీ ఎం. ఓంకార్ :—పెంచే విషయం చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ :—అది గవర్నమెంట్ ఆఫ్ యిండియా వారిది.

శ్రీ యస్. వెంకటరావు (గోపాలపురం) :— ట్రయిబల్సు రిజర్వేషను గురించి ఆలోచిస్తారా?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—దీని గురించి భారత ప్రభుత్వానికి వ్రాయాలి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—డయటు సక్రమంగా లేకపోవడంవల్ల స్టూడెంట్సుకి డిస్కరేజింగ్‌గా ఉంది. సరిగా హాజరయేవారిని బోర్డులో వేసి గ్రీవెన్సెస్ సక్రమంగా పరిష్కారం అయేటట్లు వీలు కల్పిస్తారా?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—డి. పి. ఐ. ఏ మిటీలో ఉంటే పవర్ ఫుల్‌గా ఉంటుంది ఎడ్యుకేషనుకు సంబంధించినవారు కాబట్టి. అందుచేత వారిని సైముకు తప్పని సరిగా వెళ్ళేటట్లుగా యినస్ట్రక్షన్సు యిస్యూ చేస్తాము.

శ్రీ కె. నరసయ్య :— దానిలో హరిజనులు గిరిజనులు ఎంతమంది ఉన్నారు ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— వేరే ప్రశ్న వేయండి.

శ్రీ పి. శ్రీరామమూర్తి (నగరికటకం) :— సెంట్రల్ గవర్నమెంటు అజ్మాయిషీ ఉందన్నారు. కొన్ని సీట్సు కేటాయించే పరిస్థితికి అవకాశం ఉంటుందా ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— లోకల్ స్టూడెంట్సుకి ప్రిఫరెన్సు యిస్తున్నారు.

శ్రీ బి. రామశర్మ :—సైనిక స్కూలులో ఎంతమంది ఉన్నారు ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— ఈ సంవత్సరం 550 మంది ఉన్నారు.

శ్రీ సి. వి. కె. రావు :— సైనిక స్కూలు మేనేజిమెంటు మూలసూత్రం ఏమిటంటే పిల్లలు బాగా తెలివైనవారికే అన్ని అవకాశాలు కలుగజేయాలని. నిజానికి బహు కొద్దిమంది పుట్టుకతోనే ప్రత్యేక తెలివితేటలుకలిగినవారుంటారు. ఎక్కువమందికి అవకాశం లేకుండా జరుగుతున్నది. ఉన్నవారికే చదువులు అవకాశాలు అన్నీ కల్పించి నిలబడలేనివారికి ఏమీ చేయకపోవడం జరుగుతున్నది. వ్యత్యాసాలతో కూడిన దానిని ఎందుకు ప్రోత్సాహిస్తున్నారు? అవకాశాలు లేకుండా తక్కువ తెలివితేటలున్నవారి విషయంలో వారికి అవకాశాలు కల్పించడానికి ఎటువంటి శ్రద్ధ ఈ ప్రభుత్వం కాని కేంద్రప్రభుత్వం తీసుకుంటున్నదో వివరించగలరా ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—మనకు అదనంగా 3 రెసిడెన్షియల్ స్కూల్సు కూడా పెట్టాం. అందుచేత రెసిడెన్షియల్ స్కూల్సులో కూడా అవకాశం కల్పిస్తున్నాం.

శ్రీ వంకా సత్యనారాయణ :—మంత్రిగారికి మన ప్రభుత్వ ప్రతినిధులు బోర్డు ఆఫ్ మానేజిమెంటులో ఉన్నప్పటికి డయటు విషయంలో కంప్లయింటు వచ్చిందా అంటే వచ్చిందో లేదో తెలియడం లేదు. గ్రాంట్సు రిలీజు చేస్తున్నాం కాబట్టి ప్రాపర్ ఫంక్షనుకోసం కొంతమంది లెజిస్లేటర్సును యిద్దరుముగ్గురుని వేస్తే మంచి కండిషనులో పెట్టడానికి అవకాశం ఉంటుంది. ఆ సూచన ఎందుకు ఆలోచించకూడదు ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—ఎడ్యుకేషనిస్టు దానిలో కావాలి. లెజిస్లేటర్సు ఎడ్యుకేషనిస్టు అయినప్పుడు వేయవచ్చును. ఈ దఫా పునర్నిర్మాణం చేసేటప్పుడు ఆలోచన చేస్తాము.

శ్రీ సి. వి. కె. రావు :—నా ప్రశ్నకు సరిగా సమాధానం రాలేదు. క్లాస్ కేరక్టరు గల స్కూలు ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహిస్తున్నదని అడిగాను.

దానికి సరిగా సమాధానం రాలేదు. సోషలిస్టు పునాది మీద ఏర్పాటు చేసే సమాజంలో ఇటువంటి అబ్‌హారెంటు సిస్టముకు స్థానం ఎందుకుంటుంది?

శ్రీ ఎం. వి. కృష్ణారావు:—బాగా తెలివితేటలున్నవారు బీదవారిలో కూడా ఉన్నారు మూడు రకాలైన స్కాలర్షిప్స్ ఉన్నవి. పుల్ స్కాలర్షిప్స్, హాఫ్ స్కాలర్షిప్స్. త్రీఫోర్త్స్ స్కాలర్షిప్స్ అని ఎకనామిక్ కండిషనునుబట్టి దీనిలో ఉంటుంది

## AFFILIATION OF P.B.N. COLLEGE NIDUBROLU BY ANDHRA UNIVERSITY.

990—

*4735-Q.—Sri Nissankara Rao Venkataratnam:—Will the hon. Minister for Education be pleased to state:

(*a*) whether the P.B.N. College, Nidubrolu in Guntur District is disaffilated by the Andhra Univeristy, if so when and the reasons for such action ;

(*b*) whether the Hostel of P.B.N. College, Nidubroulu, constructed with Government grants is closed from July 1973 and if so, the reasons for such closure;

(*c*) the alternative arrangements made or under contemplation of the Government regarding establishment of another college and also about the buildings of the present college, its students, teaching and non-teaching staff; and

(*d*) what is the relief under contemplation of the Government regarding the suspended and dismissed teaching and non-teaching staff of the college ?.

Sri M.V. Krishna Rao:— (a) Yes, Sir. The senate of Andhra University at its meeting held on 30-3-1974 resolved to withdraw with effect from the academic Year 1974-75 the affiliation granted to the P.B.N.Collage, Nidubrolu in view of the unsatisfactory state of affairs existing in the said college. The following are the reasons. The management of the said college "(a) has not implemented the syndicate decision setting aside the orders of the management suspending and dismissing the Principal of the college (2) It has not followed the rules governing the conditions of service of teachers in affiliated colleges (3) It has empowered the Secretory of the Managing Committee to Punish Lectures or Professers or Principals when the Goveining Body is not in session in contravention of the rules and(4) It has suspended the instruction in the subject "Geolegy" without prior indication to the Syndicate as required under Andhra University rules and consequently terminated the service of the teachers who were working in the said department.

(b) Information is not available and is being gathered.

(c) and (d):— As an alternative measure, Government have accorded permission for starting of a degree college with 1st, 2nd and 3rd year degree courses in B.A., B.Sc., B.Com.. by M.S.&P.S.R. College Committee, Ponnur, during 1974-75 with grant-in-aid sublect to of condition that the new college should admit all the students of the defunct P.B.N college and also absorb all the teaching and non-teaching staff including retrenched staff of the said college before recruiting fresh staff.

9-30 a.m. శ్రీ యస్. వెంకటరత్నం:—ఇంతకుముందు జరిగిన ఎడ్యుకేషన్ సెమినార్ ముఖ్యమంత్రిగారు ముగింపుచేస్తూ ప్రభుత్వమిచ్చిన డబ్బుతో ప్రైవేటుని కాలేజిలవారు సొంత సామ్రాజ్యాలను నిర్మించుకొంటున్నారని శలవిచ్చారు. అందులో ఇది మొగటిది. ప్రభుత్వ డబ్బుతో స్థాపించిన కాలేజి యిది. అది మూత పడింది. ఇన్ఫర్మేషను వారికి రాలేదంటున్నారు. నిడుబ్రోలు ఏమీ అంత దూరములో లేదు. సంవత్సరం నుంచి మూతపడి వుంది. సమాచారము తేలికగా సేకరించవచ్చును. ఈ కాలేజి హాస్టల్ భవనముగాని, కాలేజి భవనము గాని గవర్నమెంటుకు డొనేట్ చేయబడినవి. ఆ భవనాలను ఏమి చేస్తున్నారు?

శ్రీ యమ్. వి. కృష్ణారావు :— హాస్టల్ భవనమునకు సంబంధించి కాలేజి కమిటి వారిని ఇన్ఫర్మేషను అడిగాము అది వచ్చిన తరువాత తెలియపరుస్తాము. అప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పినది నిజమే. దానిననుసరించే దీనిపైన చర్య తీసుకొనడం జరిగింది. యూనివర్శిటీ డిస్ అఫిలియేటెడ్ చేసినది. స్టూడెంట్సుకి, టీచర్సుకి ఎటువంటి యిబ్బంది లేకుండా ఒక కాలేజీకి పర్మిషన్ యివ్వడం జరిగింది.

శ్రీ యస్. వెంకటరత్నం :—ఇదివరకే ప్రభుత్వము హెల్ప్‌లెస్‌గా వుండేది. యూనివర్శిటివారు డిస్ అఫీలియేట్ చేసారు 73 జులై నుంచి కాలేజి మూత పడివుంది కాలేజి కమిటిని సమచారము అడిగాము. ఇంతవరకు రాలేదని వారు అంటున్నారు. సంవత్సరం దాటిపోయింది. ఈ కాలేజివారు ఇక లాభము లేదనే ఉద్దేశ్యముతో గవర్నమెంటును రిక్వెస్ట్ చేసినట్లు తెలుస్తున్నది. మీరే కమిటీని ఫారమ్ చేయండి. దానిచేత ఈ కాలేజిని రన్ చేయించండి అని అడిగినట్లువుంది. ఏదో రూపములో ఈ కాలేజీ మేనేజిమెంటు తీసుకొనే ఉద్దేశ్యముతో రిక్వెస్ట్ చేసినట్లుగా వుంది. ఎటువంటి రిక్వెస్ట్ చేసినదా" దానిని ప్రభుత్వము ఆలోచిస్తున్నదా? ప్రైవేటు మేనేజిమెంటు మీద దయగా వ్యవహారము చేస్తున్నారా?

శ్రీ యమ్. వి. కృష్ణారావు :— మేనేజింగ్ కమిటీవారు యూనివర్శిటీని రిక్వెస్ట్ చేసారు. ఒక అడ్‌హాక్ కమిటీని వేసి ఈ కాలేజి ఎఫైర్స్ సెటిల్ అయ్యేవరకు రన్ చేయించాలని యూనివర్శిటిని రిక్వెస్ట్ చేస్తూ రిజల్యూషన్ పాస్ చేసారు. వైస్ ఛాన్సలర్ వారితో మాట్లాడడము జరిగింది. ఇంతలోగా కొత్త కాలేజి వారు కొత్త కాలేజికి అఫిలియేషన్ ఇస్తే వారి స్టూడెంట్సు అందరికి ఎఫిలియేషన్ కొరకు వెళ్ళారు. సరియైన వసతులు చూపించవలసి వుంటుంది. వారు 3 లక్షల రూపాయలు వసూలు చేశారు. కాలేజి పెట్టడానికి. సైన్సు స్టూడెంట్సుకి లాబరేటరి ఫెసిలిటీస్ అవి క్రియేట్ చేయాలంటే కష్టమైన పని. దాదాపు 40 లక్షల రూ.ల ఆస్థి గల కాలేజీగా డెవలప్ అయినది. దానిని అట్లా గాలిలో వదలి

పెట్టడం మంచిది కాదు. యూనివర్శిటీవారు అడ్ హాక్ కమిటీవేసి మెనేజ్ చేస్తామని అనడము జరిగింది. యూనివర్శిటీ వారికే నిర్ణయాన్ని వదిలిపెట్టడము జరిగింది. వారు త్వరలోనే నిర్ణయం తీసుకొని కాలేజీ రన్ అయ్యేటట్లు చూస్తారు.

శ్రీ పి. శ్రీకృష్ణ: - అధ్యక్షా, మేనేజిమెంటు సరిగా లేదు. అక్కడ ఎక్విప్‌మెంటు, బిల్డింగ్సు అన్నీ వున్నాయి. అప్పుడే అకడెమిక్ ఇయర్ ప్రారంభమైనది. డెసిషన్ వెంటనే తీసుకొనకపోతే స్టూడెంట్సు ఇబ్బంది పడతారు. అడ్ హాక్ కమిటీని వేయడానికి ఎందుకు ఆలస్యము చేస్తున్నారు? యూనివర్శిటీతో మాట్లాడి నిర్ణయం తీసుకొంటామని ప్రభుత్వము క్రిందటిసారి చెప్పడం జరిగింది?

శ్రీ యం. వి. కృష్ణారావు:—దీనిని యూనివర్శిటీకి వదిలిపెట్టాము. వారి నిర్ణయము పైన ఆధారపడి వుంటుంది.

శ్రీ యస్. వెంకటరత్నం:—ఆ కాలేజీ హాస్టల్ భవనమును, కాలేజి బిల్డింగుని ప్రభుత్వానికి డొనేట్ చేయబడినవి. అది ప్రభుత్వ ఆస్థి. అడ్ హాక్ కమిటీ పేరుతో పాత మేనేజిమెంటే మగల వస్తుంది. అడ్ హాక్ కమిటీని వేయడానికి ఎందుకు పర్మిషన్ ఇవ్వాలి? ఇప్పుడు స్థాపించిన కాలేజీకి ఇస్తే ఆ ఇబ్బంది తీరుతుంది కదా. కొత్త కాలేజీకి ఇస్తే ఇబ్బంది వుండదు.

శ్రీ ఎం.వి.కృష్ణారావు.-కాలేజీ కమిటీ వారు కాలేజీని ప్రారంభించారు. వారు పబ్లికు దగ్గర కొంత డొనేషన్సుని వసూలు చేశారు. ప్రభుత్వము దగ్గర యు. జి. సి. దగ్గర గ్రాంట్సు తీసుకొన్నారు. ఆ కాలేజి కమిటీని సరిగా నిర్వహించలేదు. కనుక ఈ సమస్య వచ్చినది. లీగల్ ఇంప్లికేషన్స్ వున్నాయి. అడ్ హాక్ కమిటీ వేయడానికి వారు అంగీకరించారు కాబట్టి మన పని తేలిక అయింది. కోర్టుకు వెడుతున్నారు. కోర్టు నుంచి స్టే తెచ్చుకొంటున్నారు. యూనివర్శిటీ అడ్ హాక్ కమిటీ వేసిన తరువాత దానిని మేనేజ్ చేయడానికి ప్రయత్నము చేయాలి. ప్రభుత్వ ఆస్థి అని మనము ఏమీ చేసడానికి లేదు మేనేజింగు కమిటీ క్రింద వుంది కాబట్టి మనము ఆ మాట అనడానికి వీలులేదు.

## INCLUDING DEGREE COURSE IN TEXTILE TECHNOLOGY IN CENTRAL UNIVERSITY.

909—

*L.A.Q. No.* *4525—*Sri Nallapareddi Sreenivasul Reddy.*—Will the Minister for Education be pleased to state :

(*a*) whether any representation has been received by the State Government to include degree course in Textile Technology in the proposed Central University; and

(*b*) whether the Government of Andhra Pradesh will recommend to the Centre to start degree classes in Textile Technology in the proposed Central University as there are no facilities to study textiles at Degree level at present in the whole of Andhra Pradesh?

*Sri M. V. Krishna Rao* :—(*a*) Yes, Sir,

(*b*) Yes, Sir. The Government of India have since appointed an Officer on Special duty for starting preparatory and planning work in connection with the proposed University of Hyderabad. A formal recommendation for introducing a degree course in Textile Technology will be made by the State Government soon after the Officer on Special Duty arrives in Hyderabad and starts functioning.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి:- ఇంతకు ముందు ఈ క్వశ్చన్‌కి మంత్రి గారు సమాధానం చెప్పినప్పుడు పార్లమెంటులో బిల్లును ప్రతిపాదించారు. బిల్లు కాపీని సభ్యులకు అందచేస్తామని చెప్పియున్నారు. అందచేయలేదు. ఈ క్వశ్చన్ మరల ఇక్కడ రాకముందే అందచేసి వుంటే బాగుండేది. స్పెషల్ ఆఫీసరును ఎక్కడ నుంచో ఉత్తర దేశమునుంచి తీసుకువచ్చి చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎందుకు వేయించుకొనలేకపోయారు ? ఆ బిల్లులో ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకముగా ఏదీ కేటాయించలేదు. విద్యార్థుల సీట్లు విషయములో గాని, ఉద్యోగాల విషయములో కాని, ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి ప్రత్యేకమైన ప్రొవిజను అందులో ఏదీ లేదు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలను తృప్తి పరచడానికి ఈ కేంద్ర యూనివర్శిటీని ఇక్కడ పెడుతున్నారా ? లేక కొంత అయినా రిజర్వేషన్ వుంటాయా ?

శ్రీ యం వి. కృష్ణారావు:—ఇది సెంట్రల్ యూనివర్శిటీ అని గుర్తు పెట్టుకోవాలి. ఇక్కడ పెడుతున్నప్పటికి కేంద్ర ప్రభుత్వము భరిస్తున్న విషయము వుంది. సెంట్రల్ యూనివర్శిటీలు వున్న చోట స్థానికులకు ఎక్కువ అవకాశాలు కలుగుతున్నట్లు నురుల్ హసన్ గారు జవాబులో చెప్పారు. రిజర్వేషను పెట్టాలా లేదా అనే సమస్య అక్కర లేదు. స్థానికులకు ఎక్కువ లభిస్తున్నవి అని చెప్పడం జరిగింది. బిల్లులో వారు క్లియర్‌గా చెప్పడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— స్పెషల్ ఆఫీసరును ఆంధ్రప్రదేశ్ నుంచి ఎందుకు వేయించుకొనలేకపోయారు ? ఉత్తర దేశము నుంచి వచ్చిన ఆఫీసరు కాబట్టి ఉత్తర హిందుస్తాన్ వారికి అడ్మిషన్స్‌లోను, ఉద్యోగాలలోను ఎక్కువగా అవకాశము లభించే పరిస్థితి వుంది. ఆరు సూత్రాల పథకములో దీనిని పొందు పరిచారు.

రెండు ప్రాంతాల వారిని తృప్తి పరచటానికి, వున్న ఉద్రేకాలు తగ్గటానికి ఆంధ్రులకు, తెలంగాణావారికి ప్రత్యేకంగా ఒక ఎవార్డ్ ఇస్తున్నట్లుగా ఇది ఇచ్చారు. అన్ని రాష్ట్రాలకు సమానహక్కులు వున్నప్పుడు ఈ రాష్ట్రానికి వచ్చే ఉపయోగం ఏమిటి ?

శ్రీ జె. వెంగళరావు (ముఖ్యమంత్రి) :—కేంద్ర యూనివర్శిటి స్పెషల్ ఆఫీసర్‌గా ఆంధ్రకు చెందినవారిని వేస్తే చాలా బాధలు వున్నాయి, ఆంధ్రవారిని వేశారని, లేకపోతే తెలంగాణావారిని వేశారనీ ఈ బాధలు వస్తాయి.

9.40 a.m. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— తెలంగాణావారిని వేస్తే మేము బాగా తోషిస్తాము.

శ్రీ జె. వెంగళరావు :— కేంద్ర ప్రభుత్వం కన్సల్ట్ చేసినప్పుడు ఫస్టుటైమ్ ఔట్‌సైడర్ వస్తేనే బాగుంటుందని నేను ఒప్పుకున్న మాట వాస్తవమే, వచ్చే 5 సంవత్సరాలలో రికరింగ్, నాన్ రికరింగ్ 15 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్ట బోతున్నది. మెరిట్ వున్న స్టూడెంట్స్‌కు ఇక్కడ వారికి లాభం వుండవచ్చు. నూర్ హసన్ గారు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడుతూ సిక్స్‌పాయింట్ ఫార్ములా దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రదేశ్‌కు లాభం కలుగచేయాలి, ఎడ్మిషన్స్‌లో అక్కడ ఇబ్బంది కలుగుతున్నది కనుక దానిని తొలగించాలనే ఉద్దేశంతో ఇట్లా చేశామని చెప్పారు. మన రాష్ట్రానికి రిజర్వేషన్ కావాలి, అవకాశాలు వుండాలి అనేది ప్రభుత్వదృష్టిలో వుంది. యూనివర్శిటి గ్రాంట్స్ కమీషన్ సబ్‌కమిటి వచ్చినప్పుడు ఈ విషయం చెప్పడం జరిగింది. అవసరం అయితే ఎకడమిక్ కౌన్సిల్ రూల్సులో ఎంతవరకు మన రాష్ట్రానికి రిజర్వేషన్ ఇవ్వటానికి అవకాశం వుంటుందో గవర్న మెంటు జాగ్రత్తగా పరిశీలన చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రంగదాస్ :— సిక్స్‌పాయింట్ ఫార్ములా ఆరుబిడ్డలు, ఒక ముద్దు బిడ్డ కథ మాదిరి తేలింది. ఫార్ములా ఏమని వచ్చిందో కాని యూనివర్శిటీ ఐటమ్ వచ్చినప్పటినుండి ఏవో అవకతవకలు వస్తూనేవున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ లాభం కలుగుతుందనే విశ్వాసం లేదు, పైగా విద్యార్థులలో దీని గురించి అనవసరమైన అలజడి బయలుదేరింది. స్టేటు గవర్నమెంటుకు కనీసం 50 పర్సెంటు ఇస్తామనే హామీ కేంద్ర ప్రభుత్వం ఇవ్వడంలేదు. ఈ యూనివర్శిటి ఆంధ్రకు, తెలంగాణా ప్రాంతానికి ఉపయోగపడుతుందనే పద్ధతిలో ఒక పాయింటుగా సిక్స్ పాయింట్ ఫార్ములాలో పెట్టినప్పుడు, దానికి ఉపయోగాపడే రీతిగా లేకపోవచ్చు. మొత్తం దేశానికి సంబంధించిన ఆ కేంద్ర యూనివర్సిటిని మేము రిస్ట్రిక్ట్ చేయలేమని మంత్రిగారు వెల్లడించడం దురదృష్టకరమైన విషయం. సభ్యులందరి అదుర్దా గమనించి కనీసం 50 పర్సెంటు అయిన ఈ రాష్ట్రానికి కేటాయించేటట్లు చూస్తారా?

శ్రీ జె. వెంగళరావు:— ఈ విషయంలో రంగదాస్‌గారికి ఎంత అదుర్దా వున్నదో అంతకంటె ఎక్కువ ప్రభుత్వానికి వున్నది. సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం కేంద్రప్రభుత్వం చేసిన వాగ్దానం నెరవేరుస్తున్నది. చాలా సంతోషం. ఏది వచ్చినా కాదని ఎక్స్‌ప్లాయిట్ చేసేవారు వున్నారు. సిక్స్ పాయింట్ ఫార్ములా పనికిరాదనేవారున్నారు, ఇప్పటికి సెపరేట్ కావాలని ఉపన్యాసాలు చేప్పేవారున్నారు. లోకల్ కాండిడేట్‌ను వేస్తే విమర్శించే వారున్నారు. గవర్నమెంటుకు దీనిలో ఇంటరెస్ట్ వుంది. స్థానికులందరకూ ఎక్కువ అవకాశం ఇవ్వటానికి తప్పకుండా ప్రయత్నం చేస్తుంది.

**Sri A. Sriramulu:**— Sir, the Chief Minister is referring to the statement of Prof. Nurul Hassan. That statement is highly self-contradictory. He says that the University is going to be setup in Hyderabad under Six Point Formula with a view to provide additional educational opportunities for the Andhra residing in the State capital and the same person says that this University shall be opened for all the States in the country. I am unable to reconcile these two factors. That is why, Sir, our Education Minister has

promised to supply a copy of the Bill and also to explain the Bill to us the contents or the provisions of the Bill. Because an unfortunate development is likely to start and I feel it is highly unfortunate to localise the University. Unverisity should never be localised. It must be for the entire country. Even Osmania, Sri Venkateswara or any other University by a tragic development, we have localised our University and any attempt to further localise the central University will be totally wrong. But it is necessary that a copy of the Bill should be supplied to us and the two irreconcilable statements will have to be reconciled.

శ్రీ జె. వెంగళరావు:— లోకలైజు చేయకూడదు, బాగా విశాల దృక్పథంతో వుండాలని శ్రీరాములుగారు చెప్పారు. కేంద్రి యూనివర్సిటీ సౌత్‌లో మనకే దొరికింది. చాలా సంతోషం. మెరిట్ వున్న విద్యార్థులకు లాభం కలుగుతుంది కనుక విమర్శించడం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. శ్రీరాములు:—సిక్స్ పాయింట్ ఫార్ములా అని మభ్యపెట్టకుండా వున్నది వున్నట్లు చెప్పండి. Let us be very plain. This is to serve the local interest.

శ్రీ జె. వెంగళరావు:— వున్నది వున్నట్లుగా చెప్పటమే కాని సమయం బట్టి ట్విస్ట్ చేసి చెప్పడం, ఎక్స్‌ప్లాయిట్ చేయడం నాకు అలవాటు లేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— రంగదాసుగారు అడిగినదానికి ముఖ్యమంత్రిగారు కోపంగా సమాధానం చెప్పారు. సిక్స్‌పాయింట్ ఫార్ములా తెలంగాణాకు ఆంధ్రకు అనుకూలంగా లేదని నేనే కాలపెట్టాను. వారు నన్నే అనివుంటారు. సిండికేట్‌వారు రిజల్యూషన్ ప్రకారం 60 పర్సెంటు దొరకడంలేదని బ్లాక్ లెటర్సులో పేపరులో వచ్చినమాట అందరకూ తెలుసు. అటువంటికి ఛాన్సు ఇవ్వకుండా వుండాలని చెబుతున్నాము.

శ్రీ జె. వెంగళరావు:— ప్రిన్స్‌పల్ ప్రకారం అసంబ్లిలో అందరకూ కనబడటానికి కాలపెట్టినా సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం ఎప్పాయింట్ చేసిన రీజనల్ కమిటి మెంబర్ గా ఈశ్వరీబాయ్‌గారు యాక్సెప్ట్ చేశారు, పనిచేస్తున్నారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—సిక్స్ పాయింట్ ఫార్ములాను అంగీకరించినప్పుడు ప్రజలకు మనం స్పెసిఫిక్‌గా చెప్పింది ఏమిటంటే జంట నగరాలలోని ఆంధ్రులకు ఇన్‌స్టిట్యూట్స్‌లో సీట్స్ రావడం లేదు కనుక ఇక్కడ ప్రత్యేకంగా సెంట్రల్ యూనివర్శిటీ పెడుతున్నాము, ఇప్పుడు యాంపుల్‌గా అవకాశాలు పిల్లలకు వుంటాయి అని చెప్పి నమ్మించడం జరిగింది. యూనివర్శిటీ వచ్చిన తరువాత ఇది సెంట్రల్ యూనివర్శిటీ, నేషనల్ యూనివర్శిటి, దీనికి రీజియన్ బేసిస్ లేదు. కేవలం లోకల్ పీపుల్‌కు కాదు, ఔట్‌సైడ్ టాలెంట్స్‌కు అవకాశాలు వుంటాయని చెబుతున్నారు. అటువంటప్పుడు మనం చేసిన వాగ్దానం ఏమైనట్లు ? అప్పుడు చెప్పిందేమిటి, ఇప్పుడు జరుగుతున్నదేమిటి ? ఆంధ్రులకు మీరు

ఇవ్వదలచుకొన్న పర్సంటేజ్ ఎంతో చెప్పండి? అది స్పెసిఫిక్‌గా చెప్పకపోతే మనం ప్రజలను మభ్య పరచినట్లు అవుతుంది. దాగుడుమూతలు ఆడటం కంటె ఫాక్ట్సు చెప్పడం మంచిది.

శ్రీ జె. వెంగళరావు :— జంటనగరాలలో ఆంధ్ర, తెలంగాణా అనే సమస్య లేదు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్ వచ్చిన తరువాత ఎడ్మిషన్సులో ఆంధ్ర, తెలంగాణా అనే సమస్య లేదు. దానిలో పెట్టిన కండిషన్సు ప్రకారం అంతా సమానమవుతారు. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన వారికి ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని నావాదన కూడావుంది. ఎంతవరకు వీలు అయితే అంతవరకు ప్రయత్నిస్తాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—మొట్టమొదటే ఇంత అని నిర్ణయించుకోవాలి. లేకపోతే తరువాత మన వాదన ఎవరు వింటారు ?

శ్రీ జె. వెంగళరావు :—కేంద్ర యూనివర్శిటీ యాక్టు పార్లమెంటులో పాస్ చేసే దానిలో ఇది నిర్దేశించటానికి వీలులేదు. ఆ ప్రయత్నాలు వేరేజరగాలి.

శ్రీ ఎం. ఓంకార్ :—ఆంధ్ర, తెలంగాణా అని ఇంకా మనం మాట్లాడటం మన దురదృష్టమా ? ఆంధ్ర, తెలుగు, తెలంగాణా అనేది తెలుగు నిఘంటువులో వున్నదా ? పిల్లి, మార్జాలము, జలము నీరు, బట్ట వస్త్రము మాదిరిగా పర్యాయ పదం తప్ప ఆంధ్ర తెలంగాణా తెలుగు అని వేరుగా వున్నవా ? దీనిపై అధ్యక్షా తమరు రూలింగు ఇవ్వాలి. ఆంధ్ర తెలంగాణా అనే పదాలు వాడకూడదు అని తమరు రూలింగు ఇచ్చి తెలుగుజాతికి అధోగతి లేకుండా చూడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు:—ఓంకార్‌గారికి తమద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నాను. వారు బాగా చెప్పారు. నేను గౌరవ సభ్యులకు మనవిచేసేది యీ ఇస్యూపై ఎక్కువ డిస్కస్ చేయకుండా వుంటే బాగుంటుంది. మనం చేసే ప్రయత్నాలకు ఇబ్బంది కలుగుతుంది దయచేసి సభ్యులు కోపరేట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఓంకార్‌గారు చెప్పింది వారి ప్రక్కన ఉండే గౌరవ సభ్యురాలికి ప్రబోధం చేయమనండి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, పార్లమెంటులో కూడా యీ యిస్యూ 9-50 a.m.
ఆంధ్ర తెలంగాణ అని అనవసరంగా రేజ్ కాకూడదనే అభిప్రాయం మనకు వుండాలి ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు—అసలు తెలంగాణాకు రిజర్వేషన్ ఎట్లా అనే ప్రశ్న వచ్చింది పార్లమెంటులో, యిక ఆంధ్ర అని లేచింది. మనకు యూనివర్శిటీ కావాలి, వరంగల్ అంటే మరొకరు గుంటూరు యింకొకరు యింకొకటి అనడం పరిపాటి అయిపోయింది. సెంట్రల్ యూనివర్శిటీ 15 కోట్లతో వచ్చింది. ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్ కావాలి. అన్ని విధాల మంచిదే. సెంట్రల్ యూనివర్శిటీకి స్టేటు ఎలోకేషన్ అనే ప్రిన్సిపల్ మాత్రం దేశము మొత్తము మీద అపకారం జరుగుతుంది. ఎక్కడ సెంట్రల్ యూనివర్శిటీ

వున్నా లోకల్ పీపుల్‌కు ప్రయారిటి అనేది అన్ని చోట్ల జరుగుతుంది. యిక్కడ జరుగుతుంది. ప్రభుత్వం ఒకటి దృష్టిలో పెట్టుకోవాలి. రేపు ఎకాడమిక్ కౌన్సిల్‌లో సీట్సు ఎలోకేషన్ విషయం వుంది. స్టాఫింగ్ పేటర్న్, స్టాఫ్ రిక్రూట్‌మెంటు విషయములో ప్రభుత్వం పర్స్యూ చేసి ఎకాడమిక్ కౌన్సిల్‌లో మన వాయస్ వుండే పద్ధతులలో వచ్చినటువంటి స్పెషల్ ఆఫీసరుతో మాట్లాడి ఆ విధంగా మన యింటరెస్ట్‌ను కాపాడేట్లు ప్రభుత్వం చేయాలి.

శ్రీ జె. వెంగళరావు :- తప్పకుండా చేస్తాము. మేము కూడా ఆ ఆలోచనతోనే వున్నాం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :-అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, కమిటీలో కాలు పెట్టేసింది గాని రీజినల్ కమిటీలో వుంది అన్నారు. నా వుద్దేశం ఏమంటే, తెలంగాణ డెవలప్‌మెంటు గురించి కమిటీ వుంది. తెలంగాణ డెవలప్‌మెంటు గురించి నేను పోరాడుతున్నాను. దేర్‌ఫోర్ ఐ యామ్ యిన్ దట్ కమిటీ.

## MESSAGES FROM THE COUNCIL

Mr. Speaker:—I have received the following Messages from the Hon'ble Chairman, Legislative Council :

1. "In accordance with Rule 150 of the Rules of procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith the Ahdhra Pradesh Contingency Fund (Amendment) Bill, 1974, which was passed by the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 30th July, 1974, and transmitted to the Legislative Council for its recommendations, duly signed by me and state that this House has no recommendation to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bill."

2. "In accordance with Rule 150 of the Rules of procedure & Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith the Andhra Pradesh Appropriation (No.5), Bill, 1974, which was passed by the Andhra Pradesh Legislative Assembly at its meeting held on 1st August, 1974, and transmitted to the Legislative Council for its recommendations, duly signed by me and state that this House has no recommendation to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bill."

3. "In accordance with Rule 150 of the Rules of procedure and Conduct of Busiaess in the Andhra Pradesh Legislative Council, I return herewith the Andhra Pradesh Appropriation (No.6) Bill, 1974, which was passed by the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 1st August, 1974, and transmitted to the Legislative Council for its recommendations, duly signed by me and state that this House has no recommendation to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bills."

4. "In accordance with Rule 150 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Lagislative Council, I transmit a copy of the Registration (Andhra Pradesh) Amendment Bill, 1974, as passed and agreed to by the Lagislative Council on 8th August, 1974, without any amendment and signed by me."

5. "In accordance with Ru'e 150 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Lagislative Council, I return herewith the Andhra pradesh (Andhra Area) Irrigation Works (Levy of Compulsory Water Cess) Amendment Bill, 1974 (L.A. Bill No. 42 of 1974) which was passed by the Andhra Pradesh Lagislative Assembly at its sitting held on 6th August, 1974, and transmitted to the Lagislative Council for its recommendations, duly signed by me and state that this House has no recommendations to make to the Andhra Pradesh Lagislative Assembly in regard to the said Bill."

6. "In accordance with Rule 150 of the Rules of Procedure and Conduct of Business in the Andhra pradesh Lag'slative Council, I transmit a copy of the Andhra Pradesh Lagislative Council, (National, Festival and other hol'days) Bill, 1974 (L. A. Bill No.23 of 1974), as passed and agreed to by the Lagislative Council on 9th August, 1974, without any amendment and signed by me."

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు 15 ఆగస్టు నాడు 6-30 గంటలకు ఫంక్షన్ పెట్టారు. హాస్టల్స్‌లో వుండే లెజిస్లేటర్సు కొరకు బస్సులు ఎరేంజ్ చేశారు. ఈ పార్టీ వారికి మాత్రమేనా ? దూరముగా వున్న వారికి ఏమి ఎరేంజ్‌మెంటు చేస్తున్నారు ? వారు రావాలా లేదా ?

శ్రీ జె. వెంగళరావు :—మీరు బస్సు ఎక్కరు గదా, కార్లు ఎక్కేవారికి బస్సులు ఎందుకు ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—కారుకు పెట్రోలు వద్దా ?

శ్రీ జె. వెంగళరావు :—మీరు కారు ఎక్కుతారు గాని బస్ ఎక్కరు గదా.

మిస్టర్ స్పీకర్ :—బస్ ఎక్కే మాట అయితే చెప్పండి బస్ పంపిస్తామనే అభిప్రాయముతో అంటున్నారు వారు......

శ్రీ జె. వెంగళరావు :—మీరు బస్ ఎక్కుతామంటే చొక్కారావుగారికి చెప్పి ఒక బస్ మీ యింటికి పంపిస్తాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— హాస్టల్‌లో అడిగితే కూడా మాకు ఎకామొడేషన్ యివ్వలేదు. బయట వుంటున్నాము.

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు :— గతములో యిండిపెండెంట్ డే పరేడ్‌కు లెజిస్లేటర్సును యిన్‌వైట్ చేయడం జరిగింది. కాని సరైన

ప్రోటోకోల్ లేక యిబ్బందులు పడవలసి వచ్చింది గొడవలు జరిగినవి. అలా జరుగకుండా జి. ఎ. డి. కి చెప్పి మెంబర్సుకు సరైన ఎకామొడేషన్ చూపించడం మంచిది. జి. ఎ. డి కి స్ట్రిక్ట్ యినస్ట్రక్షన్సు యివ్వడం మంచిది.

శ్రీ జె. వెంగళరావు :— తప్పకుండా చేస్తారు. ఎవరికి యిబ్బంది లేకుండా ఎం. ఎల్. ఏస్‌కు ఎం. ఎల్. సీస్‌కు వేరే కౌంటరు పెట్టుమని చెప్పడం జరిగింది.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఫ్యామిలీస్ సంగతి.

శ్రీ వెంగళరావు :—ఇద్దరు మెంబర్సు వరకు వుంది. ఆ యిబ్బంది లేదు. నేను ఎరేంజ్ చేయుమని చెప్పాను.

## MATTERS UNDER RULE 341

### re: Arrests of Communist (Marxist) Group Workers in Khammam District.

* శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, నిన్న యిచ్చినటువంటి 341 ఖమ్మం జిల్లాకు సంబంధించినటువంటిది. ఖమ్మం జిల్లాకు సుమారు 54 మందికి పైగా మార్కిస్టు నాయకులను కార్యకర్తలను అరెస్ట్ చేశారు. అందులో జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు అయినటువంటి చిత్రాపురి లక్ష్మీనరసయ్య, మంచికంటి రామకృష్ణాలోవుగారిలాంటి వారు వున్నారు. 60 ఏండ్ల వయస్సు వచ్చినటువంటి పెద్దలు అందులో వున్నారు. ఈనాడు అరెస్ట్ చేసిన పద్ధతి చూస్తే 1962 లో 64 లో దేశ రక్షణ నిబంధనల క్రింద ఆనాడు మార్కిస్టు నాయకులను అరెస్ట్ చేయడానికి ఏ పద్ధతులు అయితే చేశారో, అకస్మికంగా వెళ్లడం, ఎక్కడివారిని అక్కడే అరెస్ట్ చేయడం జరిగిందో, అదే విధంగా జరిగింది. ఏదైనా సంఘటన జరిగిన సందర్భములో జరిగిందా అంటే ఏ సంఘటన లేదు. అకస్మికంగా ఎక్కడివారిని అక్కడనే గ్రామాలలో వుంటే వుంటే గ్రామాలలో పట్టణాలలో వుంటే పట్టణాలలో, హోటల్స్‌లో ఎక్కడ వున్నవారిని అక్కడనే పట్టుకున్నారు. అంటే ఒక ప్లాను ప్రకారముగా చేసినటు వంటి అరెస్ట్. పైగా వారిని సి.ఆర్.పి. 151 క్రింద అరెస్ట్ చేశారు. మామూలుగా బెలబుల్ సెక్షన్ అక్కడికక్కడే ఎస్.ఐ. యివ్వవచ్చు. కాని వారిని వరంగల్ సెంట్రల్ జైలుకు పంపించారు. బెలు యివ్వకుండా అక్కడికి పంపిసే అక్కడ నేరాలు చేసిన మామూలు కైదీలుగా థర్డ్ క్లాసులో వుంచి చూస్తున్నారుతప్ప రాజకీయ కైదీలుగా చూడడం లేదు ఈ అరెస్ట్‌కు రెండు కారణాలు అగుపడుతున్నవి లోకల్ అధికారులు బహిరంగంగా చెబుతున్న విషయము ఏమంటే ఎగెవుల సమస్య మీద మాజిల్లా కలక్టరు వేసినటువంటి ఉత్తర్వును అసెంబ్లీకి మీ మార్కిస్టు పార్టీ వారికి పంపిగదా చాలెంజ్ చేయించింది. అయితే మీరు ఎంతకాలము పోడుగైతాను అని ఒక వైపున వినబడుతుంది, మరొవైపున ఏమి ప్రకటిస్తున్నారంటే. లేదు లేదు, ఆహార ఆంధోళన

చేయబోతున్నామని అరెస్ట్ చేశామంటున్నారు. ఆహార ఆందోళన కేవలము ఖమ్మం జిల్లాలోనే గాదు, మా రాష్ట్ర కమిటీయొక్క తీర్మానం రాష్ట్రమంతా చేయవలసిందని. పైగా అందులోవున్నదేమంటే, ధరలు తగ్గించాలి, రూపాయకు కేజీ. బియ్యం అమ్మించాలి, చౌక డిపోలు తెరపించాలి, గ్రామాలలో అవసరము అయితే భూస్వాముల వద్దనుండి బజారు ధరకన్నా కొంత తక్కువకు కొని మిల్లు ఆడించి అక్కడికక్కడే అమ్మించాలని. ఈ రకంగా కష్టజీవుల సౌకర్యం చేసిందే తప్ప ఏ గోడౌన్స్ పగలగొట్టుమని యింకేదో చేయమని చెప్పిన కార్యక్రమం కాదు. ఇది రాష్ట్రమంతటికి సంబంధించింది. ఒక్క ఖమ్మం జిల్లాలోనే అరెస్ట్ చేయడం జరిగింది. పికెటింగ్ జరుగుతుంటే అరెస్ట్ చేశారా? నిషేధాజ్ఞలను ధిక్కరించితే అరెస్ట్ చేశారా? అదేమి లేదు. ఇది వారసత్వపు హక్కులను హరించే విధంగా వుంది. ఇది రాజకీయ కుట్రతో చేసిన చర్యగా వుంది. జిల్లా అధికారుల బాధ్యతా? రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతా? చెప్పవలసి వుంటుంది. ఈ సందర్భంలో కొన్ని అనుమానాలు, యిదేదో ఐసోలేటెడ్ యిస్యూగా చూడడానికి లేదు, ఇదివరకు జరిగినటువంటి సంఘటనలు వున్నవి. ప్రతి నిత్యం టార్గెటు పెట్టుకొని చేస్తున్నారు. రైల్వే సమ్మె సమయంలో ఏ జిల్లాలో లేనంత పెద్ద సంఖ్యలో అక్కడ చేయడం జరిగింది, మరి ఎవరి మెప్పు పొందడానికి ఎవరికోసం యిదంతా చేస్తున్నారో, ముఖ్యమంత్రిగారు దీని మీద నిష్పక్షపాతంగా స్టేటుమెంటు యిచ్చి మరి తక్షణమే వారిని బేషరతుగా విడుదల చేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబాలి:—అధ్యక్షా, ఓంకారుగారు చెప్పినట్లుగా యీ అరస్టులు రాష్ట్రం అంతా లేకుండా ఒక ఖమ్మం జిల్లాలోనే ఎంతో మందిని అరస్టు చేశారు. ఇది సమర్థనీయం కాదు. అనేక ఆందోళనలు జరుగుతున్నాయి. మార్క్సిస్టుపార్టి విధానాలతో మేము అంతగా ఏకీభవించకపోయినా అది కేవలం రాజకీయాలవలన ఉన్న అభిప్రాయభేధాలు మాత్రమే. ఆందోళన చేస్తున్నవారిని యీ రకంగా అణచడం యీ రకంగా అణస్తున్నారనే పేరు ప్రభుత్వముకు ఉండడం మంచిది కాదు. మార్క్సిస్టుపార్టి మొత్తం కంట్రిలో ఉంది, అనేక రాష్ట్రాలలో ఉంది. ఒక ఖమ్మం జిల్లాలోనే యీ రకంగా అరస్టులు చేయడం సమర్థనీయం కాదు. 1964 లో మేము మార్క్సిస్టుపార్టిలో ఉన్నప్పుడు ఒకసారి 600-700 మందిని అరస్టు చేశారు వారిని ఒక చోటకు తెచ్చారు. ఇది సెక్షను 158 క్రింద చేస్తూనే ఉంటారు. దొడ్డికి పోతున్నవారిని దొడ్డిదగ్గర అరస్టు చేశారు. ఏదయినా రాష్ట్రంలో అర్జన్సి ఉంటె అందులో వారు ప్రధాన పాత్ర వహిస్తుంటె వారిని ఎక్కడున్న వారిని అక్కడ గట్టుదగ్గర ఉంటె గట్టుదగ్గర, చెట్టుదగ్గర ఉంటె చెట్టుదగ్గర స్నానం చేస్తున్నవారిని స్నానాల గదిలోనూ, దొడ్డికి పోతున్న వారిని దొడ్డిదగ్గర అరస్టు చేయడం ఏ విధంగానూ సమర్థనీయం కాదు. గత సంవత్సరం డి-హూర్డింగ్ కార్యక్రమాలలో సుపర్ బజారు లూటి చేశారు ఇది చేశారు అది చేశారు అంటె స్పెసిఫిక్‌గా ఏదయినా జరిగితె చేయవచ్చు ప్రభుత్వముకు ఆ అధికారం ఉంది కాని ప్రివెంటివ్ మెజర్సు క్రింద ఇంతమందిని ఇందులో 10.00 a.m.

ప్రొఫెషనల్ కాడర్ వారు ఆరాటం చేసే వారున్నారు లోకల్‌గా విలేజెస్‌లో ప్రాతినిధ్యం ఉన్న వారిని ఇలాగ అరెస్టు చేయడం మంచిది కాదు. 15 రోజులు ఉంచి వదలివేస్తాము అనే ఆలోచన మంచిది కాదు. వారినందరనూ అన్‌కండిషనలుగా వదిలి పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :- అధ్యక్షా, ఈ శాసనసభ పౌర హక్కులను కాపాడే శక్తిగలదిగా ఉండకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకు అపఖ్యాతి కలుగుతుంది. ప్రభుత్వంతో విభేదించవచ్చు ఆందోళనలు చేయవచ్చు అంత మాత్రాన ప్రభుత్వం వారు పోలీసు శాఖవారు [illegible] చూచి వ్యవహరించడం మంచిది కాదు. ఇంతకుముందు బ్రిటిషువారి కాలంలో ఇలా జరిగితే వారు పోయారు. ఇప్పుడు కాంగ్రెసు కూడా చేస్తూంది. అది కూడా చాలా అయోమయ పరిస్థితిలో పడింది. అందుచేత ప్రజలు మమ్ములను ఇక్కడకు పంపించారు. ఇక్కడ జరిగే అక్రమాలు ఎదుర్కోమని ప్రజలు మమ్ములను పంపించారు శాసనసభలో అందరకూ బాధ్యత ఉంది. ప్రభుత్వం ఇటువంటి అక్రమాలు, అరస్టులు పోలీసు వారి రిపోర్టు పయిన చేయవచ్చు. ప్రభుత్వంముందుగా ఈ హవుస్‌ను విశ్వసించి ఇక్కడ న్యాయం ఏమిటో, అన్యాయం ఏమిటో తెలియచేయాలి. వారిని అందరనూ వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను.

*Sri J. Vengal Rao* :—Sir, the C.P.M. has decided to organise dehoarding campaign of foodgrains and other essential commodities in all the important towns from 12th to 14th August 1974 by taking up processions and orgainising picketing at grain shop and other food griains godowns. Taking the political advantage of the economic conditions, lootings were organised by the Tamilanadu in which foodgrains shops were looted by women and other party volunteers. Similarly the party planned to orgainse in Khammam District, in particular Khammam town. In order to forestalle the mischief and to maintain law and order, the District Superintendent of police, Khammam promulgated an order prohibiting the demonstrations in the town and at other taluks in the district also. Similarly arrangements were made in order to ensure that the situation is kept under control, the S. P., Khammam under Section 151 Cr. P. C., some active C.P.M. members, to ensure that there was no violence during the observance of the dehoarding campaing, were arrested in Khammam and 12 in Madhir making total of 21. It is not true to say that 54 were arrested as alleged but to arrest the political developments in the State and of no political vengeance as alleged. The arrests were timely made to maintain law and order in view of the programme of dehoarding compaign from the 12th August to 14th August 1974.

Sri A. Sri Ramulu :—The Government have stated that arrests were made under 151 Cr. P.C. Why should these people be treated as criminals. After all, it is a sort of preventive custody. Section

Cr. P. C. is a preventive measure. When you are apphrending danger to law and order then you can resort to 151 Cr. P. C. Why should these people be treated as criminals and put in the Central Jail that is one point which the Chief Minister has to answer. Wherther dehoarding is a crime. After all it is the duty of the Government.

శ్రీ ఎ. శ్రీరాములు :—ప్రభుత్వం యీ అరస్టులు 151 సెక్షను క్రింద చేశారన్నారు.

*శ్రీ యం. ఓంకార్ :—ఇక్కడ కొంచెం తేడా ఉంది. వారు నిన్న చెప్పిన దానికి దీనికి తేడా ఉంది.

శ్రీ జె. వెంగళరావు :—నేను ఎప్పుడు చెప్పాను ?

*శ్రీ యం. ఓంకార్ :—రిఫరెన్సు అవసరం లేదు. ఎవరితో మాట్లాడారో ఒక విషయం ఏమంటె అధికారులు ఆహార ఆందోళన కారణంగా అరస్టు చేశామని చెపితె మీరు నమ్మి ఇక్కడ చెబుతున్నారు. ఎవరయినా కుక్కను చంపితె పిచ్చి లేచిందనే రీతిగా ఉంది మీ వ్యవహారము. మా పార్టీ తీర్మానం బ్లాక్ అండ్ వైట్‌గా వ్రాతపూర్వకంగా ఉంది ఒకటి రెండు వాక్యాలు చదువుతాను. ఎక్కడయినా ధాన్యాగారాలు, షాపులు, గోడౌనులు బ్రద్దలుకొట్టి తెమ్మని అన లేదు. ఇందులో ఉన్న విషయం ఏమంటె పల్లెపట్టున గ్రామగ్రామాలలో డిపోలు పెట్టి కె. జి. బియ్యం రూపాయకు అమ్మాలని, ఇతర జీవితావసర వస్తువులు కంట్రోలు ధరకు అమ్మాలని ఆందోళన కొనసాగాలి, రానున్న పనులులేని గడ్డు దినములలో గ్రామాలలోని పేదలకు వ్యవసాయ కార్మికులను ఆదుకోవడానికి భూస్వాములనుంచి ధాన్య సహాయమును సేకరించాలి ఇది ప్రజా సమీకరణ ఆందోళనద్వారానే సాధ్యమవుతుంది. ఇదే విధంగా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఒకవయిపు ఖండిస్తూ మరొక వయిపు గత సంవత్సరం గన్నవరంలో పార్టీ అనుస రించిన పద్ధతిని ధనిక రైతులనుంచి, భూస్వాములనుంచి గిట్టుబాటు ధరకు ధాన్యం కొని రూపాయకు కిలో బియ్యం అమ్మే డిపోలను అనేకచోట్ల తెరవడానికి మా పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల కార్యకర్తలు కృషిచేయాలని ప్రదేశ్ కమిటి కోరుతున్నది. రూపాయికి కిలో బియ్యం చొప్పున అమ్మే డిపోలను అనేక చోట్ల తెరిచేలాగ మా పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల కార్యకర్తలు కృషి 10-10 a.m. చేయాలని ప్రదేశ్ కమిటీ కోరుతున్నది. ఈ విధమైన కార్యకలాపాలను, పార్టీ లోని ప్రజలందరినీ కలుపుకొని వచ్చే విధంగాను, వామపక్ష పార్టీలతోను, ప్రజా స్వామిక శక్తులతోను వ్యవహరించేట్లు చూడాలని ప్రదేశ్ కమిటీ భావిస్తున్నది. ఐక్య ఆందోళన కార్యక్రమాలద్వారా కాంగ్రెసు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధా నాలను ప్రతిఘటించాలి.........

Mr. Speaker :—You cannot read such lengthy statements.

శ్రీ జె. వెంగళరావు :—ఇప్పుడు ఆయన ఒక వాక్యం చదవడం చాలా మంచిది అయింది. గన్నవరంలో మాదిరిగా రైతుల దగ్గర దోపిడిచేసి బియ్యం అమ్మించామని చెప్పారు.

*శ్రీ ఎమ్. ఓంకార్ :—అక్కడ రూపాయి చొప్పున అమ్మించడానికి ప్రయత్నం చేసారు. దోపిడి ఏమీ చేయలేదు. ప్రజాతంత్ర పద్ధతులలో ఆందోళన జరపవలసినటువంటి రాజకీయ సమస్యగా తయారైనది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారి స్వంత జిల్లాలో పౌరసత్వాలకు, రాజకీయ కార్యకలాపాలకు ఈ గతి పట్టిందంటే రాష్ట్రంలో ఇక ఏమి అవుతుంది. ఇది పోలీసు రాజ్యాన్ని మరిపించేటటువంటి చర్యలో ఇంకొక ముందడుగు అవుతుంది తప్ప ఇంకొకటి కాదు. ఈ దృష్ట్యా వారిని బేషరతుగా విడుదల చేయాలి. ఇది ప్రజాతంత్ర బద్ధమైన ఆందోళన. పేదల జీవితానికి సంబంధించినటువంటిది. ఇటువంటి ప్రజా వ్యతిరేక వైఖరి, భూస్వామ్య వర్గ వైఖరి, పోలీసుల నిర్బంధ వైఖరి తీసుకోకూడదని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, ప్రశాంత వాతావరణంలో అరెస్టు చేసారు. ఇప్పుడు ప్రశాంత వాతావరణం ఉందని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. కాబట్టి వారిని విడుదల చేస్తే పేచీ వదలిపోతుంది. ముఖ్యమంత్రిగారు దానికి సిద్ధపడతారా ?

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :—అధ్యక్ష డీ హోర్డింగు కార్యక్రమం నేరం కాదు.

శ్రీ జె. వెంగళరావు :—నేరం కాదని మీ లా లో ఉందా ?

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :—ఈనాడు కాంగ్రెసువారు భారత దేశ వ్యాప్తంగా పరిపాలిస్తున్నారు. కాంగ్రెసు పార్టీ తీసుకున్నటువంటి నిర్ణయాలు ఉన్నాయి. డి హోర్డింగు కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా అనేక రాష్ట్రాలకు ఆదేశాలు వారు ఇచ్చారు.

శ్రీ జె. వెంగళరావు :—కాంగ్రెసు అధిష్టానవర్గం చెప్పినట్లు మీరు చేస్తే మీ జోలికే రాము.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :—మద్రాసులో ఎక్కడో చేసారని అంటున్నారు. మద్రాసులో చేసినా ఎక్కడ చేసినా మీరు చర్య తీసుకొనడానికి సబబుగా ఉంటుందేమోకాని దానికన్నా ముందే ఈ రకమైనటువంటి బేలబుల్ సెక్షను పెట్టి సెంట్రల్ జైలులో పెట్టడం న్యాయం కాదు. పోలీసువారు ఇచ్చినటువంటి కట్టు కథల మీద ఆధారపడటం సరైన విధానం కాదు.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, ఇప్పుడు రజబలిగారు ఇంకా కొంతమంది సభ్యులు దీనిని గురించి చెప్పారు. శ్రీరాములుగారు మాట్లాడుతూ డీహోర్డింగు చేయడం అసలు క్రైమ్ కాదని అన్నారు. రజాబలి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానవర్గం హోర్డింగు చేయవద్దని ప్రచారం చేస్తూఉంటే మీరు ఏమి చేస్తున్నారని అంటున్నారు. లా ను మీరే చేతులలోనికి తీసుకొనడానికి వీలులేదు. మీరే పోయి స్వయంగా కొట్టులు పగలకొట్టి తీసుకొనడం న్యాయం కాదు. మీరు పోయి ప్రచారం చేయండి. డీ హోర్డింగు ఎక్కడ ఉంచో చెప్పండి. కేకలు వేయండి,

నినాదాలు చేయండి. మీ అంతట మీరే కొట్టు పగలకొట్టి క్రైమ్ లేదని అనుకుంటే పొరపాటు. I am not going to allow such things in the State. రజాబలి గారికి ఆ పాయింటు తెలిసి కూడా మెన్షన్ చేయలేదు. అది నాకు విచారం. సివిల్ లిబర్టీసును క్రష్ చేయాలని కాని, జైలులో పెట్టాలని కాని మాకేమీ లేదు. అటువంటిది ఎప్పుడూ జరగదు. గత సంవత్సరం సి. పి. ఐ. వాళ్ళు డీ హోర్డింగు కాంపైన్ చేస్తే 100 కేసులు విత్‌డ్రా చేసాము. మీరు 28వ తేదీన చేయబోతున్నారు. అట్లాగే చేయబోండి. 151 వ సెక్షను ప్రివెంటివు మెజరు మాత్రమే. 4 రోజులు జైలులో పెట్టి వదలి పెడతారు. ఓంకార్ వ్యక్తిగతంగా మాట్లాడితే మంచివాడు. పార్టీ తీర్మానం చదివితే బాధ వస్తుంది.

శ్రీ ఎమ్. ఓంకార్ :—నేను పార్టీ సభ్యుడను.

శ్రీ జె. వెంగళరావు :—ఆ పేపరులో ఒక వాక్యము చదివాడు. అది మచ్చుతునక. గన్నవరంలో మాదిరిగా రైతుల దగ్గర బలవంతంగా లా ను చేతులోకి తీసుకొని రైతుల తల పగలకొట్టి ధాన్యం సేకరించి రూపాయికి కిలో బియ్యం అమ్మే అధికారం ఎవరు ఇచ్చారు? ఎక్కడనుంచి వచ్చింది? అట్లాంటి సంఘటనలు జరుగకుండా ప్రివెంటివ్‌గా అరెస్టు చేసారు.

*శ్రీ ఎమ్. ఓంకార్ :—రూపాయికి కిలో బియ్యం అమ్మించే అధికారం వారికి ఎవరు ఇచ్చారని అంటున్నారు. 1-60 పైసలకు అమ్మేది రెండు రూపాయలకు అమ్మించే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? ఈ రకమైనటువంటి వైఖరి పోలీసు చర్య అవుతుందని మనవి చేస్తున్నాను.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : Delay in providing jobs for the Civil Assistant Surgeons who have completed their Post Graduate Courses.

శ్రీ ఎస్. సి. సుబ్బారెడ్డి :—అధ్యక్షా, ఆంధ్రప్రాంతంనుంచి దాదాపు 15, 16 మంది సివిల్ అసిస్టెంటు సర్జన్సు పోస్టు గ్రాడ్యుయేటు కోర్సుకు స్టడీ లీవు పెట్టి వెళ్ళారు. వీరి కోర్సు జూన్ 10 వ తేదీకి అయిపోయింది. ఆ కోర్సు ఇంకొక నెలకు పూర్తి అవుతుందనగా డి. ఎమ్. ఎస్. గారికి ఒక అప్లికేషను పెట్టుకున్నారు. మా కోర్సు జూన్ 10 వ తేదీకి అయిపోతుందని. మాకు పోస్టింగ్సు ఇవ్వాలని. అయినా జూలై 28, 29 వరకు వారికి పోస్టింగ్సు ఇవ్వలేదు. మేము కాలింగు అటెన్షను మోషను ఇచ్చిన తరువాత పోస్టింగ్సు ఇచ్చారు. వారికి దాదాపు ఒక నెల 20 రోజులు సర్వీసు బ్రేక్ వచ్చింది. ఈ పిరియడుకు వారికి జీతం కట్టి ఇస్తారా? ఈ పిరియడును సర్వీసు క్రింద ట్రీట్ చేస్తారా—ఈ విషయంలో మంత్రి గారిని స్టేట్‌మెంటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ సి. నారాయణరెడ్డి (కదిరి) :—అధ్యక్షా, కర్నూలు మెడికల్ కాలేజి నుంచి కొంతమంది సివిల్ అసిస్టెంటు సర్జన్సు పోస్టు గ్రాడ్యుయేటు కోర్సుకు స్టడీ

లీవుతో వెళ్లారు. అలాగే ఉస్మానియా యూనివర్శిటీనుంచి కొంతమంది అదే కోర్సుకు వెళ్ళారు. వారికి జూలైలో ఎగ్జామినేషన్సు జరిగాయి. ఆంధ్ర ప్రాంతం వారికి జూన్‌లో ఎగ్జామినేషన్సు జరిగాయి. ఉస్మానియా యూనివర్శిటీ నుంచి వెళ్ళిన వారికి ఏప్రిల్‌లో పోస్టింగ్సు అడిగితే మే నెలలోనే ఇచ్చివేశారు. కర్నూలు మెడికల్ కాలేజీనుంచి వెళ్ళినవారు మే నెలలో అప్లయ్ చేస్తే మీ ఎగ్జామినేషన్సు అయిన తరువాత మీ పోస్టింగ్సు కన్సిడర్ చేయబడతాయి - అంతవరకు మీకు పోస్టింగ్సు ఇచ్చేదానికి వీలులేదని చెప్పారు. తరువాత జూన్‌లో మంత్రి గారికి రిప్రజెంటేషన్సు ఇచ్చుకున్నారు. అయినా జూలై అఖరువరకు పోస్టింగ్సు ఇవ్వలేదు. ఇక్కడివారికి 2 నెలల ముందు పోస్టింగ్సు ఇవ్వడం జరిగింది. మేము కాల్ అటెన్షన్ మోషను మేము ఇక్కడ మూవ్ చేసిన తరువాత జూలై
10-20 a.m. ఆఖరులో వారికి పోస్టింగ్సు ఇవ్వడం జరిగింది. ఇది వారికి, వీరికి మధ్య చాలా వ్యత్యాసం చూపించారు. వారికి మాత్రం ఫేవర్ జరుగుతున్నది, మాకు ఫేవర్ జరగటంలేదు, మాకు సక్రమంగా న్యాయం జరగటంలేదు అనే భావం డాక్టర్సులో ఏర్పడుతున్నది. అట్లా ఎవరు చేశారో, ఆ అధికారులకు సక్రమంగా ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చి ఇట్లాంటివి ముందు జరగకుండా చూడాలని కోరుతున్నాను.

*Sri K. Rajamallu :—Sir, According to the Fundamental Rules a gazetted Government servant returning from leave must report his return to duty to the competent authority *sufficiently in advance* and await orders . He must, if necessary also submit to such delay as may be required in the interest of public service.

2. The Honourable Members have not indicated any specific instances where delay occurred in giving posting orders to Civil Assistant Surgeons on return from study leave. The position has however, been verified . In June 1974, the Principals of Kurnool Mediclal College and Andhra Medical College had reported to the Director of Medical Services the names of certain post-graduate students, who are returning from study leave, for issue of posting orders. In the normal course there would not have been any delay in giving postings to them to rural areas where vacancies normally exist,. But the post-graduates wanted postings in the specialities in which they have undergone post-graduation in cities and in the case of candidates who failed in the post-graduation examination they have requested for postings where they have studied so as to enable them to sit for the next examination. In such cases, vacancies have to be identified and period of service, rights and claims of existing incumbents,have to be examined. It is in trying to accommodate, the post-Graduate students in the places of their choice and speciality that there is time-lag. If the officers had given intimation well in advance of their completion of course, as requried under the Rules or had not indicated choice of particular places and specialities there would be no time lag. Fifteen candidates had submitted their applications

between the last week of May 1974 and 1st week of July, 1974 requesting for posting and the Director of Medical Services, after taking into consideration the vacancy position had issued posting orders in his proceedings dated 26-7-1974.

శ్రీ ఎస్. వి. సుబ్బారెడ్డి :—వారి కోర్స్ జూన్ 10 వ తేదీ ముందే అయిపోయింది. వారు మాసం ముందే అప్లికేషన్సు పెట్టుకొన్నారు. వారికి స్పెషలైజేషన్ సబ్‌జక్టు చూసి వేయాలి అంటున్నారు. వారు మూడు సంవత్సరాలు స్టడీ లీవ్‌లో ఉండి - జీతాలు లేకుండా ఉండినారు. వారు స్టడీ పూర్తి చేసుకొని వచ్చిన తర్వాత - వారికి పోస్టింగ్స్ ఇవ్వటానికి ఒక నెల 20 రోజులు డిలే చేయటం జరిగింది. ఈ ఒక నెల 20 రోజులు వారికి జీతం లేకుండా పోయింది. ఆ నెల 20 రోజులు వారికి - సర్వీసు క్రింద ట్రీట్ చేస్తారా ? లేక - ఎలా ట్రీట్ చేస్తారు ? వారికి ఆ పీరియడ్‌కు లాస్ ఆఫ్ పే కి ఎవరు జవాబుదారి ?

Sri K. Rajamallu :—Let us receive applications. We have no information at all.

Sri S. V. Subba Reddy :—They have already applied.

Sri K. Rajamallu:— We will verify. వెరిఫై చేసి అవసరమైన యాక్షన్ తీసుకొంటాము.

re : Death of Several people due to Small Pox in Srikakulam District.

శ్రీ వి. నరసింహారావు (కొత్తూరు): — అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో 8 పంచాయితీ సమితులలో యీ మశూచికవ్యాధి వ్యాపించంది. ఈ మశూచిక వ్యాధి చాలా ప్రమాదకరమైన వ్యాధి. ఇది 8 బ్లాకులలో వ్యాపించింది. అక్కడ ఉన్నటువంటి వైద్యశాఖాధికారులు మెడికల్ ఎయిడ్ సరిగా ఇవ్వటం లేదు. ఆ వ్యాధి నిరోధానికి సరైన యాక్షన్ తీసుకొనటంలేదు. ఆ ఏరియా అంతా తిరగటంగాని, మశూచివ్యాధి సోకకుండా టీకాలు వేయటంగాని జరగలేదు. ఈ వ్యాధి వల్ల అక్కడ 17 మంది చనిపోయినట్లు తెలిసింది. నిన్న అక్కడకు వెళ్లిన తర్వాత నాకు తెలిసింది ఏమిటంటే—పార్వతీపురంలో ముగ్గురు ఇద్దరు బిడ్డలు— తల్లి చనిపోయినట్లు తెలిసింది. అక్కడకు డాక్టరుగాని హెల్తు ఇన్స్‌పెక్టరుగాని వెళ్లలేదు. అక్కడ మెడికల్ ఎయిడ్ ఏమీ ఇవ్వలేదు. మంత్రిగారికి ఏమి రిపోర్టు పంపించారో తెలియదుగాని—అక్కడ మెడికల్ ఎయిడ్ ఇవ్వటంగాని, హెల్తు ఇన్స్‌పెక్టరు వెళ్ళి పనిచేయటంగాని జరగలేదు. అక్కడ సత్వరమే చర్యలు తీసుకోమని తమద్వారా హెల్తు మినిస్టర్‌గారిని కోరుతున్నాము.

*Sri K. Rajamallu :—Sir, in Srikakulam District there were 9 attacks and 2 deaths due to Small-Pox from 1-6-1974. For the week ending 8-6-1974. 1 attack from Joigipadu Village of Kothur Primary Helth Centre, for the week ending 6-7-1974, 2 attacks from Parvathipuram and Dallavalasa in Kinthali Primary Health Centre and for the period form 20-7-1974 to 9-8-1974, 6 attacks and 2 deaths from Paravathipuram Municipality have been reported,

2. Preventive and Control measures were immediately taken. The Special Surveillence team visited Parvathipuram in July 1974 and investigated all Small Pox cases reported upto July 1974 and immmediate containment action was taken. 199 Primary vaccinations and 2072 Re-vaccinations were done and intensive search for new cases and simultaneous vaccination work is being carried out in the Municipality. Srikakulam being a border district adjoining Orissa State and being in the main line of communication from West Bengal (Calcutta) where Small-Pox cases are occuring in large numbers is liable for importation of infection from the neighbouring States.

3. The following steps are taken to prevernt the importation of Small-Pox.

1. Special check-posts are established for screening the incoming passengers on national high way-at No. 5A check post was established at Itchapuram between Calcutta and Madras High-way.

2. Further check posts were established at Palasa Railway Station to screening the Railway passengers.

3. Similar checkposts are also functioning at Parvathipuram and Bobbili Railway Station between the line from Raygad to Waltair.

4. A special team consiting of one Para Medical Assistant one Health Inspector and two vaccinators are deputed to work at Itchapuram, the main checkpost for screening the incoming passengers and for instituting immediate vaccinaton of the passengers if any suspected case is found in the buses.

5. In co-operation with the local Police every bus and lorry comming from Orissa side is being stopped and passengers including Driver and conductors examined.

6. All childern under 15 years of age without vaccination scars are being vaccinated on the spot.

7. If any case of Smallpox are detected among the Passengers they are being isolated at Ichapuram Hospital for observation and treatment.

8. Similarly 2 teams are posted at Palasa Railway Station and Parvathipuram Railway Station for conducting an intensive screening of Railway Passengers.

4. Detail instructions have been given to the District Medica and Health Officer, Srikakulam for organising intensive search and to tackle the sources of infection immediately when they are detected any where in the district.

re : Need to give Promotions to Teachers with B. Ed.; qualifications now working as Secondary Grade Teachers.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— అధ్యక్షా, ఇపుడు రాష్ట్రములో హైస్కూల్స్‌లోగాని, అప్పర్ ప్రయిమరీ స్కూల్స్ ఎలిమెంటరీ స్కూల్స్‌లో గాని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ—బి.ఎ. పాసై, బి.ఇడి పాసై ప్రమోషను లేకుండా, ఎల్.టి అసిస్టెంట్స్‌గా అప్పర్ ప్రయిమరీ స్కూల్స్‌లో బి.ఇడి హెడ్‌మాస్టర్స్‌గా వేయబడకుండా కొన్ని వందల మంది అలాగే నిలిచి పోయారు. ఎక్కడైనా ఖాళీలు వచ్చినపుడు డైరెక్టు రిక్రూట్‌మెంట్ తీసుకొంటున్నారు. కాని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా ఉండి— బి. ఎ పాసై, బి. కామ్ పాసై, బి. ఎస్సీ పాసై బి. ఇడి పాసయినవారికి ప్రమోషను ఇవ్వకుండా, ఎల్. టి స్కేలులో వేయకుండా, సెకండరీ గ్రేడ్ పోస్టులలోనే పెడుతున్నారు. ఆ విధంగా 20 సంవత్సరాల సర్వీసు ఉన్నటువంటివారు కూడ ఉన్నారు. వారు గ్రాడ్యుయేట్ అయి, బి. ఇడి పాసైన తర్వాత— వారికి ప్రథమ అవకాశం ఇవ్వటం అవసరము. ఇప్పుడు ఉన్న ఖాళీలలో వెంటనే ఆ సెకండరీ గ్రేడ్ పోస్టులలో పనిచేస్తున్న బి. ఇడి ఉపాధ్యాయులను ప్రమోట్ చేయవలసి ఉన్నది. ఆ ఖాళీలను వెంటనే వారితో ఫిలప్ చేయాలి. ఫ్యూచర్ వేకెన్సీస్‌లో వారినే ఎబ్‌సార్బ్ చేయాలని కోరుతూ- దీని విషయంలో మంత్రి గారు ఒక ప్రకటన చేయాలని కోరుతున్నాను.

Sri M. V. Krishna Rao :—The Particulars of Secondary Grade teachers who have passed B.A. B.Ed., but denied promotion as B. Ed. Assistants under Government Zilla Parishads and Municipalities in the State are not available with Government, because of the fact that either the District Educational Officers, Chairman, Zilla Parishad or Special Officers of the Municipalities are the concerned appointing authorities under their respecitive control. 10-30 a.m.

The following are the methods of filling up of the B.Ed., posts.

GOVERNMENT

The District Educational Officers are competent to decide and promote secondary grade teachers who acquire B.A.B.ED., qualifactions either as B.Ed., Assistants in high schools or as headmasters of Upper Primary Schools. But as regards their promotions, subject requirements of schools are also to be kept in view and merely a person who is B.A., B.Ed., cannot be promoted while the subject requirement of a school are to the contrary. Not less than 50% of the vacancies shall be filled or reserved to be filled by direct recuritment as laid down in Note I under rule 2 of Andhra Pradesh Educational Subordinate service special rules issued in G.O. Ms. No. 78, General Administration Department dated 10-1-1962.

ZILLA PARISHAD

The Management should fill up the posts of B,Ed., Assistants by promoting fully qualified persons working in the lower cadre provided they satisfy the subject requirement of vacancies and the Zilla Parshad should resort to direct recruitment only in the absence of fully qualified candidates working in the lower cadre.

Filling up of the posts of teachers in Municipal Schools by appointment or by promotion is being made as per the rules issued in G.O. Ms. No. 1946, Education, dated 30-10-1968, as amended in G.O. Ms. No. 112, Education dated 19-2-1973. Direct recruitment shall be made only when the vacancy cannot be filled up by appointment of qulalified teachers already in service by the method prescribed in the above G.Os.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— అధ్యక్షా, వారు చెప్పినది సరిగా వినపడలేదు. అయినా కూడ నేను అర్థం చేసుకొన్నది, కొన్ని చోట్ల 50 పర్సంట్ డైరెక్టు రిక్రూట్‌మెంటు, కొన్ని చోట్ల సెకండరి గ్రేడ్ పోస్ట్సులో పని చేస్తున్న బి. ఇడి. వారిని ప్రమోట్ చేయాలని ఉన్నట్లుగా చెప్పారు. మునిసిపాలిటీలలో డైరెక్టు రిక్రూట్‌మెంటు తప్ప 50 పర్సంటు ప్రమోషనుకు కూడ అవకాశం లేదన్నారు. ఇది చాలా అన్యాయంగా ఉంటుంది. అన్ని ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్సుకు ఒకేపద్ధతి పెట్టి ప్రభుత్వం డైరెక్షను యిచ్చి 50 పర్సంటు ప్రమోషను, 50 పర్సంటు డైరక్టు రిక్రూటుమెంటు అని నిబంధన పెట్టి ఖచ్చితంగా అమలుజరుపగలిగితే ఫరవాలేదు. లేకపోతే సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ కష్టపడి బి ఎ., బి. ఇడి. పాస్ అవుతారో వారికి యిన్‌సెంటివ్స్ లేకుండా పోతాయి. వారిని అన్యాయం చేసిన వ్యక్తులం అవుతాము. వారు చదివి కూడ వృథా అయిపోతుంది. ఇది ఘోరమైన విషయంగా యున్నది. ఎయిడెడ్ మానేజిమెంట్స్ గాని, మునిసిపాలిటీలు గాని, జిల్లా పరిషత్‌లు గాని, సమితులుగాని అందరికి వెంటనే ఖచ్చితమైన ఆదేశాలు యిచ్చి ఒక నిబంధన పెట్టి 50 పర్సంట్ ఆఫ్ ది పోస్ట్సు అయినా సెకండరిగ్రేడ్‌లో పని చేస్తున్న బి. ఇడి. లకు అవకాశం కల్పించాలని, మరల దీనిని క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు:— బి. ఇడి. పాస్ అయినారు. సబ్జక్టు వైజ్ పోస్ట్సు కొన్ని ఉంటాయి. మాథమెటిక్స్, సైన్సు. స్పెషలైజ్‌డ్ సబ్జక్టు. ఆ పోస్ట్సను బట్టి కూడ ప్రమోషన్స్ ఉంటాయి. మాథమెటిక్స్ అసిస్టెంట్స్ ఉన్నారు. అనుకోండి. మాథమెటిక్స్ బి. ఎ., బి. ఇడి. అయితే యితనికి రాకపోవచ్చు. ఇటువంటివి కూడ ఉన్నాయి. వారు చెప్పినట్లు కష్టపడి ఉద్యోగం చేస్తూ చదువుకొన్నారు. వారికి కొంత అవకాశం కల్పించాలి. దానిని గురించి పరిశీలన చేస్తాము.

(MR. DEPUTY SPEAKER IN THE CHAIR)

## ANNOUNCEMENT

*re* : ABSENCE OF NEED TO HOLD ELECTIONS TO THE SEVERAL ASSEMBLY CGMMITTEES ON ACCOUNT OF WITHDRAWAL OF SOME NOMINATIONS.

*Mr. Deputy Speaker*:—In view of the withdrawals of some nominations to the Public Accounts Committee, Estimates Committee and the Committee on Public Undertakings, there is no need to hold elections for these Committees. The names of members elected will be announced later.

## PAPERS LAID ON THE TABLE

*re* : NOTIFICATION UNDER G.O.R.T NO. 1638 (HOME (TR. II) D 13-6-74

Sri M. V. Krishna Rao:—On behalf of the Minister for Transport, I beg to lay on the Table under sub-section (2) of Section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963, a ccpy of the notification issued in the following G.O. under Sub-section (1) of Section 9 of the said Act.

| *G.O.Rt. No. and date* | *Date of publication in the Gazette.* |
|---|---|
| 1638 Home (Tr.II) dated 13th June, 1974, | 18th July, 1974. |

Mr. Deputy Speaker :— Paper laid.

## GOVERNMEMT BILLS.

THE ANDHRA PRADSH OCCUPANTS OF HOMESTEADS (CONFERMENT OF OWNERSHIP) BILL, 1974

Sri M.V. Krishna Rao :—With your permission, on behalf of the Chief Minister I beg to move :

"That this House concurs with the Legislative Council in setting up a Joint Select Committee consisting of the following 15 members of the Legislative Assembly and five members of the Legislative Council to sonsider the Andhra Pradesh Occupants of Homesteads (Conferment of ownership) Bill, 1974.

1. Sri J. Vengal Rao, Chief Minister.
2. Sri M.V. Krishna Rao, Minister for Education.
3. Sri A. Bhagavantha Rao.
4. Sri M. Tulasidas.
5. Sri Kota Ramiah.

6. Sri D. Prakasham.
7. Sri N. Narasappa.
8. Sri P.V. Chowdari.
9. Sri H. Satyanarayana Rao.
10. Sri A. Punna Reddi.
11. Sri K. Jitendra Reddi.
12. Sri B. Rama Sarma.
13. Sri S. Papi Reddi.
14. Sri C.V.K. Rao.
15. Sri Karanam Ramachandra Rao"

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—అధ్యక్షా, మనకు ఒక సాంప్రదాయం యున్నది. ఇది ఆరవ మంత్రివర్గం. 5 మంత్రివర్గాలు అయినాయి. ఒక బిల్లు సెలక్టు కమిటీకి పంపేముందు యిక్కడ జనరల్ డిస్కషన్ లేకుండా పంపడం జరగలేదు. అలా పంపడంవల్ల చాల నష్టం కూడ. జనరల్ డిస్కషన్‌లో యిక్కడ గౌరవ సభ్యులు సూచనలు చేస్తారు. ఆ సూచనలన్నిటిని దృష్టిలో పెట్టుకొని సెలక్టు కమిటీలో చర్చలు జరిగి, సెలక్టు కమిటీలో ఏకగ్రీవమైనది గాని, డిసెంట్‌తోగాని వస్తే ఫైనల్ డిస్కషన్ జరుగుతున్నది. తప్ప ఇక్కడ డిస్కషన్ జరగకుండా, ఏమాత్రం అవకాశం యివ్వకుండా సరాసరి సెలక్టు కమిటీలో ఉండే సభ్యుల యొక్క అభిప్రాయాలు తీసుకొని చర్చలు జరుగుతాయి. అది ఏమాత్రం కూడ బిల్లుకు దోహదం చేయదు. సెలక్టు కమిటీ సభ్యులకు దోహదం చేయదు. కాబట్టి సెలక్టు కమిటీకి పంపే ముందు జనరల్ డిస్కషన్ జరగాలి. తరువాతనే సెలక్టు కమిటీకి పంపాలి.

అధ్యక్షా, ఇళ్ల స్థలాలకు సంబంధించిన బిల్లు తీసుకువచ్చారు. ఒక రకంగా యిది మంచిది. అయితే ఈ బిల్లులో యిచ్చిన ప్రొవిజన్స్ మాత్రం, ఏ ఉద్దేశాలతో ప్రభుత్వం పెట్టాలని అనుకున్నదో, లేక పోతే ప్రజలు ఆశిస్తున్నారో, ఆ మేరకు ఈ బిల్లులేదు అనేది తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను, ఇవ్వాళ అనేకమంది ప్రభుత్వం బంజరులలో లేక పట్టా భూములలో, ఇళ్ల స్థలాలకు అనుకూలమైన దేవస్థానం భూములలో అనేక సంవత్సరాలుగా యిళ్ళు వేసుకొని కాపురం ఉంటున్నారు. ఒక వైపున ప్రభుత్వం పేదలకు ప్రభుత్వ యిళ్ల స్థలాలను యిస్తామని చెపుతూ, సాంఘిక సంక్షేమ శాఖకు అనేక లక్షల రూపాయలు కేటాయించబోతున్నాము. యిళ్ల కొరత లేకుండా చేస్తాము అని ప్రభుత్వం పదే పదే వాగ్దానాలు చేస్తున్నప్పటికి ఈ నాటికి నూటికి నూరుమందికి యిళ్ల స్థలాలు రాలేదని వాస్తవమైన విషయం. ప్రభుత్వం యిచ్చేది అలా ఉండనీయండి. బంజరులలో యిళ్లు వేసుకొని ఎన్నో సంవత్సరాలుగా కాపురం ఉండే వాటిని అయినా పట్టాలు యివ్వడానికి ప్రభుత్వం పూనుకొంటుందా లేదా గ్రామ కంఠ స్థలాలు లేక అనేకమంది పట్టా భూములలో

యిళ్లువేసుకొని ఉంటూ ఉంటే వాళ్లకు ఆ స్థలాలను గ్రామ కంఠంలో చేర్చి, రెండు
రకాలైన పన్నుల భారంనుంచి, పంచాయితీ టాక్సు, మునిసిపల్ టాక్సు, రెండవ
వైపున ప్రభుత్వ శిస్తు, ఈ రెండు పన్నులు పెడుతూ ఉంటూ వాటినుంచి రక్షణ
కల్పిస్తున్నారా అంటే అది కూడ జరగడంలేదు. పి. వి. నరసింహారావుగారి
మంత్రివర్గం ఉండగానే ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినప్పుడు, పదే
పదే శాసనసభ్యులు ఒత్తిడి చేస్తే ఆ మంత్రిగారు చెప్పినది ఏమంటే - వచ్చే ఆరు
మాసములలోగా మేము పట్టా భూములలో వేసుకొన్న యిళ్లకుగాని బంజరు
భూములలో వేసుకొన్న యిళ్ళకుగాని పట్టాలు యిచ్చేస్తున్నాము, గ్రామ
కంఠంలో చేరుస్తాము అన్నారు, నయాపైస ఖర్చులేనటువంటి కార్యక్రమాన్ని
ప్రభుత్వం యింతవరకు అమలుజరుపలేదనేది మనకు స్పష్టంగా కనబడుతున్నది.
ఇకపోతే, ఇవాళ హైవేస్ రోడ్ మార్జిన్సులో, మురికి కూపాలలో ఇళ్లు వేసు
కుంటున్న వారికి ఇళ్ళ వసతులు కల్పించడానికి పట్టణ ప్రాంతాలలోనున్న ఖాళీ
స్థలాలలోగాని, పట్టణ ప్రాంతాలలో గ్రామానికి ఆనుకునివున్న స్థలాలలోగాని
సేకరించి ఇళ్ళ స్థలాలు యివ్వడానికి ప్రభుత్వం తయారుగా వున్నదా? దాని
కొరకు ఏమైనా చేసినదా? దరఖాస్తులు పెట్టమనడమేతప్ప మరేమీ చేయడంలేదు.
ఇప్పటికి కొన్ని వందల దరఖాస్తులు పంపించాము. అందులో ఒక్క పర్సెంటు 10-40 p. m.
కూడ పూర్తి అయినట్లు కనబడడంలేదు. ఇంక వేరే వుండడానికి వీలులేక,
జనాభా పెరుగుతున్న దృష్ట్యా, మురికి కూపాలలో వుండలేక, గ్రామాలకు ఆను
కుని వున్న బంజరు భూములలోగాని, లేక దేవాదాయ ధర్మాదాయశాఖకు
సంబంధించిన భూములలోగాని, వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన భూములలోగాని,
అనుకూలమైనవి వుంటే వాటిలో ఇళ్ళు వేసుకుని కాపురం వుంటూవుంటే వారిని
బలాత్కారంగా ఆ భూములనుంచి వెకేట్ చేయించడానికి పోలీసులను పంపించి
నిర్దాక్షిణ్యంగా వారి గుడిసెలు పీకించేస్తున్నారు. అందుకని, యీ బిల్లుద్వారా
నయినా, ఎక్కడయితే ఇళ్ళువేసుకుని గుడిసెలు వేసుకుని కాపురం వుంటున్నారో
వారికి రక్షణ కల్పించేవిధంగా ఆ ఇళ్లకు సంబంధించి పట్టాలు యిచ్చి, వారికి
స్వాధీనం చేసే పరిస్థితులు యీ బిల్లులోనయినా వస్తాయేమోనని ఆశించాము.
కాని యీ బిల్లులోని సెక్షన్సు చూస్తే అలాంటి అవకాశమేమీ యివ్వలేదు,
ఏమంటున్నారంటే - వాడు యిదివరకు ఒకవేళ కౌలుదారుగావుండి, వాడు
కౌలు వదులుకుని వుంటే, వాడికి కూడా రక్షణ లేదట. అసలు యీనాడు
ఆంధ్రప్రదేశ్‌లో రికగ్నైయిజ్డు కౌలుదారు ఎవడూ లేదనేది, మొత్తం కౌలు
దార్లందరినీ కూడా భూస్వాములు బేదఖలు చేశారనేది అందరికీ తెలిసినదే, అటు
వంటి సందర్భంలో కౌలుదారు అని పెట్టారు అని అంటే - కౌలుదారుగా వుండ
కుండా, ఆ భూస్వాములనుంచి వెళ్లగొట్టబడినవాడయితే ఆ ఇంటిపై అతనికి అధి
కారం లేదని ప్రొవిజన్ పెట్టడం, ఒకవేళ కౌలుదారు అయివున్నట్టయితే ఆ ఇంటిని
తాను ప్రభుత్వం నిర్ణయించిన రేటును ఆ భూస్వామికి చెల్లిస్తాను అని మూడు
నెలలలో నోటీసు యిచ్చినట్లయితే, ఆ నోటీసు యిచ్చిన దరిమిలా, ఆ విధంగా
నిర్ణయించిన డబ్బు ఆ భూస్వామికి అతను యిస్తేనే అతనికి ఆ ఇల్లు దొరుకుతుంది
అని క్లాజు పెట్టారు. కాబట్టి, నోటీసు యివ్వవలసిన బాధ్యత కౌలుదారుపైన

పెట్టారు. అసలు కౌలుదారు అనేది లీగల్‌గా ఎక్కడాలేదు. ఎక్కడా కన బడని పరిస్థితి వుంది. దానికి నష్టపరిహారం కట్టి యిస్తేనే అతనికి ఆ ఇంటి స్థలం ఒక్కుతుందని యిందులో పెట్టారు. ఒక ప్రక్కన ఇళ్లస్థలాలు యిస్తున్నామని యీ బిల్లుద్వారా ప్రభుత్వం చెప్పడానికి చెబుతున్నప్పటికి, వాస్తవంగా ఏ ఒక్క రికి కూడా యీ బిల్లుద్వారా ఇళ్లస్థలాలు దక్కే పరిస్థితి లేకుండాపోతున్నది. కాబట్టి యీ బిల్లును ప్రవేశపెట్టేటప్పుడే - ఎక్కడయితే ఇదివరకే ఇళ్ళు వేసుకుని, గుడిసెలు వేసుకుని పేదలు కాపురం వుంటున్నారో, అది ప్రభుత్వ బంజరు కాని వ్వండి, ఎండోమెంటు లాండ్ కానివ్వండి. లేదా పట్టాభూమి కానివ్వండి, దీని ద్వారా వాటన్నింటికి సేఫ్‌గార్డ్ ఇస్తున్నాం; ప్రభుత్వం - సాంఘిక సంక్షేమం డబ్బులోగాని, ఇతర్రా డబ్బుతోగాని వీటిని కొనుగోలు చేసిగాని, ఉచితంగా గాని పేదలకు ఇళ్ళస్థలాలు ఇస్తామని, అట్లా ఇవ్వడానికి యీ బిల్లు అవకాశం కల్పిస్తుందేమోననిచూస్తె అటువంటి క్లాజు యిందులో ఏ రూపంలోను లేదు. అందువలన, పేదలు ఎక్కడ ఇళ్ళు వేసుకున్నప్పటికి వారికి ప్రభుత్వం రక్షణ కల్పించడానికి చర్యలు తీసుకోవాలి. మొత్తం పేదలకు వారు ఏ భూములలో ఇళ్ళు వేసుకున్నప్పటికి - నేను ఇంతకుముందు మనవిచేసినట్లుగా - వారందరికి రక్షణ కల్పించడానికిగాను తగు సవరణలు యీ బిల్లులో తీసుకురావాలని మనవి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, ఈ బిల్లు-ఒక్క మాటలో చెప్పాలంటే- 'భూస్వాములకు అనుకూలంగాను, పేద నివాసస్థులకు వ్యతిరేకంగాను వున్న బిల్లు. నేను యీ ప్రాంతంలో వున్న అనుభవంతో చెబుతున్నాను. పూర్వం హైదరాబాద్ స్టేట్‌లో దివాని గైర్ దివాని అని రెండు భాగాలు వుండేది. గైర్ దివాని అనేది జాగీర్దార్ల రద్దు చట్టంతో అది పోయినప్పటికి, స్టాట్యుటరీ లాండ్ లార్డిజమ్ అనేది కొన్ని రూపాలలో హైద్రాబాద్ ప్రాంతంలో మిగిలివున్నది. ముఖ్యంగా బిల్‌మక్తాలు. బంజర, చౌథాయి యిటువంటివి వున్నాయి. ఇక్కడ అసామీ షిక్మీ యాక్టు క్రింద పన్నెండు సంవత్సరాలు వరుసగా ఇట్టా కలిగివుంటే వారందరినీ షిక్మీ దారులుగా పరిగణించి, దాదాపు చాలా నామినల్ రేటుపై పట్టాలు యివ్వడం గ్రామాలలో అమలులోవున్న సాంప్రదాయం. అదేగాక, రక్షిత కౌలు దారి చట్టంకూడ మన దగ్గర అమల్లో వున్నది. వీటి ప్రకారంగా ఇప్పుడు ఏమి చేయబోతున్నాం ? రక్షిత కౌలుదారీ చట్టంలో కూడ 38 ఇ క్రింద వారినికూడా పట్టేదార్లుగా డిక్లేర్ చేయబోతున్నాం. ఇది ఇప్పుడువున్న పొజిషన్. ఇక ఆచరణలో ఇంతవరకు జరిగింది ఏమిటంటే-1951 నుంచి యీ రోజుదాకా పూర్వపు హైదరాబాదు ప్రాంతంలో భూస్వాములదగ్గరనుంచి భూములు ఖరీదు చేసేటప్పుడు ఒక ఒప్పందం కుదురుతూ వచ్చింది. ఆ ఒప్పందం ఏమిటంటే-మీ ఇళ్ళస్థలాలకు మేము డబ్బు అడిగేది లేదు అన్నారు-అది బిల్‌మక్తాగాని, పన్‌మక్తాగాని, అది బంజరుగాని, చౌథాయిగాని, ఏది అయినప్పటికి ఆ రకంగా అన్నారు. ఇళ్ళకు డబ్బు యిచ్చేది లేదు, అది ఫ్రీగా ఇస్తున్నాం అనే ఒప్పందాలు జరిగినవి. అటువంటి ఒప్పందాలు ఒక్క నరసంపేట తాలూకాలో నే 18 గ్రామాలలో నేను స్వయంగా చూశాను-నేనుకూడ అందులో భాగస్వామిని

కోనాపురం, మహమ్మదాపురం, రేకంపల్లి, రేలకుంట యిటువంటి అనేక గ్రామాలలో యివి చూశాము. అయితే ఇప్పుడు యీ బిల్లువలన జరిగేది ఏమిటి? దీనివలన, పూర్వంనుంచి భూస్వాముల ఇళ్ళపై నివాసం కలిగివున్న ఆ కౌలు దారుకు, అందులో నివశించేవారికి హక్కురావడానికి బదులు ఇప్పుడు దాదాపుగా బజారు ధరను యిప్పించే కొత్త అవకాశాన్ని కలిగిస్తున్నది. అంటే, భూస్వాములు కూడ ఆశ వదులుకున్నారు. ఇళ్లలో నివసించేవారుకూడ మా స్వంత స్థలం అనుకున్నారు. అంతేగాక, అనేకచోట్ల చేతులుకూడ మారిపోయినవి. సమస్య పరిష్కారమయినది. ఇప్పుడు దానిని తిరగతోడుతూ భూస్వాములకు డబ్బు కల్పించే ప్రయత్నం జరుగుతున్నది. ఇది చాలా దారుణం. మామూలుగా ఎకరం, రెండెకరాలు, మూడెకరాలు వున్న చిన్న రైతులు భూములతో ఎవరైనా పేదలు ఇళ్లు వేసుకునివుంటే అటువంటివారికి నష్టపరిహారం యిప్పించడం సబబుగా వుంటుంది తప్ప నా పాయింట్ పది ఎకరాలు మాగాణిగాని, 20 ఎకరాలు ఖుష్కిగాని అంతకుపైన ఏ ఆసామీ జాగాలో అయినప్పటికి, ఏ పేదవాడు, పేద వ్యవసాయదారుడూ అయినప్పటికి— వ్యవసాయదారుడు అంటే నిర్వచనం యీ బిల్లులో వుంది; ఆ నిర్వచనం ప్రకారం, ఆ పేద వ్యవసాయదారునికి, పేదరైతుకు ఇళ్ళు వేసుకునివుంటే అటువంటివారికి నష్టపరిహారం ఇప్పిస్తే సబబుగా ఉంటుంది. అందుకు ఆక్షేపణ లేదు ఆ పైన వున్నవారి విషయంలో డబ్బు యివ్వవలసిన అవసరం లేదు. ఆ ప్రకారంగా అవసరమైన మార్పులు తీసుకొచ్చి చేయాలని తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ వాస క్షేత్రముల ఆక్రమణదారుల యాజమాన్యం బిల్లు ఇది అవసరమైనదిగానే నేను భావిస్తున్నాను. అంటే, ఇది ఆఖరిమాటగా వుండకపోవచ్చు. సంస్కరణకు సంబంధించినంతవరకు అత్యవసరమైనదానిగానే నేను భావిస్తున్నాను. దీనిపైన సిద్ధాంతాలలోకి పోనవసరం లేదనుకుంటున్నాను, సిద్ధాంతాలకు ప్రత్యేక స్థానం వుంటుందేమోనని కూడా నేను భావిస్తున్నాను తలదాచుకోవడానికి పేదవాడికి ఇది అవసరం. పూరి ఇల్లు అయినా వేసుకోవడానికి అవకాశం వుండాలి. ఈనాటి సామాజిక వ్యవస్థలో సాధారణంగా శాసనాలు కలిగినవారికే ఉపయోగపడతాయి. తెలివి తేటలు కూడా ఎరువు తెచ్చుకోవడానికి అవకాశం వారికి ఉంటుంది. అందువలన, శాసనాలన్నీ వారికే వుపయోగపడుతున్నాయి. ఈ పరిస్థితులలో అమ్మేటట్లయితే ఇతనికే యివ్వాలని వున్నప్పటికీ కూడా కొంచెం అపాయం కలుగజేస్తుందని నేను భావిస్తున్నాను. దీని క్రింద నియమాలు తయారు చేసినప్పుడు తగిన రక్షణలు కల్పించడానికి పూనుకోవాలి. ఇది సెలెక్టు కమిటీ ముందుకు వెడుతుంది కాబట్టి అక్కడ సభ్యులు ఉదారమైన దృక్పథంతో అవసరమైన మార్పులు చేయాలి. ఈ నాడు కొంప లేకుండా, నిలవ నీడ లేకుండా ఉన్న సామాన్యమైన పౌరునికి రక్షణ కల్పించే విషయంలో సంపూర్ణమైన శక్తి సామర్థ్యాలతో శాసనరీత్యా చేయడం మంచిదని నేను భావిస్తున్నాను. ఈ విషయములో నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. శ్రమ జీవులు 10.30 a.m.

వారి శ్రమతో ఏ తాటాకు కొంపో వేసుకుంటే ఆ కొంప, ఆ స్థలమూ వారికి దక్కేటట్లుగా రూల్సు ఫ్రేమ్ చేసేందుకు వీలుగా సెలెక్టు కమిటీలో దానిని రూపొందించాలని కోరుతూ యీ అవకాశమిచ్చిన మీకు కృతజ్ఞతలు చెబుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లులో మూడు తరహాల వ్యక్తులకు మాత్రమే యిది అన్వయించే విధంగా వ్రాశారు. 1. లాండ్ లెస్ అగ్రికల్చరిస్ట్సు, 2. అగ్రికల్చరల్ లేబరర్సు, 3. ఆర్టిజాన్స్. ఇట్లా చేయడం వల్ల చాలా పొరపాటుపడ్డారు. ఇందులో పరిశ్రమలలో పనిచేసే కార్మికులను ఎందుకు చేర్చలేదో అర్థం కాకుండా వున్నది. పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులు ఎవరి భూములలోనైనా పది సంవత్సరాలనుంచో లేక పదెనిమిది సంవత్సరాలనుంచో నివాసం వుంటే వెళ్లగొట్టడానికి అవకాశం వున్నదా? లేదుకదా. అటువంటప్పుడు లాండ్ లెస్ పూర్ అని ఒక్కటే పెట్టితే సరిపోనుకదా. ఈ విధంగా పొందుపరిస్తే బాగుంటుందేమో జాయింటు సెలెక్టు కమిటీలో ఆలోచించాలని కోరుతున్నాను. బిల్లు ఉద్దేశం మంచిదే. ఇప్పటికికూడా భూస్వాముల మీద అధారపడి వారి దయాధర్మ భిక్షాలమీద--వారు వుండమంటే వుండడం, వెళ్లిపొమ్మంటే వెళ్లిపోవడం అనేది ఉంటున్నది. ప్రభుత్వ స్థలాలలో కూడా పేదవారు యిళ్లు వేసుకొని 10-20 సంవత్సరాలనుచి వున్నా, ఎవరికి ఆక్షేపణ లేకపోయినా, యితతులకు యిబ్బంది లేకపోయినా కూడ పట్టాలు యిచ్చే దిక్కులేకుండా ఉన్నది. ప్రయివేటుపట్టా భూములలో వున్నప్పటికీకూడా వారికి కాంపెన్సేషను యిచ్చి అయినా పర్మనెంటుగా వీరికి పట్టాలు యిస్తే బాగుంటుంది. ప్రభుత్వ భూములలో వున్న వ్యక్తులకు కూడా పర్మనెంటు పట్టాలు యిచ్చి వారు ఒకరి దయాధర్మాలమీద ఆధారపడకుండా చేయాలని కోరుతున్నాను.

Sri A. Sriramulu :—Mr. Deputy Speaker Sir, this Bill is supposed to give effect to the directive principles of State policy contained in Art. 39 of the Constitution of India. I am obliged to point out to the Minister concerned that this is half-hearted measure which is not thoroughly conceived. After all, 27 long years have gone since the country became free. And in pursuance of the directive principles of State policy contained in Art. 39, you are bringing forward a Bill. It is unfortunate that this Bill should get confined only to the rural areas around the urban population. Thousands and thousands of landless and houseless poor people are living in hutments erected on land owned by somebody else. I dont know how the Government has failed to give consideration to this particular point because the problem of housing is horribly acute in Municipal towns. But Section 4 of the Act specifically lays down that the Municipalities coming under the MunicipalAct, 1965 shall be excluded from the purview of this Act, This is a fundamental limitation, a limitation which is not warranted under Art. 13 of the Constitution. This is highly discriminatory in character. This

must be removed and I am sure the Minister would appreciate this particular point because the problem of housing is more acute in urban areas than in rural areas.Thismustbe set right and if possibleGovernment *suomotu* move an amendment at the Select Committee stage. I am wondering as to what exactly is the objective of the Government in allowing an Officer to prescribe the reasonable price of the site that is to be purchased by the tenant. In Section 5 (3) of the Bill it is stated that the reasonable price of the homestead shall be equal to the hundred times of land revenue. I am asking the Minister whether he has any idea or meaning of the word socialism that he has been proclaiming from house-tops. You want to give hundred times the land revenue as the reasonable price. The word reasonable has lost all its meaning. It is most unreasonable. If you want an ordinary landless poor man to pay hundred times the land revenue, it means you are only trying to enrich some of the land owners. This particular clause must be removed. It must be free of cost, and Government must have that much of capacity to acquire it free of cost. If you are very much interested in helping the landlords, Government can pay the money but the ordinary tenant who is occupying this housestead should not be penalised. Anyway, Sir, the other provisions will have to be discussed in detail. This is a good measure though half-hearted measure. I welcome this particular measure. Atleast theGovernment has woken up, after 27 long years to realities. Let there be no half-hearted measure, let it be a clear-cut policy towards the fulfilment of the objectives of Art. 39.

శ్రీ ఎన్. వెంకటరత్నం:—అధ్యక్షా. ఇది జాయింటు సెలెక్టు కమిటీకి వెళ్లబోతున్నది కనుక ఇప్పుడు నేను కొన్ని సూచనలు చేయడం మంచిదనుకుంటున్నాను, ఈ విషయంలో ప్రభుత్వాన్ని కొంతవరకు అభినందించవలసిన అవసరమున్నది. కానీ మిత్రులు శ్రీరాములుగారు చెప్పినట్లుగా గవర్నమెంటు హృదయపూర్వకంగా తేబరుకోసం, పూర్ పీపుల్ కోసం ఎనాక్ట్‌మెంట్సు చేస్తున్నా వాటి అమలును చూసినట్లయితే అవి హాఫ్ హార్టెడ్ ఎనాక్ట్‌మెంట్సు అని తెలుస్తుంది. దీని ఉద్దేశ్యం కూడా—కొంత వరకు అట్లా కావాలనే ఉంచారేమో అనిపిస్తున్నది. ఈ హోమ్ స్టైడ్ బిల్లులో కూడా కొన్ని క్లాసుల వరకే చేర్చారు. కాని ఇది మొత్తంగా గ్రామాలలోనూ, టౌన్సులో కూడా వర్కర్సుకు—ఇండ్లులేని పేదవారి కందరికి సంబంధించిన సమస్య. ఇప్పుడు కొన్ని క్లాసులవారికే అవకాశం కల్పించి, తరువాత ఎవరినుంచైనా ఒత్తిడి వస్తే వారిని చేర్చడం కాకుండా అందరికీ వర్తించేటట్లు సమగ్రమైన చట్టం చేయడం చాలా అవసరం. క్లాజు 2, (ఎ) లో హోమ్‌స్టైడ్ డెఫినిషను క్రింద యీ విధంగా ఉన్నది. 'landless agriculturist agricultural labourer or artisan in any village'. ఇట్లా కాకుండా హౌస్ లెస్ పూర్ యిన్ ఎనీ ఏరియా అని పెట్టితే బాగుంటుంది. అది అన్నిటికీ వర్తిస్తుంది. హౌస్ లెస్ ఎగ్రికల్చరిస్ట్సు అనడం కంటే హోమ్‌లెస్

వర్కర్స్ అంటే అప్పుడు అర్టిజాన్సుకు—అందరికి వర్తిస్తుంది తరువాత క్లాజు 18 లో యీ విధంగా 3 (13) :—Occupant of homestead : "means any landless agriculturist or agricultural labourer or artisan for the time being in occupation of the dwelling house built at his expense or at the expense of his predecessor in title on a h mestead belonging to a land owner." ఇందులో ప్రిడిసిజడ్ ఇన్ టైటిల్ అనేదానివల్ల యిబ్బంది వస్తుంది. In Clause 9 (1) All rights of an homestead shall be only heritable but not alienable. వారసత్వపు హక్కు రావచ్చు తప్ప అమ్మడానికి వీలులేదనే నిషేధం ఉన్నది: ఇందులో ప్రిడిసిజర్ యిన్ టైటిల్ అన్నారు. అది వారసత్వంగా రావచ్చు లేక ఎలియనేట్ చేస్తే వచ్చే రైటు కావచ్చు. క్లాజు ఎ.సబ్
11-00 a.m. క్లాజు 18 కి కాంట్రరీగా ఉన్నది. ఇదికూడ గమనించవలసినదిగాకోరుతున్నాను. క్లాజు 4 (3) లో అక్టోబరులో 1971 నాటికి ఆక్యుపేషన్‌లో ఉండే వారిని తొలగిస్తే వారిని చట్టంలో చేర్చాలని ఉంది. అంటే దాదాపు మూడు సంవత్సరాల క్రితం, చాలాకాలంనుంచి ఉన్నవారున్నారు. 1971నుంచి ఉన్నవారున్నారు. 1971 తరువాత ఆక్యుపేషనులో ఉంటే ఈ చట్టం వర్తిస్తుందనే ఉద్దేశంతో రేపో మాపో వెళ్లగొడితే వారికి రక్షణ లేదు. ఈ చట్టం అమలులోనికి వచ్చిననాటికి ఎవరు ఆక్యుపేషన్‌లో ఉంటారో వారిని తొలగిస్తే వారికి వర్తిస్తుంది. ఇకనుంచి 1971 వరకు తరువాత ఆక్యుపేషన్‌లోనికి వచ్చిన వారిని వెళ్ళగొట్టే అధికారం లాండ్ ఓనర్ కు వస్తుంది. అప్పీలు చేసుకోడానికి జూరిస్‌డిక్షన్ కలెక్టరుకు ఇచ్చారు. ఆర్. ఐ. నుంచి కలెక్టరువరకు ఇవి డిఫినిషన్ లేని ఉద్యోగాలు. అన్నీ వారే చేయాలనే అభిప్రాయంలో పోతున్నాం. కలెక్టరుకు అప్పీలు అంటే ఇప్పటికే మాకు కొంత అనుభవం ఉంది మేము చాలా బాధపడుతున్నాం. అక్కడ వినే నాధుడు ఉండడు. కలెక్టరు ఉండనే ఉండరు. ఏ మంత్రి సన్మానానికో ఫేర్‌వెల్‌కో వెడతాడు: ఆలస్యం అవుతుందని కోర్టులను తీసివేసి కలెక్టరుకు అధికారం ఇస్తే మరీ ఆలస్యం అవుతోంది. కోర్టులకే ఈ జూరిస్‌డిక్షన్ అప్పగించడం మంచిదని నేను భావిస్తున్నాను. క్లాజు 9 లో A l righ s of occupants of homesteads are heritable but not alienable, అన్నారు. దీనిలో చిన్న లిటిగేషన్ వచ్చే అవకాశం ఉంది. రెండవవారికి అమ్ముకోడానికి లేదు. అందులో ఉండేవారు దాదాపు పేదవారు, వారసులు లేకుండానే చచ్చిపోయేవారు వారిలో ఉంటారు. అటువంటప్పుడు హోమ్‌స్టెడ్ ఎవరికి పోయెట్లు.? ఇంకా పాస్ కాలేదు అనుకోండి కాని ఎస్టేట్ చట్టం క్రింద అటువంటిది తిరిగి ప్రభుత్వానికి వెళ్లాలి. ఆ చట్టం అమలు చేస్తే తప్ప పేచీ వస్తుంది. క్లాజు 9 లో అది వర్తింపచేసే విషయం వ్రాయాలని మనవి చేస్తున్నాను. క్లాజు 11 గురించి మేము మొదటినుంచి గొడవ పెట్టేది. ఇదివరకు ఉండేది కాదు కాని ఇప్పుడు లెజిస్లేచరులో ఒక ప్రయత్నం జరుగుతోంది. మన డెమాక్రసి వచ్చినప్పటి నుంచి కోర్టులకు జూరిస్‌డిక్షన్ లేకుండ చేయడం జరుగుతుంది. కోర్టులంటే ఒక రకమయిన భయం పట్టుకున్నది. ఏ చట్టం చేసినా కోర్టుల జూరిస్‌డిక్షన్ తీసివేయడం. మనం ముందు చూపు లేకుండా

పొరపాటు చట్టాలు చేస్తున్నాం. కాబట్టి కోర్టులలో కొట్టివేస్తున్నారు. కోర్టులు కొట్టి వేస్తున్నారు కనుక వారికి జూరిస్ డిక్షన్ లేకుండా చేయాలనే ఉద్దేశంతో అది దురుద్దేశం అనే అంటాను.. చట్టాలు ఇక్కడ చేస్తున్నారు. చేసే చట్టానికి సంబంధించి ఏరకమైన డిస్‌ప్యూట్ వచ్చినా కోర్టుకు వెళ్లడానికి లేదని చట్టాలు చేస్తున్నారు. Clause 11, is not only barring the jurisdiction of judiciary but limiting the democracy itself. తమకు తెలుసు ఫండమెంటల్స్. మీరు పెట్టిన డెమాక్రెటిక్ విధానమైనా నిలవాలంటే జుడీషియరీకి ప్రాధాన్యత ఉండాలి. జూరిస్‌డిక్షన్ తీసివేస్తే డెమాక్రసీ దెబ్బ తింటుంది. అందువల్ల సివిల్ కోర్టులకు జూరిస్‌డిక్షన్ ఇవ్వాలని నేను మనవిచేసున్నాను. ఇక్కడ పెట్టిన ప్రొవిజన్స్‌కు స్టేటుమెంటు అఫ్ ఆబ్జెక్ట్స్ అందు రీజన్సుకు తేడా కనిపిస్తున్నది. చట్టాలను వ్రాసేటప్పుడు సరిగా చూడరేమోనని నా అనుమానం. ఆబ్జెక్ట్సులో వర్కర్స్‌కు రైట్సు కన్‌ఫర్ చేయడం అని చెప్పారు. వర్కర్స్ అనే పదం వాడారు. బిల్లులో ఆ పదం లేదు. వర్కర్స్ అంటే పరిశ్రమలలో పని చేసే వారు అనేకమంది వస్తారు. నేను సూచించినట్లు హౌస్‌లెస్ పూర్ అంటే అర్బన్, రూరల్ అనే తేడా లేకుండా అందరూ వస్తారు ఇందులోనికి. కాంప్రెహెన్సివ్‌గా ఉంటుంది. ఇండ్లులేని పేదవారందరికి వర్తింపచేసినట్లు అవుతుంది. సంఘంలోని పేదవారందరికి వర్తింపచేసినట్లు అవుతుంది. సంఘంలోని పేదవారికి ఉపకారం చేసిన చట్టం అవుతుంది. కాంప్రెహెన్సివ్‌గా చేయడానికి ప్రభుత్వం వారు జాయింటు సెలక్టు కమిటీలోనైనా ఉన్న లోపాలు సరిదిద్దుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, చాలా సంతోషం. 27 సంవత్సరాలైన తరువాతనైనా పేదవారున్నారని ప్రభుత్వ దృష్టికి వచ్చినందుకు. నేను ఈ బిల్లును వెల్‌కం చేస్తున్నాను. ఇక్కడ రూరల్ ఏరియాల గురించి మాత్రమే చెప్పారు. అర్బను ఏరియాలను కూడా ఇంక్లూడ్ చేయాలని నేను అంటున్నాను. హౌస్‌లెస్ ఉన్నప్పుడు పల్లెలలోను పట్టణాలలోను కూడా ఉండవచ్చు. ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములున్నాయో వాటిని పెద్దవారు ఎకరాలకు ఎకరాలు కాజేస్తున్నారు. వారినుంచి ప్రభుత్వ భూములను తీసుకుని ఇండ్లులేని వారికి ఇవ్వాలి. ప్రతి మనిషికి ఇల్లు అనేది ఉండాలి. తల దాచుకోవడానికి ఇల్లు ఉండాలి. ఎన్ని సంవత్సరాలగానో పేద వారు వేసుకున్న ఇండ్లనుంచి వారిని లేవగొట్టిన ఘటనలున్నాయి ప్రభుత్వ భూములో వారికి పట్టా చేయాలని మనవిచేస్తున్నాను. వెంకటరత్నంగారు చెప్పినట్లు, వీటిని వారు అమ్ముకోడానికి లేకుండా క్లాజు పెట్టారు. వారికి రక్షణ ఇవ్వడానికి తెచ్చిన క్లాజు ఐనప్పటికి అంతమాత్రంచేత కాదు. పేదవారికి రక్షణ ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. చక్రధరరావు :—అధ్యక్షా, ఈ బిల్లు తీసుకురావడం మంచిది. రూరల్ ఏరియాలలో మాత్రమే కాకుండా అర్బన్ ఏరియాలలో కూడా ఈ సమస్యలు చాలా ఉన్నాయి. రూరల్ ఏరియాలలో తక్కువ. జాయింటు

సెలక్టు కమిటీ వారికి నేను సూచించేది ఏమటంటే- అర్బన్ ఏరియాలు కూడా ఇందులో చేర్చేట్లు చూడాలని. భూమిలేని పేదలంటె చాలామంది గుమాస్తాలు, హమాలీలు, రిక్షా పుల్లర్స్, కార్మికులు వంటి వారున్నారు. వారందరూ గుడిసెలు వేసుకుని పురపాలక సంఘ స్థలాలలో ప్రభుత్వ సర్వే నెంబర్లలో ఉన్నారు కొంత ధనిక వర్గం వారున్నారు, అక్కడ కొట్లాటలు జరుగుతున్నాయి హైదరాబాదులో చూస్తున్నాం. పురపాలక సంఘాలలో చూస్తున్నాం. వారికి అవకాశం వచ్చేట్లు చూడాలి. ధర ఎంత అనేది ఎవరు నిర్ణయిస్తారు? భూములు కలిగిన వారు నిర్ణయిస్తారా? ప్రభుత్వం నిర్ణయిస్తారా? ప్రభుత్వం పరిశీలనచేసి అక్కడి పరిస్థితి బట్టి ధర నిర్ణయించినట్లయితే బాగుంటుంది. లేకపోతే చాలా చిక్కులు వస్తాయి. భూస్వామి నిర్ణయంచేస్తే ఎక్కువగా చేస్తాడు, 20-30 సంవత్సరాలుగా ఉండే వ్యక్తి ఖాళీ చేయవలసి వస్తుంది.

11-10a.m. కాబట్టి ఆ ధర ప్రభుత్వమే నిర్ణయించినట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. స్ట్రక్చర్సు ధర నిర్ణయించడం కూడా తగినంత నిర్ణయంచేయాలని వుంది. అది కూడా ప్రభుత్వమే నిర్ణయం చేయాలి. పట్టణాలలో సర్వే నంబర్సు ప్రభుత్వ ఆధీనంలో వున్నటువంటి వాటిని 20—30 సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకుని బీదవారున్న స్థలాలను ప్రభుత్వ రివిన్యూ డిపార్టుమెంటు కొంతమందికి పట్టాలు చేసినది, తదుపరి వారంతా కలిసి వెకేటు చేయించడానికి నిజామాబాదులో ప్రయత్నం జరిగింది. 30 సంవత్సరాలు ఆక్యుపై చేసుకుని వుండగా రివిన్యూ డిపార్టుమెంటు ఒక వ్యక్తికి పట్టాచేసి ఖాళీ చేయించడానికి పోలీసును తీసుకునివెళ్లే సమయానికి కాగితాలు తెప్పించి ఖాళీ చేయించకుండా చేశాము. అటువంటి తప్పుడు పనులు చేస్తే సరిదిద్దాలి. బీదలకు రక్షణ కల్పించాలని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. బి. తిరుమలయ్య (వికారాబాద్) :—అధ్యక్షా, ఈ బిల్లు చాలా సక్రమంగా వుంది. ఈ బిల్లు హౌసు మట్టుకే కాదు. 27 సంవత్సరాలు గడిచినది. ఏమీ అమలు కాకుండా వుండడం, యిప్పుడు ఈ బిల్లు పబ్లికును సంతృప్తి పరచడానికి పెట్టినారు. కాని దీనిని అమలు పెట్టడం మంత్రుల మీద ఆధారపడివుంది. అందరికీ వర్తింపచేయాలి. ఎందుకోసం అంటే బీదవారు అంటే అన్ని కులాలలో బీదవారున్నారు. వెనుకబడినవారిలో వున్నారు. రిక్షా సొసైటీస్, టాక్సీ సొసైటీస్ ఎంతోమంది వచ్చి హైదరాబాదు సిటీలో నివశిస్తున్నారు, గుడిసెలు వేసుకుని వున్నారు. భూస్వాములు కోర్టుకు పోయి ఆర్డర్సు తెచ్చి ఖాళీ చేయిస్తున్నారు. ఖాళీ చేయించకుండా ఆపుచేసి ఖర్చును ప్రభుత్వం భరించి యింతవరకు హరిజనులకు గిరిజనులకు కొన్ని యిండ్ల స్థలాలు యిచ్చి బిల్డింగ్సు కట్టి పట్టా ఫారమ్సు యిచ్చినట్లు వారికి యిస్తే చాలా మంచిగా వుంటుంది. తాలూకాలలో గందరగోళాలు జరుగుతున్నవి. చక్రధరరావుగారు చెప్పినట్లు ఇండ్ల స్థలాలు వుంటే గిర్దావరులకు పట్వారీలకు లంచాలు మేపి తమ పేర పట్టా చేయించుకుని తరువాత కోర్టుకు పోయి ఖాళీ చేయించడం జరుగుతున్నది. అట్లాంటివి కాకుండా గవర్నమెంటు దీనిమీద చర్య తీసుకుని హరిజనులకు గాని వెనుకబడిన తరగతులకు

మాత్రమే కాకుండా అందరికి కూడా యిండ్ల స్థలాలు తెచ్చుకొనడానికి కొంత స్థలం యిచ్చి పట్టా ఫారమ్సు యిచ్చి గవర్నమెంటు జాగాలు యిస్తామని చెబుతున్నారు. వాటిని ఖరీదు చేసి పట్టా ఫారమ్సు యిస్తే సక్రమంగా కొంతవరకు తలదాచుకొనడానికి జీవనోపాధి కలుగుతుంది. ప్రొద్దున్న లేచి రాత్రివరకు వర్షంలోను ఎండలోను కష్టపడి యింటికి వస్తే పండుకొనడానికైనా మనిషికి జాగా కావలసి వస్తుంది దానిని గురించి ఎవరైనాగాని హరిజనులు అనిమాత్రమే కాకుండా అందరికి అవకాశం కల్పించాలి. ఎందుకోసమంటే హరిజనులకు యిస్తామని చెప్పడము హరిజనులకు ఉపయోగపడడంలేదు. కొన్ని చోట్ల అందరికి కూడా కల్పించాలి. అన్ని కులాలు కలిసి వున్నారు. వారితోపాటు వీరికికూడా యిస్తే మంచిది. సెలెక్టు కమిటీవారు ఈ సూచనలను దృష్టిలో పెట్టుకుని సక్రమంగా సరిదిద్ది అమలు చేస్తారని ఆశిస్తూ ఈ బిల్లును బలపరుస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, మేము అంతా యిక్కడే వున్నాం. రెండువందలమంది విద్యార్థులు అఖిల భారత విద్యార్థి పరిషత్తు, హైదరాబాదు వారు యిక్కడకు వచ్చినట్లు యిప్పుడే బయటికి వెళితే తెలిసింది. వారందరిని పోలీసువారు పట్టుకొని పోయారు. వారిని విడుదల చేస్తే బాగుంటుంది. లేకపోతే యాజిటేషనుకు తోవతీస్తుంది. విడుదల చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—ఎందుకు జరిగిందో, ఏమిటో కనుక్కుంటాను. కారణం తెలుసుకుంటాను.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా. ఈ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఐతే యిందులో మొదటి విషయం యిళ్లు లేనివారికి యిండ్లు కల్పించడం అనే సూత్రం సక్రమంగా వర్తించలేదేమోననే అనుమానం, ఆస్థిలేక నిరుపేదలైనవారికి నివాసం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఆర్టికల్ 39 కూడా అదే చెబుతున్నది అందుచేత ఈ విషయాన్ని కొంతమందికేగాక అందరికి వర్తించే సూత్రాన్ని యిందులో అమలుపరచాలని నేను మనవిచేస్తున్నాను ఇందులో చేతిపనివారు అని నిర్వచనం వుంది. కేవలం చేతిపనివారు మాత్రమే గ్రామంలో వుండడంలేదు. ఈ పనులకు మించిన వారు యితర పనులుచేసే వారు కూడా గ్రామాలలో ఉంటున్నారు. అందుచేత మొట్టమొదట అందరికివర్తించేటట్లు యిండ్లు లేని వారందరికి అని నిర్వచనం చెప్పినట్లయితే ఈ క్లాజు అవసరం లేకుండా సర్వామోదకరంగా ఉంటుంది. అలా కానప్పుడు చేతిపనివారు అని వడ్రంగి, కమ్మరి, మంగలి, చాకలి, కుమ్మరి అని ఉదహరించారు. వీరు కాక చాలమంది యితర వృత్తిచేసేవారు ఎరుకలు ఏనాదులు, ఆక్రమణ దారులలో ఉన్నారు. వీరికి అక్విజిషన్ అక్టు ప్రకారం ప్రొవిజను కల్పించవచ్చునని ఒక మాట చెప్పవచ్చు. ఇప్పటికే ఆక్రమించుకొని ఉంటే వారు నివాసం చేస్తున్న భూములు వదలాల్సిన అవసరం లేకుండా అక్కడికక్కడే ఆ వ్యవహారం సెటిల్మెంటు ఔతుంది

కాబట్టి వాటిని కూడా యిందులో చేర్చాలని మనవిచేస్తున్నాను. వ్యవసాయ దారుడు అనే విషయాన్ని నిర్వచనం చెప్పేటప్పుడు కూడా అది ఒక రకమైన చిక్కుకు దారితీసే పరిస్థితి కనిపిస్తున్నది. ఆ విషయం కూడా అంత క్లియరుగా లేదని నేను మనవిచేస్తున్నాను. అందుచేత వీటన్నిటికి పరిష్కార మార్గం ఒకటే. మనం హరిజనులకు షెడ్యూల్డు తరగతులకు షెడ్యూల్డు ట్రయిబ్సుకి లాండ్ అక్విజిషన్ ద్వారా యిండ్లవసతి కలుగచేయడానికి యిదివరలో ఒక చర్య తీసుకున్నాం దానితో పాటు మినహాయించి మిగిలిన వారికి మాత్రం అనుకుంటే అది ఒక పద్ధతి. ఆక్రమణదారులు ఎవరైనప్పటికి ఇండ్లులేనివారు భూమిలేనివారు ఆస్థిలేనివారు అయితే వారందరికి వర్తిస్తుందని ఒక మాట చెబితే ఈ మూడు నిర్వచనాలు అనవసరం. ఈ మూడు క్లాజులు ఎత్తివేసినప్పటికి యిబ్బందిలేదు. రాజ్యాంగంలో పొందుపరచి ఉంది బీదవారికి సహాయం చేయాలనేది, బీదవారు ఏ తరగతికి చెంది నప్పటికి కూడా అతనికి నివాస భూమి లేనప్పుడు మనం నివాస వసతి కలుగచేస్తామని సిద్ధాంతాన్ని అంగీకరించిన తరువాత దీనిని ఒకరికి ప్రత్యేకం అని విడదీయాల్సిన అవసరం లేకుండా చేయాలి అలా అయినట్లయితే సర్వామోదకరంగా ఉంటుంది. మనందరం గ్రామ ప్రాంతాలనుంచి వచ్చినవారు. హరిజనులకు గిరిజనులకు మాత్రమే యిండ్లు కట్టుకొనడానికి స్థలం యిచ్చి తక్కినవారికి లేకపోతే మాకు హక్కులేదా, యిందులో కేటిగరీలు ఎందుకు లేనివారందరూ ఒకటే, ఎందుకి అన్యాయం చేస్తున్నారని విమర్శించడం గ్రామాలలో అత్యధికంగా ఉంది. అందుచేత ఈ విషయాన్ని సర్వామోదకరంగా ఉంచాలి. ఈ బిల్లు తీసుకు వచ్చే దానికంటె మరొక బిల్లు తెచ్చేదానికంటె యీ బిల్లునే అందరికి వర్తించే విధముగా చేయాలని నేను హృదయపూర్వకముగా మనవి చేస్తున్నాను. తరువాత యిది కేవలం గ్రామ ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తుంది. పట్టణ ప్రాంతాల గురించి ఏమి చేయబడినది ? నాకు బోధ పడడం లేదు. పట్టణ ప్రాంతాలలో ఈటువంటి పరిస్థితులుంటే వారికి వర్తించేటట్లు చూడాలి. ప్రభుత్వ భూములకు కొంత మినహాయింపు అవసరం అయినప్పటికి కూడా నిరుపయోగంగా చాలా కాలంగా హడావుడిగా పడి వున్నప్పుడు ప్రభుత్వానికి చెందిన ఖాళీ స్థలాలలో గుడిసెలు వేసుకున్నప్పుడు అసైనుమెంటు యివ్వకుండా యిబ్బందులు పెడు తున్నారు. ఉదాహరణకు పి. డబ్ల్యు. డి. కి సంబంధించి కాలువగట్లన విశాలమైన స్థలాలు అనేక చోట్ల ఉన్నవి. అక్కడ పాకలు వేసుకుని నివశిస్తున్నారు. అనేకమంది బీదవారు యిండ్లవసతి లేకపోయినా నివాస వసతి లేకపోయినందువల్ల కనీసం పాకైనా వేసుకుని జీవించుతున్నారు. దానికి పి. డబ్ల్యు. డి. వారు అభ్యంతరం పెడుతున్నారు. సంవత్సరానికి ఒకసారి లేపేస్తున్నాం అంటారు. ఒక నోటీసు యిస్తారు. పి. డబ్ల్యు. డి. సూపర్ వైజరు పోయి తలో కాస్త వసూలు చేసుకోవడం తిరిగి అలాగే ఉండనీయడం జరుగుతున్నది. ఈ కారణాల వల్ల అక్కడ వున్నవాడికి సుఖములేదు. ప్రభుత్వం ఆ స్థలాలను వినియోగించే పరిస్థితి కనిపించడం లేదు

11.20 a.m. ఈ రెండూ కాక పి. డబ్ల్యు. డి. గ్రౌండ్సు పెద్ద విశాలమైన ప్రాంతాలు వున్నాయి, పి. డబ్ల్యు. డి పర్పసెస్ కి ఉపయోగపడని ప్రాంతాలలో యిళ్ళు

వేసుకొంటే వాటికి పట్టా యివ్వడానికి అవకాశము కల్పించాలని మనవి చేస్తున్నాను. దీనిలో చెప్పిన ఒక కేటగిరీ ప్రకారము కొన్ని చోట్ల పశువుల క్షేత్రము అని వుంటుంది అక్కడ పశువులు నిలువవు. నిలువవలసిన అవసరము వుండదు. అక్కడ యిళ్ళు వేసుకొంటే అవి యిళ్ళ స్థలాల చోటుగా కన్పించడము లేదు. డెల్టా ప్రాంతాలలో అక్కడక్కడ ఫిషరీస్ గ్రౌండ్సు వున్నవి. అవి చాలా విశాలముగా వుంటాయి. వాటిల్లో మురికి నీళ్ళు వుంటాయి తప్ప అవి ఏ పర్పస్‌కి ఉపయోగపడ్డము లేదు. అటువంటి చోట్ల యిళ్లు వేసుకొంటే అసైన్‌మెంటు యివ్వకుండా యిబ్బంది పెడుతున్నారు. వీటికి రెవిన్యూ బోర్డు కేటగరైజు చేసి అంగీకరిస్తే తప్ప యీ యిళ్ళలో నివసించే దానికి అవకాశము లేకుండా వుంది. టాంక్ బండ్స్ చాల విశాలమైన ప్రాంతాలు వున్నవి. అలాంటి చోట యిళ్లు వేసుకొంటే శాశ్వతముగా పట్టాలు యివ్వడానికి అనేక యిబ్బందులున్నవి. ప్రభుత్వానికి అవసరముగా కన్పించని ప్రభుత్వ భూములలో ఆక్రమణదారులు వుంటే వారికి వెంటనే పట్టాలు యిచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను స్థలము ఉన్నప్పుడు సెంటు ఆక్రమించారా? 10, 20 గజాలు ఆక్రమించారా అనే వివాదము వుంది. ఏదైనా కొంచెము భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా సెంట్రల్ గవర్నమెంటు అభిప్రాయము మేరకు 150 గజాల స్థలానికి అయినా సొంతదారుగా చేయడం అవసరము. అంత స్థలము లేకపోతే ఆ ప్రక్కన ఉన్న భూమిని కొంత కలిపి 150 గజాల యిచ్చి యిల్లు వేసుకొనే వసతిని కల్పించడము మంచిది. ఇళ్లు స్థలాలు లేనివారికి ప్రభుత్వము యిస్తున్నదనే అభిప్రాయాన్ని కలుగచేయడానికి సెలక్టు కమిటీలో ఆలోచించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను జై హింద్.

Sri A. Sriramulu - On a Point of Order-according to the rules of procedure nobody should say "Jai Hind", Sir.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, ఈ బిల్లు పేదవారికి కొంత ఆశాజనకముగానే వుంది. వెంటనే నిరాశకూడ ఉంది. త్రాగడానికి నీరు యివ్వని ఈ ప్రభుత్వము వుండడానికి, గుడిసెలు వేసుకోనడానికి స్థలాలను యిప్పిస్తున్నారు. మంత్రిగారికి బాగా తెలుసు. ఇన్ని ప్రణాళికలు అయినా గ్రామాలలో మనము త్రాగటానికి నీటిని యివ్వలేకపోతున్నాము. గుడిసెలకు స్థలాలు యిచ్చే పరిస్థితికి ప్రభుత్వము వచ్చినదని అనుకున్నా ప్రజలలో నిరుత్సాహము మాత్రము అట్లాగే వుంది. చాల ప్రాంతాలలో వ్యవసాయ భూములలో యిళ్లు వేసుకొనిన పరిస్థితి వుంది. అటువంటి భూములకు లాండ్ రెవెన్యూ మాఫ్ చేయవలసిన అవసరం వుంది. కాని రైతు ఎన్నిసార్లు చెప్పుకొన్నా లాండ్ రెవెన్యూ రద్దు కాలేదు. ఇళ్లు కట్టుకొన్న భూములకు కూడ లాండ్ రెవెన్యూ వసూలు చేస్తూనే వున్నారు. ప్రభుత్వము ఈ బిల్లును ఆధారముగా తీసుకొనివచ్చినది. ఈ విషయాన్ని నోట్ చేసుకొని జాయింట్ సెలక్ట్ కమిటీలో దీనిని పరిశీలించాలని కోరుతున్నాను. చాల గ్రామాలలో ఇళ్లు కట్టుకొన్న పరిస్థితులున్నాయి. తెలంగాణా ప్రాంతంలో వ్యవసాయ భూములలో యిళ్లు కడితే నేరము. దానికి పెనాల్టి వేసే పద్ధతి వుండేది. ఆ పద్ధతిని ఇంతవరకు మార్పు చేయలేదనుకుంటాను. అందువల్ల

వ్యవసాయ భూముల్లో యిళ్లు కట్టుకొంటే ఆ భూములకు లాండ్ రెవెన్యూ లేకుండా చేయడం గురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. అగ్రికల్చర్ లాండ్స్‌ని ఇళ్లు కట్టుకోడానికి తీసుకొనే పరిస్థితులలో దానిపైన లాండ్ రెవెన్యూ రద్దు చేసే అవకాశము బిల్లులోనే వుండాలని మనవిచేస్తున్నాను. గ్రామస్థాయిలో గ్రామ కంఠాలు పెట్టబడినవి. అవి ఈ రోజున ఎక్కడా లేవు. ఒక గ్రామం నుంచి ఇంకొక గ్రామానికి వెళ్లే బాటలుకూడ లేని పరిస్థితులున్నవి. సహాయం చేయాలనుకొంటే ఆక్రమించినవారిని అట్లాగేవుంచి వారికి పట్టాలు యివ్వడమే కాకుండా భూములు లేని పేదలకు పెద్ద, చిన్న గ్రామము అనే విచక్షణ లేకుండా అన్ని గ్రామాలలోను ఈ అవకాశముకు కలుగచేయాలి. ఎన్నో గ్రామాలలో గుడిసె వేసుకొనే అవకాశముకూడ లేనివారు చాలమంది వున్నారు. ఒక స్కీము ఏర్పాటు చేసుకొని ఆ స్కీము లోపల ప్రతి గ్రామములోను కొంప, గోడు లేని వారికి సైటు యివ్వాలని నిబంధన పెట్టుకొని స్థలాలను యిచ్చే ఏర్పాటు చేయాలి. ఆక్రమించినవారిని రెగ్యులరైజు చేయడానికి బిల్లును తీసుకువస్తూ, సెలక్టు కమిటీలో ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. గ్రామానికి ఆనుకొని వున్న భూములను అక్వైర్ చేసి పేదవారికి స్థలాలు యిచ్చే దానికి ప్రయత్నము చేయాలి. తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో కొన్ని భూములు వున్నాయి. వాటిని 20,30 సం.లుగా ఆక్రమించి వున్నారు గ్రామ పంచాయతీలు కొన్ని కేసులు పెడుతున్నాయి. అది గవర్నమెంటు లాండ్ అయినప్పటికి పంచాయతీలు తీసుకోవాలనుకుంటే కలెక్టరుకు ప్రొపోజల్ పంపించాలి. ఆ స్థలాన్ని గ్రామ పంచాయతీకి యిచ్చినట్లు కలెక్టరు ఆర్డరు వేయాలి అప్పుడు గ్రామ పంచాయతీ స్థలం అవుతుంది. గ్రామ పంచాయతీ స్థలము కానపుడు ప్రభుత్వ స్థలముగానే గుర్తించాలి. ప్రభుత్వ భూమి కనుక ఆ స్థలములో వున్న వారిని ఆ స్థలాలను దఖలు పరచడానికి ప్రభుత్వము పూనుకోవాలి, మంత్రిగారికి ఇందాక కోపము వచ్చినది. ఆ సూత్రాల పథకముగా చేయవద్దని మనవిచేస్తున్నాను. సెంట్రల్ యూనివర్సిటి సందర్భంలో వ్యతిరేకిస్తూ విద్యార్థులు వస్తే ఇందాక అసెంబ్లి ఆవరణలోనే లాటిచార్జి జరిగింది. ఇటువంటి పరిస్థితులకు దారి తీస్తున్న ప్రభుత్వ విధానం అంత మంచిది కాదు. ప్రజలకు అపకారం చేస్తున్నామని కృష్ణారావుగారు సహిస్తున్నారు. అబద్ధమయినా మంచిమాటలతో చేయడం మంచిది. లాటిచార్జి ఎందుకు చేస్తారని అడుగుతూ శలవు తీసుకొంటున్నాను.

11.30a.m శ్రీ వంకా సత్యనారాయణ .—అధ్యక్షా, ఈ సమస్యను చట్టబద్ధంగా పరిష్కరించాలని యిప్పటికైనా ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగి ఈ బిల్లు తెచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ప్రభుత్వానికి అమాంతం బుర్రలోకి ఆలోచన వచ్చి బిల్లు ప్రవేశపెట్టటం జరగలేదు. ఎగ్రికల్చర్ లేబర్ యిండ్ల స్థలాలు లేనివారు అనేకచోట్ల యిండ్ల స్థలాలను ఆక్రమించి అక్కడ్నుంచి కదలము. యిది మా బర్త్ రైట్ అని కూర్చోవటం. పోలీసువారు, వారి యిండ్లు పీకివేయటం, అరెస్టులు చేయటం జైళ్లలో పెట్టటం వంటి పనులు గత

15, 20 సంవత్సరాలనుండి జరుగుతూవుంటే యిప్పటికైనా వారికి యిండ్ల స్థలాలు యివ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి కల్గటం సంతోషం. కాని బిల్లు చదివితే ఇదొక మొక్కుబడిగా తెచ్చినట్లు కన్పిస్తున్నది. దీనిలో ప్రమాదకరమైన క్లాజు ఒకటి పెట్టారు. క్లాజు 1 లో అధికారం యిచ్చి క్లాజు 2లో ఆ అధికారం తీసేశారు. టెనెంట్ లాండ్‌లో యిల్లు కట్టుకొంటే అతనికి టెనెన్సీ రైట్ పోతే యిల్లుకూడా పోతుందని వ్రాశారు. నాగిరెడ్డిగారు చెప్పినట్లు టెనెంట్ అనేవాడు-తెలంగాణా లో ప్రొటెక్టెడ్ టెనిన్సీ వుంది కనుక తెలంగాణాలో వున్నాడు కాని-ఆంధ్రలో ఆన్ రికార్డ్ ఒక టెనెంట్ లేడు. చాల చోట్ల ఎగ్రికల్చరల్ లాండ్‌లో యిండ్లు వేసుకున్న వారు లక్షలమంది వున్నారు. ఈ క్లాజు వల్ల యిండ్లువుండే, హక్కు పోయింది ప్రకటన చేయగానే యిండ్లు పీకేస్తారు దొంగ తనానికి వెళ్లి తాకా ఊదినట్లుగా టెనెంట్ కాకపోతే యిండ్లు పీకేయండి అని ఈ క్లాజు వల్ల చెప్పటం జరుగుతున్నది. సెక్షను 4 సబ్ సెక్షను 2 లో వ్రాశారు, భూమిపోతే యిదికూడా పోతుందని, టెనెంట్ పొలం తీసికోవటం వేరు, కాపురం వుండే స్థలం తీ కోవటం వేరు. కొండనాలుకకు మందు వేస్తే వున్న నాలుక పోయినట్లుగా ఈ క్లాజువల్ల వున్న స్థలం కూడా పోతుంది దీనిని మంత్రిగారు సీరియస్‌గా ఆలోచించాలి. మొత్తం భారతదేశానికి ఆధారంగా వుండే బిల్లు కేంద్రంలో ప్రవేశ పెట్టారు, దానిని అక్కడ అమలు జరిపారు ఆలిండియా కాంగ్రెసు కమిటీ వారు. ఆలిండియా కాంగ్రెసు నాయకులు ఆవశ్యమైన యిటువంటి బిల్లును ప్రతిరాష్ట్రం లోనూ తీసుకు రావాలని మీకు రికమండ్ చేశారు. ఆ బిల్లును తెప్పించుకొని స్టడీ చేయండి. డబ్బు ఖర్చువుతుందని అనకోకుండా సెలక్టు కమిటీని కేరళ పంపి స్టడీ చేయించండి. అక్కడ కమ్యూనిస్టు గవర్నమెంటు వుంది. అచ్యుత మీనన్ ముఖ్యమంత్రిగా వున్నారు. వెళ్లకూడదు అని అనుకోకండి, ఎక్కడవుంచి వున్నా మనం స్వీకరించవచ్చు. టెనన్సీ ఆన్ రికార్డు లేకపోతే తొలగించవచ్చు అని వార్నింగ్ యిచ్చినట్లుగా ఈ క్లాజువుంది. దానిని రిమూవ్ చేయండి ఈలోగా ఆర్డినెన్స్ తెచ్చే అవకాశం లేదు కనుక ఎసెంబ్లీ అయిన తర్వాత ఆర్డినెన్సు తీసుకోండి. కొన్ని మినహాయింపులు పెట్టారు. హైదరాబాదు మునిసిపాలటీకి మినహాయింపువుంటే అర్థంచేసుకోవచ్చు కొన్ని మున్సిపాలిటీలు అంటే మిగిలినవన్ని ఎంత పెద్ద మునిసిపాలిటీలని ? చాలా చోట్ల డెవలప్‌మెంట్‌కు అడ్డంరాని ప్రాంతాల్లో యిండ్లు వేసుకున్న వారు వున్నారు. మేజర్ మునిసిపాలిటీలల్లో లక్షలాది ఎగ్రికల్చరల్ లేబర్, ల్యాండ్‌లెస్ పూర్, రిక్షావాలాలు యిండ్లు వేసుకొని వున్నారు. వారికిది వర్తించదని అంటున్నారు వారికి కూడా వర్తింప చేయాలి. జంటనగరాలలో మినహాయింపు చేయటం న్యాయమేకాని మిగిలిన మునిసి పాలిటీలలో అభ్యంతరం కానిచోట్ల యిండ్లు వేసుకొన్న వారికి కూడా ఈ అవకాశం ఉండాలి. దేవస్థానం భూములలో యిండ్లు వేసుకొన్న వారు వున్నారు. వాటికి కూడా ఇది వర్తింప చేయాలి. నర్సాపురం మునిసిపాలటీ నిజంగా మునిసిపాలిటీయా? భీమవరం మునిసిపాలిటి ఒక మునిసిపాలిటియా ? బందరు మునిసిపాలిటీ ఏమంత

పెద్ద మునిసిపాలిటి ? అటువంటి మునిసిపాలిటీలలో అభ్యంతరం లేనిచోట్ల యిండ్లు కట్టుకొని 10, 20 సంవత్సరాల నుండి ఉంటున్న లాండ్ లెస్ పూర్ కు యిస్తున్న రక్షణ ఏమిటి? ఆ మునిసిపాలిటీలకు యిది వర్తించదని చెప్పటం వారి రైట్‌ను తీసివేయటమే ఎన్నికల్లో మీకు యిండ్ల స్థలాలు యిస్తాం. భూసంస్కరణలు తెస్తాం అని వాగ్దానాలు చేశారు. యిండ్లులేనివారికి యిండ్లు ఇవ్వాలని ఆలోచన నిజంగా వుంటే యిలాంటి అడంకులు పెట్టకు. యిప్పుడైనా ఈ రిస్ట్రిక్షన్ తొలగించండి. ఇదిజాయింట్ సెలక్టు కమిటికి వెడుతుంది. కనుక అక్కడ క్షుణ్ణంగా పరిశీలించండి, కేరళబిల్లును కూడా పరిశీలించి యిండ్లు లేనివారికి యిండ్లు యిప్పించే ఈ బిల్లును పూర్తిగా తీర్చిదిద్దాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ యం. వి. కృష్ణారావు :—అధ్యక్షా, ఈ బిల్లును పేదవారికి సహాయం చేయాలని ఉద్దేశంతోనే ప్రతిపాదించటం జరిగింది. చాలా కాలంగా యిండ్లు వేసుకొని. దానిపై హక్కు లేకుండా బెదిరింపబడుతూ పెనాల్టీలు కట్టుకొంటూ కష్టాలకు గురి అవుతున్న పేదలకు హక్కు యివ్వటానికి ఈ బిల్లును ప్రతిపాదించటం జరిగింది. ఏ బిల్లును అభినందించని శ్రీ సి.వి.కె. రావుగారు ఈ బిల్లును ప్రతిపాదించినందుకు అభినందించినందుకు వారిని అభినందిస్తున్నాను వారు ప్రతి బిల్లును వ్యతిరేకిస్తూ ఉంటారు. ఈ బిల్లును బలపరిచారు.

శ్రీ సి. వి. కె. రావు :—నిజం చెబితే తప్పా ?

శ్రీ యం. వి. కృష్ణారావు :— ఈ నాడైనా నిజం ఒప్పుకొన్నందుకు సంతోషం. దీనిపై గౌరవ సభ్యులు 12 మంది మాట్లాడారు. గౌరవ సభ్యులు చేసిన సూచనలూ దృష్టిలో పెట్టుకొని సెలక్టు కమిటీలు నిర్ణయాలను తీసికొంటామని మనవిచేస్తున్నాను అర్బన్ ఏరియాస్ కి కాకుండా రూరల్ ఏరియాస్ కు పెట్టారన్నారు. అర్బన్ ఏరియాస్ డెవలప్ కావలసివుంది, కనుక అక్కడ పట్టాలు యిస్తే అర్బన్ డెవలప్ మెంటు కు చిక్కువస్తుందేమో ? డెవలప్ మెంటుకు అభ్యంతరం లేకపోతే యివ్వటానికి అవకాశం వుంటుందేమో జాయింట్ సెలక్టు కమిటిలో పరిశీలిస్తాం. శ్రీరాములుగారు ఫ్రీ ఆఫ్ కాస్ట్ ఇవ్వాలన్నారు. ఓనర్ కు కొంత యివ్వాలి వుంటుంది ఎంత యివ్వాలనేది సెలక్టు కమిటీలో పరిశీలించవచ్చునని మనవి చేస్తున్నాను. పోతే వెంకటరత్నం
11-40 a.m. గారు హౌస్ లెస్ పూర్ అని పెట్టండి అన్నారు, ఆ సూచన బాగానే వుంది, సెలక్టు కమిటీలో దాని గురించి పరిశీలన చేస్తామని మనవి చేస్తున్నాను యితర సూచనలు పెద్దలందరు చేశారు. టెనెంట్సు గురించి సత్యనారాయణగారు చెప్పారు. టెనంట్ ల్యాండు కాదు అతని ఇల్లు వుండడానికి లేదు, టెనంటు అన్నప్పుడు ఆ స్థలం పోతుంది గాబట్టి అది పరిశీలన చేయవలసి వుంటుంది.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఆన్ రికార్డు తెలంగాణాలో గాకుండా ఆంధ్ర ఏరియాలో టెనంటు అనేవాడు వున్నాడా, ప్రభుత్వము వద్ద, అక్కడ రెండున్నర కోట్లు వున్నారు.

శ్రీ యం. వి. కృష్ణారావు :—సత్యనారాయణగారు వెస్టు-గోదావరికి చెందిన వారు వారికి అన్ని తెలుసు, అది మనము పరిశీలన చేద్దాము, ఏ విధంగా చేయాలనేది జాయింటు సెలక్టు కమిటీ పరిశీలన చేస్తుంది. ఈ సూచనలను దృష్టిలో పెట్టుకొని సెలక్టు కమిటిలో సవరణలు చేసేదానికి ప్రయత్నాలు చేస్తాము. అందుకని యిది సెలక్టు కమిటీకి రెఫర్ చేయాలని మూవ్ చేస్తున్నాను.

శ్రీ సి వి. కె. రావు :—కృష్ణారావుగారు సెలక్ట్ కమిటిలో వున్నారు. కాబట్టి అర్బన్ ప్రాంతాలలో వున్న కొంపలు లేనటువంటి వారికి యితరత్రా వుపయోగపడని భూములు వారికిచెందేటట్లు హామీ యిస్తారని నేను భావిస్తున్నాను.

శ్రీ యం. వి కృష్ణారావు :—సెలక్టు కమిటీలో సి. వి. కె. రావుగారు వున్నారు, అక్కడ పరిశీలన చేద్దాం.

Mr. Deputy Speaker :—The Question is :

"That this House concurs with the Legislative Council in setting up a Joint Select Committee consisting of the following 15 members of the Legislative Assembly and five members of the Legislative Council to consider the Andhra Pradesh Occupants of Homesteads (Conferment of Ownership) Bill, 1974 :

1. Sri J. Vengala Rao, Chief Minister
2. Sri M. V. Krishna Rao, Minister for Education.
3. Sri A. Bhagavantha Rao.
4. Sri M. Tulasidas.
5. Sri Kota Ramaiah.
6. Sri D. Prakasham.
7. Sri N. Narasappa.
8. Sri P. V. Chowdary.
9. Sri H. Satyanarayana Rao.
10. Sri A. Punna Reddi.
11. Sri K. Jitendra Reddi.
12. Sri B. Rama Sarma.
13. Sri S. Papi Reddi.
14. Sri C. V. K. Rao.
15. Sri Karanam Ramachandra Rao.

The motion was adopted and the Bill was referred to Joint Select Committee.

THE ANDHRA PRADESH URBAN AREAS (DEVELOPMENT) BILL, 1974.

The Minister for Municipal Administration (Sri Chella Subbarayudu :—Sir, I beg to move :

" That the Andhra Pradesh Urban Areas (Development) Bill, 1974 (as reported by the Joint Select Committee) be taken into consideration. "

Mr. Deputy Speaker :—Motion moved.

Sri A. Sreeramulu :—Sir, this is a Bill consisting of II chapters with 64 clauses. Along with the Report of the Select Committee a copy was supplied to us only yesterday. I invite your attention to Rule 102 of the Rules of Procedure which says " that any member may object to the report being so taken into consideration if a copy of the report has not been made available for the use of members two days before the day on which the motion is made and such objection shall prevail, unless the Speaker allows the report to be taken into consideration. "

If the Minister is really interested, there should be some purposeful discussion How can we go through the Bill now and understand the implications. Unfortunately the Minister has not chosen to supply notes on clauses. Now the Bill is placed for the consideration of the House. The members naturally expect some notes on clauses. I do not know as to why they object to this. Such explanatory notes have not been made available. We don't know the intention of the various provisions that have been put in the clauses. It is not even 24 hours that the Bill copies are supplied to us. So, this Bill cannot be taken up to-day.

(Mr. Speaker in the Chair)

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, యిక్కడ లెఫ్ట్ ఓవర్ బిజినెస్ వుంది. కొజ్జాల బిల్లు అన్ క్లెమ్డ్ ప్రాపర్టీ రెండు వున్నవి, ఉన్నట్లుండి అవి మాయ మైపోయినవి. అలా ఎందుకు అయిందో తెలియదు. బిజినెస్ అడ్వయిజరీ కమిటీ నిన్న ఒక డిసిషన్ తీసుకొని వుండవచ్చు యీ రోజు అర్బన్ డెవలప్ మెంటు బిల్లు తీసుకోవాలని. ఉన్నట్లుండి యిన్ని క్లాజెస్‌తో యింత పెద్ద బిల్లు పెట్టడం జరిగింది. అమెండుమెంటు బిల్లు అయితే రెండు మూడు క్లాజులు వుండేవి నిన్న వుదయం పెట్టారు. 24 గంటల టైము కూడా లేదు. జాయింటు సెలక్టు కమిటీకి పోయింది మార్పులతో చేర్పులతో సభ ముందు పెట్టి వుండాలి. అటువంటిది జరుగలేదు, పైగా జాయింటు సెలక్టు కమిటీ నుండి వచ్చినప్పుడు యింకా విస్తృత రూపములో వచ్చి వుండవచ్చు. అంతకు ముందు వున్నదాని కంటే—పరిధి ఎక్కువ అయి వుండవచ్చు, దాని వుద్దేశాలు పెరిగి వుండవచ్చు, అటువంటప్పుడు ఆబ్జెక్ట్సు అండ్ రీజన్సు స్టేటుమెంటు వెనుకాల

అంటించి వుండాలి. అది కన్పించడము లేదు. ఈ నాలుగు పాయింట్సు దృష్ట్యా యీ చర్చను వాయిదా వేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, ఈ బిల్లు విషయములో శ్రీ రాములుగారు శ్రీనివాసులురెడ్డిగారు చెప్పారు, ఇన్ని క్లాజులు వున్నవి, ఏ విధంగా చూడాలి. 24 గంటల టైము కూడా లేదు, థరోగా స్టడీ చేస్తే గాని మాట్లాడడానికి లేదు. దీనిని వాయిదా వేయాలి. వాయిదా వేయక పోతే వాకౌట్ చేస్తాను.

శ్రీ సి. వి. కె. రావు :— హౌస్ ముందు బిజినెస్ అడ్వయిజరీ కమిటీ ప్రోగ్రాం పెడుతారు. దాని ప్రకారము మేము సిద్ధమై వుండాలి. బి.ఎ.సి. లో యిది పెట్టాలని నిర్ణయం చేసిన మీద వీటన్నింటి మీద సమగ్రంగా ఆలోచన జరిగిందో లేదో నాకు అర్థం కావడం లేదు. అక్కడ ఆలోచన జరుగుతుండాలి. ఎందుకంటే బి ఎ సి. లో లీడర్ ఆఫ్ ది హౌస్ అపోజిషన్ లీడర్సు వుంటారు అక్కడ యీ బిల్సు యీ రిపోర్ట్సు ఏమి పెడుతారో కొంచెం ముందుగా తెలియజేస్తారు, నాకు అర్థం కావడం లేదు. అది జరిగిన మీదట యిటువంటి సందిగ్ధ పరిస్థితులు వుంటే అక్కడనే కొంచెం అడ్డు తగులుతే యిక్కడ హౌస్‌కు వుపయోగపడుతుందేమోనని భావిస్తున్నాను. ఆ విషయం మీద తమరు కూడా కొన్ని నిర్ణయాలు తీసుకొంటారు గాబట్టి కొంచెం క్లారిఫికేషన్ ఛైరు నుండి యివ్వాలని తమరిని కోరుతున్నాను

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— 10, 11 హాలిడేస్, 12 వరకు ప్రింటు అయింది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— తొందరగా చేసుకోండి.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :— అందువల్ల 12 నాడు జాయింట్ సెలక్టు కమిటీ రిపోర్టు ప్రజంటు చేయడం జరిగింది. 13, 14 డిస్కషన్ అని బి ఎ.సి. లో నిర్ణయం అయింది, అందుకని యివాళ మూవ్ చేయడం అయింది.

శ్రీ వంకా సత్యనారాయణ :— బి. ఎ. సి. లో 13, 14 అని పెట్టడం కరక్టు. దాని ప్రకారం యిక్కడకు వచ్చింది. అంటే అర్థం రూల్సును బ్రేక్ చేసి కాపీస్ యివ్వకూడదు అని గాదు. యివాళ రేపు డిస్కస్ చేయడానికి బి. ఎ. సి. ఆమోదించింది. డిస్కషన్‌కు రెండు రోజులు ముందు పెట్టాలి. ఆ పని చేయలేదు. రూల్సుకు భిన్నంగా వ్యవహరించారు. అది దృష్టిలో పెట్టుకోవాలి. అధ్యక్షా, దీని దృష్ట్యా తమరు ఏమి నిర్ణయం చేసినా మేము కట్టుబడి వుంటాము.

Sri A. Sriramulu :—This is not the first time the lame excuse of delay is being advanced. When we decided upon in the B. A. C., the Minister in-charge, would have supplied copies of the Select Committee 2 days in advance. Now this is a lame excuse. You have to give a stiff ruling as far as this is concerned.

Mr. Speaker :—When the copies are supplied to you ?

Sri A. Sreeramulu :—Yesterday.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి నిన్న యిచ్చారు.

శ్రీ సి. వి. కె. రావు :—బి ఎ. సి. మొన్న మీట్ అయింది.

Sri A. Sriramulu :—This is highly objectionable. We won't be able to make any contribution to this. యిది అమెండుమెంటు బిల్లు గాదు ఒరిజినల్ బిల్లు.

మిస్టరు స్పీకరు :—సెలక్ట్ కమిటీకి రెఫర్ చేశాము, చేసిన తరువాత అది యిన్ టైములో పెట్టడానికి యిబ్బంది అన్నారు, హౌస్ లో పెట్టడానికి ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైం అడిగారు. We have permitted the Minister, if I remember right. 12 నాడు హౌస్‌కు ప్రజంటు చేస్తాము. టైము లేదు అనే మాటతో వచ్చారు. మొట్టమొదట బి. ఎ సి. లో 13, 14 నాడు టేకప్ చేస్తామని నిర్ణయం చేసుకున్నాము. I do realise the difficulty of the Members to go

11-50 a.m. through such a big Bill and an important Bill that too. Anyway there was less time for the members to go through this. I only advice the Hon. Members , Particularly the lady member to go through the Bill the whole day of to-day and tomorrow. All those members who want to go through the Bill can avail this day in going through the Bill and contribute their views tomorrow. So let us go with the Bill. The House as such is interested in passing this Bill. Many things have come up even yesterday in slum, clearance etc. Unless this is put on then statute we will not be able to go through. Sufficient care will be taken hereafter to see such things do not happen in future. I request the Members to bear and proceed.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఇప్పుడు స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జక్ట్స్ అండ్ రీజన్సు ఎంక్లోజు చేయలేదు. ఒకసారి సెలక్టు కమిటీకి వెళ్ళిన తరువాత మార్పులు చేర్పులుచేసే అధికారం జాయింటు సెలక్టు కమిటీకి ఉంది. ఎందుకని స్టేట్ మెంట్ ఆఫ్ రీజన్స్ అండ్ ఆబ్జక్ట్సు ఎంక్లోజు చేయలేదు ? ఆ బాధ్యత వారికిలేదా ?

Sri A. Sriramulu :—I have also requested that notes of clauses should be supplied to Members, because this is a Bill of 61 clauses. What exactly the object of the Government is ? We have to draw our own conclusions and presumptions. Is it not necessary to provide the notes when they are getting such a lengthy bill.

శ్రీ కె. రంగదాసు:—నిన్నను మూడు బిల్లులు మిగిలాయి. అవి పోస్టుపోను చేశారు.

మిస్టర్ స్పీకర్ :—యూనిక్స్ బిల్లు రేపు వస్తుంది రెండు బిల్లుస్ పోస్టుపోను అయినాయి. తరువాత శ్రీనివాసులు రెడ్డిగారు అబ్జక్ట్సు అండ్ రీజన్సు ఎంక్లోజు చేయలేదన్నారు. ఒరిజినల్ బిల్లుకు అవి ఉన్నాయి.

శ్రీ నలపరెడ్డి శ్రీనివాసుల రెడ్డి :—జాయింటు సెలక్టు కమిటీకి పోయిన తరువాత వారు మార్పులు చేర్పులు చేయవచ్చు. బిల్లు స్వరూపము బిల్లు పరిధికూడా పెరగవచ్చు. అటువంటప్పుడు ఎందుకని నిర్లక్ష్యంచేసి స్టేట్ మెంట్ ఆఫ్ అబ్జక్ట్స అండ్ రీజన్సు తీసివేశారు ?

Mr. Speaker :—That seems to be the practice. Many reports have come. You can peruse them. You can also see whether they have deviated so drastically to keep the Members in darkness. If you go to the report as such, many things have been mentioned even in this report.

Sri A. Sri Ramulu :—This Bill was first introduced sometime in April and for convenience sake so that we can understand what exactly are the objects of this Bill. That could have been appended. I request you, Sir, to give a ruling on that particular sugestion of mine. Notes on clauses should be given whenever a Bill is so lengthy, otherwise the members will not have any appreciation of the object behind a particular clause.

Mr. Speaker:—I don't hasten myself to give a ruling on these thing because many things have been brought up by Members not only now and previously also. The Rules Committee is there and in the last meeting. I have mentioned that we will have to review all the Rules in view of the experience we have gained. When we take up that we will thrash out al' those things, so that the Government and our office would confine to them.

శ్రీమతి జె ఈశ్వరీబాయి: — అధ్యక్షా ఇప్పుడు మెంబర్సు చెప్పినట్లుగా 61 క్లాజు లున్నాయి. నోట్స్ అండ్ క్లాజెస్ పెట్టలేదు. డిటెయిల్డుగా పోవాలి. యీరోజు చదివి రేపు డిస్కషనుకు కుదరదు. కాబట్టి ఇది 14 వ తేదీన తీసుకోవాలి.

శ్రీ వంకా సత్యనారాయణ:—అధ్యక్షా, యీ బిల్లు ఎన్నో ప్రిన్సిపులుతో కూడిన బిల్లు. ముఖ్యంగా యీ బిల్లు ఉద్దేశం మంచిదే. మన సెలక్టు కమిటీ వారు మంత్రిగారితో సహా కష్టపడి ఇతర ప్రాంతాలలో ఎలాగ ఇది అమలులో ఉన్నదో చూచి మార్పులు చేశారు. యీ బిల్లు అమలు చేయడంలో అసలు ఉన్న ఉద్దేశం ఉపయోగపడాలి కాని అమలు చేసే మెషనరి అంతాకూడా నామినేటెడ్ మెంబర్సుతో ఉన్న బాడిగా వస్తున్నది యీ బిల్లు ఉద్దేశం మంచిదయినప్పటికి యీ నామినేటెడ్ మెంబర్సు యీ బిల్లు ఆశయాలకు భిన్నంగా వుండడం వలన యీ బిల్లు ఉద్దేశాలను పాడుచేయడానికి అవకాశం ఉంది. అనేక కో-ఆపరేటివ్

సొసైటీలు, అనేక కార్పొరేషనులు చూస్తున్నాను. ప్రజలకు ప్రభుత్వముకు నష్టం వచ్చేట్లుగా అనేక సంస్థలు ఉన్నాయి. ఫ్రాడ్ ఎక్స్పోజు అవుతోంది. కోట్ల రూపాయలు విలువచేసే ఆస్థులు ఉన్నవాటికి యీ ఇండస్ట్రీస్‌కు లాభం కలిగే వట్లుగాను, ప్రభుత్వముకు వచ్చే డబ్బు రాబట్టడానికి సిన్సియరుగా కృషిచేసే వ్యక్తులను నామినేట్ చేస్తే అప్పుడు మన ఉద్దేశం యీ బిల్లు ఉద్దేశం సక్సెస్ అవుతుంది. ఇందుకు విరుద్ధంగా ఉన్నవారుంటే నష్టం కలుగుతుంది. మన ఆంధ్రప్రదేశ్‌లో ట్విన్‌సిటీస్, విశాఖపట్టణం, గుంటూరు, తెనాలి ఇండస్ట్రియల్ ఏరియాస్‌గా డెవలప్ అవుతున్నాయి. ఖమ్మం జిల్లా, మాచణుకు కూడా ఇండస్ట్రియల్‌గా డెవలప్ అవుతున్నాయి. ఎక్కడయితే ఇండస్ట్రీస్ పెట్టాలని లెటర్ ఆఫ్ ఇంటెంటు వస్తోందో అక్కడ చాలమంది బిజినెస్ చేస్తున్నారు. సమంత్
12.00 noon స్థలాలు కొనడం ఎక్కువ రేట్సుకు అమ్మడం యీ ఉద్దేశంతోటి డబ్బు స్పెక్యులేషనులో చాలామంది పెడుతున్నారు. దానిద్వారా టౌన్ డెవలప్‌మెంటు కానీయకుండా వాళ్లు వ్యాపారం చేసి ఎక్కువ లాభాలు తీసుకొని ప్రభుత్వానికే ఎక్కువ డబ్బుకు అమ్మే పరిస్థితులు ఉన్నాయి. నేను ఒక ఉదాహరణ చెబుతాను. మన మాజీ చీఫ్ సెక్రటరీగారు విశాఖపట్టణంలో డెవలప్ అయ్యే ఏరియాలలో కొన్ని పొలాలమీద ఈమధ్య ప్రభుత్వంవారు వెల్తుటాక్సు వేశారు. ఆయన సుమారు 50 లక్షల రూపాయలు వెల్తు టాక్సు కట్టవలసి వచ్చింది. ఒక వ్యక్తి అధికారంలో కూర్చొని ఏ ఏరియాలు డెవలప్ అవుతున్నాయో తెలుసుకొని ఆ ఏరియాలలోని పొలములు స్పెక్యులేషను కోసం కొన్నారన్న మాట. దాని వాల్యుయేషను కట్టి దానిమీద వెల్తు టాక్సు వేసారు. దీనివల్ల స్పెక్యులేషను ఎంత తీవ్రమైన స్థాయిలో జరుగుతున్నదో మీకు తెలుస్తుంది. ఆయనకు మీరు పార్లమెంటు టిక్కెట్టు కూడా ఇవ్వడం జరిగింది. వారు నెగ్గారు. కీలకమైన స్థానాలలో ఉన్నటువంటి కొంతమందిని ఈ డెవలప్‌మెంటు అథారిటీలోకి మీరు నామినేటు చేయబోతున్నారు ఇటువంటివారిని నామినేటు చేస్తే అందులో కూర్చొని స్పెక్యులేషను వ్యాపారం చేసుకుంటారు అందుచేత అటువంటిది జరగడానికి వీలులేదని నేను హెచ్చరిక చేస్తున్నాను ఇంతవరకు ఢిల్లీలో మనకు ఒక సంస్థ ఉన్నది. అది హౌసింగు అర్బన్ డెవలప్‌మెంటు కార్పొరేషను. దాని సహాకారం మనం తీసుకొనడంలేదు. తీసుకోవాలి. వారు 5 కోట్ల రూపాయల మూలధనంతో ప్రారంభించారు ఇప్పుడు సుమారు 100 కోట్లవరకు దానియొక్క రాబడి ఉన్నది. ఇండస్ట్రియలిస్టులు, బిజినెస్‌మెన్, షాప్సువారికి ఆ ఏరియాలను బట్టి, దాని విలువను బట్టి ధరను నిర్ణయించి ఆక్షను పెట్టి సంపాదించినటువంటి డబ్బు అది. ఈ డెవలప్‌మెంటు అథారిటీ కూడా చాలా డబ్బుతో కూడుకున్న సంస్థ అవుతున్నది. ఇది వచ్చిన తరువాత విశాఖపట్టణం, గుంటూరు, హైదరాబాదు ప్రాంతాలలో ఇండస్ట్రియల్ హౌసింగు కాలనీసు డెవలప్ చేయవలసి ఉంటుంది. అప్పుడు వాళ్ళకు తక్కువ రేటు పెట్టవలసి ఉంటుంది. షాపింగు ఉంటుంది. దానికి ఎక్కువ రేటు కోసం ఆక్షను పెట్టాలి. థియేటరు సైట్సు ఉంటాయి. వాటికి

కూడా అక్షను పెట్టి చేయాలి. వ్యాపారం కోసం ఉపయోగిస్తున్నారా నివశించడ కోసం ఉపయోగిస్తున్నారా అనేది చూసి దాని రేటును నిర్ణయించవలసి ఉంటుంది. అలాగ చేస్తే పేద వాళ్లకు కొంత సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది. మునిసిపాలిటీ ఏరియాలలో హౌసింగు కాలనీలు నిర్మించడానికి సెంట్రల్ గవర్నమెంటు దగ్గరనుంచి కొన్ని కోట్ల రూపాయలు అప్పుగా మనం తీసుకొని రావచ్చు. దానికోసం మునిసిపాలిటీలకు గవర్నమెంటు హామీ ఉండాలి. మునిసిపాలిటీలకు మనం ఎన్ టెర్ టెయిన్ టాక్సు వసూలుచేసి ఇస్తున్నాము. అది గవర్నమెంటుద్వారా వెళుతున్నది. అందుచేత అది గవర్నమెంటు చేతులలో ఉంటుంది కనుక మునిసిపాలిటీలకు హామీ ఉండవచ్చు. ఆ డబ్బును ఆధారం చేసుకొని ఢిల్లీ డెవలప్ మెంటు కార్పొరేషను వారి దగ్గర నుంచి లో ఇన్‌కమ్, మిడిల్ ఇన్‌కమ్ గ్రూపు స్కీములకు అప్పులు తీసుకొనివచ్చి మునిసిపాలిటీలను డెవలప్ చేయాలి ఆ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి. ఢిల్లీ అర్బన్ డెవలప్ మెంటు కార్పొరేషను నుండే కానీ, ఎల్. ఐ. సి నుంచి కాని మన రాష్ట్ర ప్రభుత్వం తక్కువ వాడుకున్నదని నా ఉద్దేశం. ఇది ముఖ్యమైనటువంటి బిల్లు. మన టౌన్సు అన్నీ డెవలప్ అవుతున్నాయి. ఇండస్ట్రీసు అన్ని డెవలప్ అవుతున్నాయి. మన రాష్ట్రంలో కొత్తగా వస్తున్న ఇటువంటి ప్రతి ఇండస్ట్రీ మునిసిపాలిటి ఏరియాలోనో, పంచాయతీ ఏరియాలోనో కాకుండా టౌన్ షిప్ పెట్టి ఆదాయం అంతా వాళ్లే లాక్కొని చేస్తున్నారు. ఈ బిల్లు వచ్చిన తరువాత టౌన్ షిప్పు పేరుతో వారికి ఇవ్వడానికి వీలులేదు. తణుకులో అక్కమాంబా టెక్స్ టైల్సు, ఆంధ్ర షుగర్సు, ఇంకా అరడజను ఫ్యాక్టరీలు ఉన్నాయి. అది తణుకులోని ఒక భాగం. అక్కడ ఒక సినిమా హాలు ఉన్నది. దానికి దీనికి ఒక మురుగు కాలువ అడ్డు. ఆ ఏరియాను మునిసిపాలిటీకి కలపాలని గత 10 సంవత్సరాల నుంచి 2, 3 సార్లు ఈ హౌసులో తమ దృష్టికి తీసుకొని వచ్చాను. ఈ 10 సంవత్సరాలనుంచి మునిసిపాలిటికి కాని పంచాయతీకి కాని కలుపలేదు. దానిపైన ఎవరికి పన్ను వేసే అధికారం లేకుండా పోయింది. అలాగ టౌన్ షిప్ క్రింద పెట్టుకోనడంవల్ల అటు మునిసిపాలిటీకి కాని ఇటు పంచాయతికి కాని పన్ను లభించకుండా పోతున్నది. అది ప్రభుత్వం మునిసిపాలిటీ లోకి తీసుకొని రావాలని ప్రయత్నం చేసినా ఆ ఇండస్ట్రియలిస్టు ఈ ప్రభుత్వాన్ని ఓడించాడు.

శ్రీ చల్లా సుబ్బారాయుడు .—అది మునిసిపాలిటీ చేయడానికి We are taking steps. It is going to be done very shortly.

శ్రీ వంకా సత్యనారాయణ :—మీ పైన ముగ్గురు మంత్రులు ప్రయత్నం చేసారు. వారు ఓడి పోయారు. సంజీవరెడ్డిగారు చీఫ్ మినిష్టరుగా ఉన్నప్పుడు ప్రారంభమయింది తరువాత ముగ్గురు అయ్యారు. ఇప్పుడు వెంగళరావుగారు వచ్చారు. ఆ ఏరియాను మునిసిపాలిటీలో కలుపలేరని ఈ 10 సంవత్సరాలలో రుజువు అయింది.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—అది తప్పకచేసి తీరుతాము అని గౌరవ సభ్యులకు చెబుతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—చూద్దాము. మునిసిపాలిటీకి స్వంతంగా చేయాలంటే పంచాయతీరాజ్ యాక్టులో సెక్షను 3 చేంజి చేయాలి. హైకోర్టు డైరక్షను ఇచ్చింది. అందుచేత దానిని అమెండు చేస్తేనే కాని డైరక్టుగా ప్రభుత్వంవారు మునిసిపాలిటీ చేయడానికి వీలులేదు. అది డెవలప్ అయిన ఏరియా. టౌన్‌షిప్ చేసుకోవాలనే ఆయన ప్రయత్నం చేస్తున్నాడు.

శ్రీ చల్లా సుబ్బారాయుడు :—పంచాయతీ యాక్టుకు అమెండుమెంటు అవసరం. Steps will be taken and it will be done very shortly.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఇండస్ట్రియలిస్టుల చేతులలో టౌనుషిప్పు ఉంచకుండా అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకే వచ్చేట్లుగా ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకోవాలి. సిటీలను ప్లాన్డుగా డెవలప్ చేయడానికి, పేదవారికి హౌసింగు కాలనీలు ఏర్పాటు చేయడానికి, లాభాలు వచ్చేవారిమీద పన్నులువేసి చేయాలని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను,

డా॥ వి. చక్రధరరావు :—అధ్యక్షా, ఈ అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ ఉండడంవల్ల అర్బన్ ఏరియాలు అభివృద్ధి చేయడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. ఇది జాయింటు సెలక్టు కమిటీకి పంపించినా వారు సరైన విధానంలో ఆలోచించలేదు. ఈ ఛైర్మన్ అనే పదవి కొంతమంది రాజకీయ వాదులకు కేటాయించాలని అనుకొని ఇచ్చినట్లయితే అది వేరే విషయం. ఆ అర్బన్ ఏరియాలను డెవలప్ చేయాలనే దృష్టితో మాత్రం ఇస్తే వారు చేసినటువంటి సేవలను గుర్తించి ఇస్తే బాగుంటుంది. పురపాలక సంఘాలలో ప్రజలచేత ఎన్నుకోబడి వచ్చిన అధ్యక్షులకు అధికారములు ఇవ్వకుండా కమీషనర్స్‌కే అధికారములు ఇస్తున్నారు. కౌన్సిలు రిజుల్యూషన్సు పాస్‌చేయడం, ప్యూన్సును అప్పాయింటు చేసుకోవడం మాత్రమే వారికి ఇచ్చారు. అధ్యక్షుడు, కమీషనరు కలసి ఉంటేనే అవి బాగుపడుతున్నాయి. లేకపోతే నలిగిపోతున్నాయి. మీరు ఈ డెవలప్‌మెంటు ఛైర్మన్సును నామినేట్ చేసేప్పుడు వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని చేయాలి. వైస్ ఛైర్మన్‌కు కూడా కొన్ని అధికారాలు ఇస్తే ఆ డెవలప్‌మెంటు కమిటీలు బాగుపడడానికి అవకాశం ఉంటుంది. పురపాలక సంఘాలలో ఛైర్మనులను, కార్పొరేషనులో మేయరును నామినేట్ చేయాలి.
12-10 p.m. టు కౌన్సిలర్స్ నామినేటెడ్ బై ది గవర్నమెంట్—అని అనకుండా అందులో ఇది మాత్రం చేస్తే బాగుంటుంది. పురపాలక సంఘాల యొక్క కమీషనర్స్‌ను, కార్పొరేషన్‌కు సంబంధించిన కమీషనర్‌ను దానిలో నామినేట్ చేయాలి. అప్పుడే అక్కడ ఉన్న పరిస్థితులు బాగుపడతాయి. అర్బన్ ఏరియాలు చాలా కాంపాక్ట్ సిటీస్‌గా తయారవుతున్నవి. డెవలప్‌మెంట్ బోర్డ్స్ అన్నవి లేనటువంటి వారికి హడ్‌కో తరఫునుండి పురపాలక సంఘాలలో ఎక్కడైతే డబ్బు ఉన్నదో, ఆ డబ్బు ఉపయోగించి ఎకరాలకొద్ది భూమి కొని ప్లాట్స్‌వేసి ఆ పురపాలక సంఘాలమ అభివృద్ధి చేయటానికి - అక్కడ ఉన్న లాండ్ డెవలప్ చేసి ఆ విధంగా డబ్బు ఎవరికి కావాలో వారికి ఇవ్వకపోతే ఆ పురపాలక సంఘాలు బాగు

పడవు.అన్నింటికి డెవలప్ మెంట్ బోర్డ్ తీసుకురావాలంటే-చాలా టైము పడుతుంది. కాబట్టి ఎక్కడైతే డెవలప్ మెంట్ బోర్డ్స్ లేవో—అక్కడ యీ అవకాశాలు కలుగజేయాలని కోరుతున్నాను. డెవలప్ మెంటు బోర్డ్ 300, 400 ఎకరాలు భూమి అక్కడి పరిస్థితిబట్టి ఎక్వయిర్ చేసి - వాటిని ప్లాట్స్‌గా చేసేటప్పుడు - అక్కడ ఎడ్యుకేషన్ ఫెసిలిటీస్ మెడికల్ ఫెసిలిటీస్, ఎంటర్‌టెయిన్ మెంటు—సినిమా - ఫెసిలిటీస్ మార్కెట్ ఫెసిలిటీస్ అవన్నీ ఏర్పాటు చేసేటట్లు చూడాలి. ఎవరైనా ఆ ప్లాట్స్ తీసుకొని, మార్కెట్స్ కొరకు కన్‌స్ట్రక్షన్ చేయలేకపోయినపుడు - అర్బన్ డెవలప్ మెంటు కమిటీయే లోన్ తీసుకొని, కన్‌స్ట్రక్షన్ చేసి అవి ఉపయోగపడేటట్లు చూడాలి. మనకు ఎన్నో పట్టణాలలో - పురపాలక సంఘాలలో స్టేడియమ్స్ లేవు. ఆడిటోరియమ్స్ లేవు ఒక డ్రామా వేయాలంటే — 3 వేల రు లు అయినా ఖర్చుచేయకపోతే స్టేజ్ తయారు కావటంలేదు. కాబట్టి ప్రతి పట్టణంలో ఒక ఓపెన్ ఎయిర్ థియేటర్ అయినా ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ఇందులో అన్నీ నామినేషన్స్ అంటున్నారు. నామినేషన్స్ అన్నప్పుడు - ఎవరిని తీసుకువచ్చి పెడతారో తెలియదు కేవలం డెవలప్ మెంటు అన్నది దృష్టిలో పెట్టుకొన్నవారినే నామినేట్ చేయాలి, లోకల్ మనుష్యులనే నామినేటు చేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం మనకు ప్లానులు అవసరము. వాటిని అమలుజరపవలసిన స్కీములు,యంత్రాంగము అవసరమే ఆ దృష్ట్యా చూసినప్పుడు ఇప్పుడు ఏదైతే మనముందర యీ అర్బన్ డెవలప్ మెంట్ బిల్లు పెట్టారో — దాని విషయంలో కొన్ని విషయాలు తమ దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. ఇందులో సెక్షన్ 30 — వివాదాలు వచ్చినట్లయితే విచారించటానికి ప్రత్యేకంగా ట్రిబ్యునల్ వేయాలి అన్నారు. ఆ డెవలప్ మెంటు అథారిటీ వేరే వుంటుంది. తగాదాల పరిష్కారం నిమిత్తం వేరే ఒక ట్రిబ్యునల్ వేస్తున్నారు. అసలు డెవలప్ మెంటు అథారిటీ వేరే ఉంటున్నది; అభివృద్ధి కోసం. దానియొక్క నిర్ణయాలమీద అపీల్ చేసుకోవాలంటే—ఆ కేసుల విచారణ నిమిత్తం సెక్షన్ 30 క్రింద ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తున్నారు. ఆ ట్రిబ్యునల్ యొక్క మొత్తం మెకానిజమ్, యీ డెవలప్ మెంట్ అథారిటీయొక్క మొత్తం మెకానిజమ్ చూసినట్లయితే పంచాయితీరాజ్ గుర్తుకు వస్తున్నది. అక్కడ 14 కోట్ల రు. లలో 11 న్నర కోట్లరు.లు వారి జీతభత్యాలకే అవుతున్నది. కేవలం రెండున్నర కోట్ల రు.లే ప్రజాహితకార్యక్రమాలకు ఖర్చు అవుతున్నది. అలాగే ఇక్కడకూడా ఓవర్ హెడ్ చార్జెస్ బాగా పెరిగి తలకు మించిన భారంగా దీని మెకానిజమ్ ఉంటున్నది. ఇక్కడ యీ ట్రిబ్యునల్ అనవసరము, దానికి బదులు డెవలప్ మెంట్ అథారిటీ ఎవరికో ఒకరికి ఆ బాధ్యత ఇస్తే సరిపోతుంది. కాబట్టి ట్రిబ్యునల్ పూర్తిగా తీసివేయాలని మనవిచేస్తున్నాను. పన్నుల విషయంలో—చాలా గమ్మత్తుగా ఉంటున్నది. నివాసం కోసం ఏర్పాటు చేసుకొన్న వాటికి స్క్వేర్ మీటర్ కు 10 రు.లు అన్నమాట.

అంటే ఇవాళ హైదరాబాద్‌లో ఇండ్ల స్థలం కొనుక్కోటానికి అయ్యే ఖర్చు- పన్ను క్రింద ఇవ్వవలసివస్తుంది. నాన్ రెసిడెన్షియల్ పర్పస్, నాన్ ఎగ్రికల్చరల్ పర్పస్ కొరకు అయితే హెక్టారుకు 40 వేల రు,లు ఇది మోయటానికి వీల్లేని భారంగా ఉంది. కాబట్టి యీ డెవలప్‌మెంట్ బోర్డు అథారిటీ మెకానిజమ్ తగ్గించుకొని యీ పన్నుల భారం తగ్గించాలి. ఈ రేట్స్ ఉన్నట్లయితే పట్టణాల అభివృద్ధి బదులు, పట్టణాల క్షీణత వచ్చేటట్లు ఉంది. అయితే మోయగలిగిన వారిపైన, పరిశ్రమలు, ఇతర సంస్థలు పెట్టుకొన్న వాటిపైన—వాటి లాభాన్నిబట్టి, ఆదాయాన్నిబట్టి పన్ను పెంచితే మాకు అభ్యంతరం లేదు. కాని యీ రకమైన రూళ్ల కర్ర సిద్ధాంతంవల్ల పట్టణాలలో నివసిస్తున్న సామాన్య మానవుడికి, చేతివృత్తుల వారికి తీరని నష్టం కలుగుతుంది. కాబట్టి అది తీసివేయాలని కోరుతున్నాను. ఈ పన్నుల విషయంలో—మునిసిపాలిటీల యొక్క అనుభవం తీసుకోవలసి ఉంటుంది. ఈ మునిసిపాలిటీలలో ఏమి చేస్తున్నారు? పెద్దవారి జోలికి పోవటంలేదు. క్రిందవాడినుండి వసూలు చేయటానికి ప్రయత్నిస్తుంటే—ముందు పెద్దవారినుండి వసూలు చేస్తేగాని మేము ఇవ్వము అని క్రిందవారు బిగపెట్టేటప్పటికి కొన్ని సంవత్సరాల తరబడి పన్నుల బకాయిలు పేరుకొని పోతున్నాయి. వాటికి ఎలక్షన్స్ ఒకటి, రెండు సంవత్సరాలలో రానున్నవి అనగానే ఆ మునిసిపాలిటీస్‌ను రద్దుచేసి స్పెషల్ ఆఫీసర్స్‌ను వేస్తున్నారు. ఆ స్పెషల్ ఆఫీసర్స్ పని పన్నులు వసూలు చేయటం. ఆ ఒకటి రెండు సంవత్సరాలలో వారు పన్నులన్నీ వసూలు చేసినతర్వాత అప్పుడు వాటికి ఎలక్షన్స్ జరుపుతారు. పన్నులు మా మీద బలవంతంగా ఎందుకు వసూలు చేశావని అడగటానికి ప్రజలకు వీలులేకుండా చేస్తున్నారు. ఈ ప్రజాప్రతినిధులనబడేవారు ఏమి చేస్తున్నారంటే—నాకేమి ఎరుక, స్పెషల్ ఆఫీసర్ చేశారు: నేను ఉంటే నీమీద బలవంతం చేసేవాడినా? అని వారు చెప్పుకొంటున్నారు. ఆ విధంగా వారు చెప్పుకోటానికి అవకాశం కలుగజేస్తున్నారు పన్నులు ధనికుల నుండి వసూలుచేయటంలో మీరు చూపే పక్షపాతంవల్ల—యీ పన్నుల వసూళ్లు ఆగిపోతున్నవి అన్నది వాస్తవమైన విషయం. పట్టణాల అభివృద్ధి గురించి భూములు స్వాధీనం చేసుకొనటం చాలా ముఖ్యము. అయితే లాండు ఎక్విజిషన్ యాక్టు ప్రకారంగా భూమి తీసుకొంటామని ఇందులో ప్రొవిజను పెట్టారు. ఆ విధంగా నష్టపరిహారం యిచ్చి మనం భూమి ఎక్వయిర్ చేసుకొంటూపోవాలంటే-బ్యాంకుల జాతీయం మాదిరి అవుతుంది. ఆ భూమిగల వారికి మార్కెటు వాల్యూ ఇచ్చి తీసుకోవటం అన్నది అసాధ్యము. పట్టణాలలో కూడ భూస్వాములకు భూములు వున్నవి. వేలకొలది ఎకరాలు వున్నవి. మా వరంగల్ పట్టణములో పెద్ద పెద్ద భూస్వాముల భూములు సుమారు ౨ వేల ఎకరాలు వున్నవి. అవి వరంగల్ సిటీ మునిసిపల్ ఏరియాలో ఉన్నవి. భూస్వాములు అన్నప్పుడు-నేను యిదివరకే మనవి చేశాను. శారీరకంగా కాయకష్టం చేయనటువంటివాడు భూస్వామి. వారిక్రింద వున్న భూమిని ఏమాత్రం నష్టపరిహారం లేకుండా గవర్నమెంటు స్వాధీనం చేసుకోవాలి. ఆ భూములలో పేదవారు ఎవరైనా వుంటే—వారికి ఆ భూమి ఉచితంగా ఇవ్వాలి. లేక, ఆ భూమి పరిశ్రమలకో, రోడ్సు నిర్మాణానికో, తదితర పబ్లికు పర్పస్ కొరకో ఖాళీ చేయ

వలసివస్తే ఆ పేదవారికి మరొకచోట ఉచితంగా భూమి చూపెట్టాలి. పేదవారిని నిరాధారంగా వెళ్ళగొట్టకూడదు. భూస్వాములకు డబ్బు ఇవ్వకూడదు ఆ విధంగా చేస్తే పట్టణాలు అభివృద్ధి కావటానికి అవకాశం వుంటుంది. కొన్ని చోట్ల పట్టణాలలో గవర్నమెంటు ల్యాండు చాలా పేరుమోగిన పెద్ద పెద్ద రాజకీయ నాయకులు ఆక్రమించుకొని ఉన్నారు. వరంగల్‌లో 20 ఎకరాలు, 30 ఎకరాలు ఆక్రమించుకొన్నవారు ఉన్నారు. రకరకాల పేర్లతో వున్నారు అట్లాంటి వారిని వదలిపెట్టి పేదవారిపై పడుతున్నారు. పేదవాడు ఎక్కడైతే కబ్జా వున్నాడో, ఆ భూమి అతడికి యివ్వండి. పట్టణ అభివృద్ధి దృష్ట్యా ఆ భూమి తీసుకోవాలంటే—వారికి వేరే చోట భూమి ఉచితంగా ఇవ్వండి. పెద్దవాడికి వున్న భూమి నిర్దాక్షిణ్యంగా తీసుకోండి. దానిని పబ్లికు పర్పస్ కోసం ఉపయోగించుకోవాలి. పట్టణాలలో వున్నటువంటి భూముల అమ్మకంమీద ఇదివరకు వున్న నిషేధాన్ని సడలిస్తూ ఒక యాక్టు చేశాము. అందులో పెద్ద సందు వదలిపెట్టారు. భూస్వాముల భూమిని కోపరేటివ్ ఫారం పెట్టుకొన్నాము అనే పేరుతో వున్న భూమినంతా అమ్ముకోడానికి సంపూర్ణమైన అవకాశం అందులో కల్పించారు. ఇవాళ భూస్వాముల భూమి మొత్తం తీసుకొనే కార్యక్రమం ప్రభుత్వం పెట్టుకొంటే వారు ఆ రకంగా అమ్ముకొనే అవకాశం లేకుండాపోతుంది. పట్టణానికి ఆరు కిలోమీటర్స్ దూరందాకా వున్న భూమి అమ్మకం నిషేధిస్తూ ఒక సెక్షన్ ఉంది. అసలు ఏ భూమి ఇండస్ట్రియల్‌గా డెవలప్ చేయటానికి అవకాశం ఉన్నది, ఎంత లాండు కావాలి-అన్నది రానున్న పది పన్నెండు ఏళ్ళకు ఏదన్నా ఒక ప్రణాళిక వుండాలి. ఆ దృష్ట్యా అందుకు అవసరమైన భూములన్నీ ఇయర్‌మార్క్ చేయండి. వాటిని నిషిద్ధ స్థలాలుగా పెట్టండి. ఎవరూ ఆక్రమించుకోకుండా, అమ్మకుండా చూడండి. కాని, అయినచోట, కానిచోటకూడ పిడుక్కూ బియ్యానికి ఒకే మంత్రం పెట్టి, అందరిని బాధించటం మాత్రం మంచిది కాదు. నేను చెప్పిన సూచనలు ద్వారా దీనిని అభివృద్ధి చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షా, అర్బన్ డెవలప్‌మెంట్ బిల్లు అని, 12-20 p.m.
పట్టణాలను సమగ్రంగా అభివృద్ధి పరచడానికే గాక ఈ పట్టణాలను ఎట్లా పెంచాలి అనే వ్యూహంతో ఉద్దేశ్యంతో ఈ బిల్లును పెట్టడం జరిగింది. అమితంగా పట్టణాలు పెరగడం ఎంత నష్టదాయకమో మనకు తెలుసు. కలకత్తా, మద్రాసు బొంబాయి ఈ పట్టణాలకు వెళ్లి చూస్తే అసలు పట్టణాలు ఎందుకు నిర్మించుకుంటున్నాము, అసలు మానవులుగా బ్రతకగలమా అనే సమస్య బైలుదేరుతుంది. ఫుట్‌పాత్ మీద వుండే వారి సంఖ్య కలకత్తా, బొంబాయిలలో లక్షలుగా ఉంటుంది. అసలు వారి జీవితం దుర్భరంగా ఉన్నది. వారు మానవులుగా గణించబడతారా అనే సంశయం కూడ మనకు కలుగుతున్నది. ఉన్న పట్టణాలను పొల్యూషన్ కాకుండా సమగ్రంగా అభివృద్ధి పరచుకుంటే చాలు. ఎక్కడో దున్నుకుంటున్న భూములను కాజేసి, వికృత రూపం దాల్చేటట్లు పట్టణాలు తయారుచేసి ఈ అభివృద్ధి బోర్డ్స్ పెట్టుకొని మనం ఏమి చేస్తాము అనేది ముఖ్యమైన సమస్య. ఇప్పుడు కార్పొరేషన్స్ ఉన్నాయి. ఈ పట్టణ అభివృద్ధి బిల్లువల్ల వాళ్లకు ఉండే అధికారాలను కూడ అప్పుడప్పుడు ఈ అర్బన్ డెవలప్

మెంట్ వారు తీసుకొనే అవకాశాలు ఉన్నాయి. కార్పొరేషన్స్ సరిగా ఫంక్షన్ చేయకుండా చేసే అధికారాలు ఈ డెవలప్‌మెంట్ బోర్డ్స్‌కు ఉన్నాయి. అప్పుడప్పుడు వీటికి క్లాష్ రావచ్చు. డెవలప్‌మెంట్ సెస్ యిన్నది. గజానికి 10 రూపాయల చొప్పున తీసుకుంటాము అని చెప్పారు. వేరే కార్పొరేషన్స్ కొన్ని ఉన్నాయి. వీరు నిర్ధారించిన తరువాత కొన్ని మేము మేనేజ్ చేయగలుగుతాము అంటారు. కార్పొరేషన్ వారు 5 రూపాయలు సెస్ యిస్తే చాలు, మేము మంచి అభివృద్ధి చేయగలుగుతాము అంటారు. 10 రూపాయలు అని వ్రాయడం పొరపాటు. It must be left to the Municipalities or Corporations concerned. పట్టణాలన్ని సీలింగ్స్ వచ్చినాయి. క్రొత్త క్రొత్త బిల్లులు పెడుతున్నాము. డెవలప్‌మెంట్ బోర్డ్ అనేది అనవసరం. ఇది ఏమైనా ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచరా? కాదు. ఆఫీసర్లను మేపడానికి బోర్డ్స్ క్రియేట్ చేయడం. 24 బోర్డ్స్ అయినాయి. ఇది ఇరవై అయిదో. ఇరవై ఆరో. మొత్తానికి ఎవరు అన్‌ఎంప్లాయిడ్ ఉండకుండా చేస్తున్నారు. పల్లెటూళ్లలో 20 ఎకరాలు ఉంటే వెంగళరావుగారు బిల్లు తెచ్చారు. వారికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ డ్యూటీ. యింకా ఏవేవో డ్యూటీలు. ఇక్కడ ఒక్కొక్కడు కోటి రూపాయలు భవనాలు నిర్మించుకోవచ్చు. దీనిమీద సీలింగ్ లేదు. సోషలిజం ఎటు పోయింది? కాని పల్లెటూళ్ళలో ఉండే వారిమీదనే సోషలిజం చూపించడం ఓట్లు సంపాదించే స్లోగన్స్ తప్ప యిక్కడ ఏమి చేస్తున్నారు? ఏమి లేదు. ఆఫీసర్లు ఏదో బిల్లులు తయారు చేస్తారు. మీరు తెచ్చి మాముందు వేస్తారు. చదువుకోడానికి అవకాశం యివ్వరు. సోషలిజం అని అంటే మూడు లక్షల రూపాయలకన్న విలువ అయిన బిల్డింగ్ కట్టుకోడానికి అధికారం యివ్వము అని నిర్ణయించండి. మొన్ననే 20, 25 లక్షల రూపాయల బిల్డింగ్ కూలగొట్టారు. ఆయనకు యింకా కోటిరూపాయల బిల్డింగ్స్ ఉన్నాయని వారే తెలవిచ్చారు. ఇట్లా బ్లాక్ మని అంతా పట్టణాలలో మీ అండదండలతో కట్టుకోనిస్తే యింక ఈ డెవలప్‌మెంట్ బోర్డ్స్ పెట్టుకొని ఏమి లాభం? ఇదేమీ ప్రోగ్రెసివ్ బిల్లుగా ఉండదు. ఎలక్టెడ్ రిప్రజంటేటివ్స్‌కు దీనిలో స్థానం లేదు. ఇది చాల విచారకరమైన విషయం. మునిసిపాలిటీ వారికి అయినా ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌కు స్థానం కల్పించాలని నేను మనవిచేస్తున్నాను. పవర్ టు మేక్ రూల్స్ ఇది ప్రభుత్వమే ఉంచుకొన్నది. డెవలప్‌మెంటు అథారిటి అని క్రియేట్ చేయడం, దానికి ఆశలు గొలపడం, మళ్ళీ పవర్ టు మేక్ రూల్స్, అమెండ్ రూల్స్ యివన్నీ ప్రభుత్వమే ఉంచుకొన్నది. ఇది చాల విచారకరమైన విషయం. డెవలప్‌మెంట్ అథారిటి అని పెట్టినారు. రూల్స్/రెగ్యులేషన్స్ అవన్నీ ప్రభుత్వం ఉంచుకొనడం పొరపాటు. ఇవి ఆ అథారిటీకే వదలిపెట్టాలని మనవి చేస్తున్నాను.

సిటీలో రెండు వందల గజాలు ఉంటేనే హౌస్‌కు పర్మిషన్ యిస్తున్నారు. అది పేదవాళ్ళకు చేతకాని విషయం. గజానికి 10 రూపాయలు కట్టి 200 గజాలలో యిల్లు కట్టుకోవాలంటే గుడిసెకు 200 గజాలు ఎక్కడ ఉంటుంది. చిన్న వాడు 30, 40 రూపాయలు జీతం తీసుకొనేవాడు ఢిల్లీలో 50 గజాలు ఉన్నా

గాని గుడిసె వేసుకొనే అధికారం యిచ్చారు. హైదరాబాద్ పట్టణంలో 200 గజాలు, 10 రూపాయలు డెవలప్‌మెంట్ సెస్, 2000 రూపాయలు మునిసిపాలిటీకి ఒక కార్మికుడు చెల్లించాలి అనేది మీరు ఎట్లా ఊహించగలుగుతున్నారో? సరైన విచారణ చేయాలని, దానిని 50 గజాలు చేస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

(Mr. Speaker asked whether there were any members who wanted to speak on the Bill. No member readily stood up) 12.30 p.m.

A. Sriramulu:—Sir, now you are able to see how relevant my objection has been, because no member has been able to study the Report of the Select Committee as the time is so limited. There used to be a big competition for speaking. To-day we find no member is rising. The very purpose of discussion is getting defeated because of the Minister's supplying these copies so late.

SRI C.V.K. Rao: There are members who have studied it. I would like to speak now. I consider this is an important piece of legislation in view of the fact that in Andhra Pradesh the urban development is of prime significance. The Government must take into account all the criticisms that will crop up from the floor of the Housetin particular from the opposition. I was one on the Select Committee. With the best will at our command we are able to get at the thing and made necessary amendments, What are the principles under which this particular piece of legislation has been brought about? It is the first of its kind as far as other States are concerned. There is one at the centre. At Calcutta also there is an Urban Development Coordination Committee, It is an independent organisation having full power. After that, it is Andhra Pradesh which has brought out this piece of legislation to get it approved by the Legislative Assembly. All criticism having been made during the course of the sittings of the Select Committee, whatever material was available at that stage, we were able to incorporate all the salient aspects, so much so that the Urban Development Authority may come into existence and develop the urban areas in conformity with the present needs. At the same time. I feel that the Minister in charge of the Bill who has also visited the headquarters of the Indian Union, Delhi would be able to accept some of the important amendments that come up irrespective of the side from which they come. I being on the opposition side would welcome from my colleagues certain salient amendments. But I can not say that we have said the last word regarding the development of urban areas because excepting the twin cities of Hyderabad and Secunderabad, most of the towns need development. While we were in the composite State, Andhra was very much neglected and a big town like Vijayawada is in a chaotic

conditiOn. There was no scheme of urban development. As far as that aspect of urban development schemes are concerned, the town planning Authority has created certcinmaster plans; they are there; people that come from the urbanareas know full well the master plan gives in fact important guide-lines regarding the evelopment of urban areas residential area , commercial areas etc. All that has to be eoordinated. Now when a Development Authority comes into existence the labour that has already been put will be taken into account,. On the basis of that, certain modifications can be made. Having had the experience of studying the pattern of development under the Delhi Development Corporation we were able to have a clear idea that this aspect of urban development is of prime importance to our cities and towns. As such a good number of amendments also were made and I would like my colleagues to concentrate three important aspects There can be no dispute about the necessity of the coming into existence of such an Authority. This authority consists of official element as well as public representative and as far as the planning aspect is concerned, there are master plans and zonal development plans. As we know, the municipal administration has a narrow ground. But the Urban Development Authority not only gives a fillip to the municipal adminitration, but also brings the entire State administration nearer to it. So in the development of important areas where in the commercial, and industrial aspects are concentrated, necessary assistance may be given. For the municipality itself to take up the development is not an easy job. As we know the municipalities suffer for lack of finances. In the present political set-up the municipalities are circumscribed by narrow communal factions and so for the towns and cities to develop there must be an agency which is above these things. The areas adjacent to a municipality must also come under the purview of the development authority. It will take years for a municipality even to develop new area and therefore this Urban Development Authority can give a helping hand far the development of those areas adjoining the municipalities and now a question may arise as to what would happen to particular areas that are pockets inside the municipal limits. The Urban Development Authority can also take up those things with the object of assisting the municipal administration for development and with regard to acquisition and disposal of land, very clear provisions are made in this and as such I hope that the necessary guidance and advice would be given from this House but the most important thing is finance and on this aspect much stress has to be made; this cannot be left to itself. Now the State Government must come to the rescue of the Development Authority. I don't want to elaborate more than this. Now I would request my colleagues both on this side and that side to contribute to the betterment of this particular piece of legislation. It is highly essential for

various towns and centres of political consciousness Though the vast majority of our people are coming from agricultural areas and though the entire economy and social structure depend on the means of production in the agricultural areas, there are towns and there is the industrial labour and the intelligentia and as such they cannot be neglected and so I feel that unless the environmental conditions are properly developed getting from the old feudalistic and capitalistic envioronmental features, progress would become difficult

Sri Syed Hasan:—I request time for giving amendments may be extended to 3 p.m. instead of 1 p.m. because no one has studied

Mr Speaker:—You can give upto 1 p m.

Sri A. Sriramulu: -Amendments cannot be issued off-hand; the Bill has to be studied. Time may be extended up to 3 p.m.

Mr. Speaker:—Actually the Report was supplied yesterday it self. Office also must have time to roneo and supply copies You may have time till 3 p.m for giving amendments

(Sri Kaza Ramanadham in the Chair.)

శ్రీ ఎ. వెంకటరెడ్డి:-- అధ్యక్షా, ఈ బిల్లును బలపరుస్తూ నేను రెండు విషయాలు చెబుతాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పల్లెప్రాంతాలనుంచి పట్టణాలోకి జనాభా ఎక్కువ రావడం -- అన్నిచోట్ల జనాభా పెరగడం ముఖ్యంగా పట్టణాలలో శానిటేషన్, రోడ్లు, స్ట్రీట్ లైట్సు వంటివి చాలా అధ్వాన్న పరిస్థితులలో వుండడం అందరికీ తెలిసినదే. పెద్ద పెద్ద పట్టణాలలో మునిసిపాలిటీలు, సిటీలలో కార్పొరేషనులు, చిన్న పట్టణాలలో పంచాయతి వరియాలు వుంటున్నాయి. వాటికి సరైన ఫండ్సు లేక పట్టణ ప్రాంతాలలో ముఖ్యంగా ఏ మాత్రం కూడా అభివృద్ధి జరగలేదనేది యదార్థం. మునిసిపాలిటీలకు స్కూల్సు, శానిటేషను మెయిన్టెయిన్ చేసుకోవడమే కష్టంగా ఉన్నది. అందువల్ల ప్రభుత్వం ఆలోచించి పట్టణాల అభివృద్ధికి, యివి ప్రజోపయోగంగా వుండే విధంగా యీబిల్లు తేవడం జరిగింది. కాని యీ బిల్లువల్ల మునిసిపాలిటీలకు కొంత యిబ్బంది కలుగుతుందని ఒక వాదన ఉన్నది. వీరి అధికారాలూ వారి అధికారాలు పేరలల్‌గా వుంటూ మునిసిపాలిటిలలో పరిపాలనా సంబంధమైన యిబ్బందులు కలుగుతాయనే భయం కొందరికి లేకపోలేదు. మునిసిపాలిటీలకు వున్న అధికారాలను వదులుకోడానికి యిష్టపడకపోవచ్చు. మేముచేయాలా వారు చేయాలా అనేదాని మీద పెద్ద పెద్ద సిటీలలో యిబ్బంది కలుగకపోవచ్చు కాని-రేపుకొన్నాళ్ల తరువాత యీచట్టాన్ని హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణం కాకుండ యితర మునిసిపాలిటి పట్టణాలకు కూడా వర్తింపచేసినప్పుడు పరిపాలనా సంబంధమైన యిబ్బందులు వచ్చి వారి, వీరి పవర్సులో క్లాష్ వస్తుందనే భయం లేకపోలేదు. 12-40p.m

కొన్ని మునిసిపాలిటీలు కూడా రిప్రజెంటేషన్సు చ్చారు శాసన సభ్యులు డిపార్టుమెంటు ఉద్యోగస్తులు కూడా రిప్రజెంటేషన్సు చేసుండవచ్చు ఇంత మంది చేరి సరిగా యివి పనిచేస్తారా అనే భయం కూడ ఉన్నది. ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపారు, వారు అక్కడ కొన్ని సవరణలు చేశారు, మునిసిపాలిటీలకూ, కార్పోరేషనులకూ వాటి పవర్సు విషయంలో పరిపాలనా సంబంధమైన యిబ్బందులు లేకుండా చేస్తారని విశ్వసిస్తున్నాను. ఫండ్సుగురించి ఇబ్బంది రావచ్చు. సెంట్రల్ గవర్నమెంటుగాని, స్టేటు గవర్నమెంటు కాని ఫండ్సు యిస్తుందని ఆశిస్తూ యీ బిల్లు తెచ్చారు. మనం ఎన్ని చట్టాలు చేసినా ఫండ్సు లేకపోతే నిరుపయోగం. టౌనులలో, సిటీలలో, యిండస్ట్రియల్ డెవలప్ మెంటు జరుగుతున్నప్పుడు కాని టౌనను అభివృద్ధి చేయడానికి వీనివల్ల వీలుంటుందని ఆశిస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను

Mr. Chairman: - Sri M. Narayana Reddy.

Sri M. Nrayana Reddy:-Sir, I may be given the opportunity tomorrow· I have to attend a meeting.

Mr. Chairman:- So, the House now stands adjourned to meet again at 8,30 a.m. to-morrow.

(The House then adjourned)